వనిత
గృహ వారంలోనైనా పై విశేషాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
22-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 173 పేజీలు: 12 వెల: 6.50

అధ్యక్ష రేసునుంచి తప్పకున్న జోబైడెన్ 2లో

రిజర్వేషన్లు తగ్గించండి: హసీనా సర్కార్‌కు సుప్రీం ఆదేశం 4లో




## నేటి నుంచి అసెంబ్లీ

### ఐదు రోజులు సమావేశాలు

### మరో 3 నెలలకు ఓటాన్ అకౌంట్

**విజయవాడ, జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కూటమి ప్రభుత్వంఆధ్వర్యంలో అయిదు రోజుల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ నెలాఖరుతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ గడువు పూర్తి కానున్నందున మరో మూడు నెలలకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశాల్లో ఉమ్మడి సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఆ వెంటనే ఆయన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అంతకన్నా బిఎసి సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ సెషన్స్ ఎన్ని రోజులు జరుగుతాయనే దానిపై అవగాహన వస్తుంది. 23న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. వైఎస్సార్సీ ప్రభుత్వ విధ్వంస పాలనపై ఇప్పటికే నాలుగు శ్వేతపత్రాలను >>2


# ప్రజలకు వాస్తవాలు చెబుదాం

### • రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాన్ని పూర్తిగా అణచివేస్తాం
### • మూడు శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నాం • అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చంద్రబాబు దిశానిర్దేశం

**విజయవాడ, జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాన్ని పూర్తిగా అణచివేస్తామని ఎపి సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఎట్టిపరిస్థితుల్లో రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించేందుకు ప్రయత్నించే శక్తులను వదిలిపెట్టేది లేదన్నారు. రౌడీలు, నేరస్తులను హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మారింది. తీరుమార్చుకోకపోతే కష్టం అని నేరగాళ్లు తెలుసుకోవాలి. అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి జరుగుతున్న నేపథ్యంలో ఆయన నేడు అందుబాటులో ఉన్న మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలకు మార్గదర్శనం చేసారు. అసెంబ్లీ సమావేశాల్లో మూడు శ్వేతపత్రాలను విడుదల చేస్తున్నాం. ఆర్థిక, రెవెన్యూ, శాంతిభద్రతల అంశంపై వీటిని విడుదల చేస్తాం. మనం ఇప్పటికే విడుదల చేసిన వైట్ పేపర్లపై స్పష్టమైన అవగాహనకు ప్రజలకు కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. మనం చర్చించే సందర్భంలో ప్రతి అంశం ప్రజలకు తెలియచేద్దామన్నారు. ఎక్కడా మనం నిజాలు దాయడం లేదు, గత ప్రభుత్వం చేసిన విద్రోహాన్ని ప్రజలకు తెలియచేప్పాలన్నారు.

ఎన్నికల్లో ప్రజలు పూర్తిగా తిరస్కరించిన తరువాత కూడా జగన్ ప్రవర్తనలో మార్పు లేదు. ఉనికి చాటుకోవడానికి జగన్ హింసా రాజకీయాలు అని మనపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. ఫేక్ పాలిటిక్స్‌నే నమ్ముకున్నాడు. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడేది లేదు. పోలీసులు కూడా కఠినంగా ఉండాలి. జగన్ బెదిరింపులకు భయపడేది లేదు. కుట్రలను సాగనిచ్చేది లేదు. తప్పుడు ప్రచారంతో మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడు. వినుకొండ హత్య అత్యంత కిరాతకం. నిందితులను వదిలేది లేదు. వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యకు కూడా జగన్ రాజకీయ రంగు వేస్తున్నాడు. హతుడు, నిందితుడి మధ్య వ్యక్తిగత గొడవలు ఉన్నాయని స్వయంగా ఆ పార్టీ నేతలే అంగీకరించారు. పోలీసుల విచారణలో కూడా ఇదే విషయం స్పష్టం అయ్యింది. అయినా వైఎస్సార్సీ నీచ రాజకీయాలు చేస్తోంది. గత 5 ఏళ్ల వ్యవస్థలు అన్నీ ధ్వంసం అయ్యాయి.

అదుపులేని గంజాయి. మద్యం, డ్రగ్స్ వల్లే క్రైం రేటు పెరిగింది. దీన్ని త్వరలో పూర్తిగా కంట్రోల్ చేస్తాం. టిడిపి అంటేనే బెస్ట్ లా అండ్ ఆర్డర్ అని అంతా భావిస్తారు. ఈ బ్రాండ్ ను దెబ్బతీయడానికి ఎవరు ప్రయత్నించినా సహించేది లేదు. రాష్ట్రంలో ఏ రకమైన హింసను అనుమతించేది లేదు. లా



అండ్ ఆర్డర్ విషయంలో చాలా కఠినంగా ఉంటాం. నేరస్తులు రాజకీయ ముసుగులో తప్పులు చేసి తప్పించుకోవాలని చూస్తే కుదరదు, ఇకపై నేరస్తులు ఆటలు ఏమాత్రం సాగనివ్వం. నాకు లా అండ్ ఆర్డర్ కంటే ఏదీ ముఖ్యంకాదు. పోలీసులు కూడా నేరం జరిగిన వెంటనే చర్యలకు దిగాలి. తప్పుచేస్తే శిక్షతప్పదు అనే భయం >>2



పోలవరం వద్ద వరద ఉధృతి



గోదావరి వరద నీట మునిగిన గండిపోచమ్మ గుడి

# తెగిన రోడ్లు, ఆగిన రవాణా

### భారీ వర్షాలతో స్తంభించిన ప్రజా జీవనం
### ధవళేశ్వరం, పోలవరం వద్ద ఉధృతంగా గోదావరి
### వరద ప్రమాదాల్లో ముగ్గురు మృతి
### ప్రకాశం బ్యారేజికి పెరుగుతున్న కృష్ణా వరద

**విజయవాడ, జులై21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని వర్షాలు వీడటం లేదు. భారీ వర్షాలకు రాష్ట్రమంతటా ప్రజా జీవనం స్తంభించింది. గోదావరి, కృష్ణా నదులు, వాటిఉపనదులు, వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉభయ నదుల పరీవాహక ప్రాంతాల్లో వరదలు ముంచెత్తున్నాయి. పలు ప్రాంతాల్లో రహదారులు వాన ఉధృతికి తేగిపోవడంతోను, వరద నీరు రోడ్లపై పొంగిప్రవహించడంతో రవాణా దెబ్బతింది. అల్లూరి జిల్లాలో చట్టివద్ద జాతీయ రహదారి-30పైకి శబరి వరద నీరు చేరింది. దీంతో ఎపి, తెలంగాణా, చత్తీస్‌ఘడ్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఒడిశా, చత్తీస్‌గఢ్ వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. జాతీయరహదారి నెంబరు 326 చింతూరు వద్ద వరద నీటికి కొతకు గురికావడంతో ఒడిశా, ఆంధ్రనడుమ రాకపోకలు నిలిచాయి. కృష్ణానదికి వరద ఉధృతి క్రమంగా పెరుగుతుంది. విజయవాడలో ప్రకాశం బ్యారేజీ వరద ఉధృతి కొనసాగుతోంది. బ్యారేజీకి 11,459 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. బ్యారేజీ 14గేట్ల ద్వారా 10,150 కూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. కాలువల ద్వారా మరో >>2

# ఎన్డీయె ప్రభుత్వంలోనే శాంతిభద్రతలు అదుపు

### ఆ శక్తి ఇతర ప్రభుత్వాలకు లేదు

### వరద పరిస్థితిపై సమీక్షించాం: హోంమంత్రి అనిత

**విజయవాడ, జులై 21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాంతిభద్రతలను పూర్తిగా అదుపులో ఉంచగలిగే శక్తి ఎన్డీఎ ప్రభుత్వానికి ఉందని హోం, ప్రకృతివిపత్తుల నిర్వహణశాఖల మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ ప్రాంతాల్లో వరద పరిస్థితిపై వర్చువల్‌గా అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ఆదివారం విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత అయిదేళ్లకాలంలో టిడిపి పార్టీ అధినేత నుంచి కార్యకర్తలవరకు ఎన్నో పోలీసు కేసులు ఎదుర్కొన్నారన్నారు. ఎక్కడ పడితే అక్కడ అరాచకాలు విచ్చలవిడిగా చేసారన్నారు. ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు పెట్టారన్నారు. అధికారమదంతో బలహీనులకు శిరోముండనాలు, దళితులను చంపి ఇళ్ల దగ్గర హంతకులే స్వయంగా పడేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు.

విపక్షనేత అనేది లేకుండా ఇప్పటి ప్రజల ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిమీద జోగి రమేష్ దాడి చేశారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి అతని మంత్రి పదవి కట్టబెట్టారన్నారు. జై జగన్ అని అనలేదని



చంద్రయ్య అనే టిడిపి కార్యకర్తను పీక కోసి చంపేశారు. రోడ్ మీద పరదాలు కట్టడానికి చెట్లు నరకడానికి టిడిపి నేతలను వేధించడం కోసమే జగన్ పోలీసులను వాడుకున్నారు అని ఆరోపించింది. నెల రోజుల కాలంలో మేం ఎక్కడున్నా వైఎస్సార్సీ నేతలను హౌస్ అరెస్టులు చేశామా అని హోంమంత్రి ప్రశ్నించింది. ఇక అడుగడుగునా అడ్డుకున్న వైఎస్సార్సీది అట >>2

# టిడిపి హయాంలో పెరిగిన దాడులు

### గవర్నర్ నజీర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ సిఎం జగన్

### ప్రభుత్వ విధానాలపై విమర్శలు



ఆదివారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయిన మాజీ సిఎం జగన్

**విజయవాడ.జులై 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ఆదివారం సాయంత్రం దగ్గరదగ్గరగా 45 నిమిషాలు భేటీ అయ్యారు. సాయంత్రం రాజ్‌భవన్‌కు చేరుకున్న మాజీ సిఎం జగన్ గవర్నర్‌తో జరిపిన భేటీలో గత 45 రోజుల కూటమి పాలనలో జరుగుతున్న హత్యలు, దాడులుపై ఫిర్యాదు చేసారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నాయని జగన్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు. ఎన్డీఎ కూటమి అధికారం చేపట్టిన రోజు నుంచే వైఎస్సార్సీ నేతలు,కార్యకర్తలుపై దాడులు జరుగుతున్నాయన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లపై దాడులు చేస్తున్నారనీ, రాష్ట్రంలో వైఎస్సార్సీ ఎంపీ, ఎంఎల్ఎలుగా పోటీ చేసిన అభ్యర్థులకు భద్రత కరువైందన్నారు. 40-45 రోజులుగా రాష్ట్రంలో రెడ్ బుక్ ఆధారంగా పాలన సాగుతోంది అన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక ఎపిలో 31 హత్యలు, 300 హత్యాయత్నాలు, 35 ఆత్మహత్యలు జరిగాయనీ తెలిపారు. ఆఖరికి తమ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. 27 ఐఎఎస్, 24 ఐపిఎస్‌లకు పోస్టింగులు ఇవ్వకుండా దూరం పెట్టారని జగన్ తన లేఖలో తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల తర్వాత ఘటనలపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించాలని జగన్ కోరారు. రాష్ట్రంలో హింసని వివరించడానికి ప్రధాని మోడీ అపాయింట్మెంట్ ఇవ్వాలని జగన్ కోరారు. 560 వ్యక్తిగత ఆస్తులు, 490 ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసారన్నారు. 2700మంది ప్రజలను బల >>2



ఆదివారం గురుపూజోత్సవంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

## సత్యం, ధర్మం, ధ్యానంతో జీవన గమ్యం

### గురుపూజోత్సవంలో సిఎం చంద్రబాబు

**అమరావతి, జులై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్ర గురుపౌర్ణమి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. రాజధాని ప్రాంతమైన అమరావతిలో జరిగిన వేడుకల్లో సిఎం చంద్రబాబునాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. రాష్ట్ర ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సత్యం, ధర్మం, ధ్యానం ద్వారా జీవన గమ్యం ఏర్పరచుకోవాలని తెలిపారు. వేద వ్యాసుడి ఉపదేశాన్ని అందరూ పాటించాలని, గురువుల పట్ల గౌరవంతో మెలగాలని సిఎం చంద్రబాబు సూచించారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### తెనాలి డాక్టర్ మృతి



హారిక (ఫైల్)

**విజయవాడ, జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాలోని ఓక్లహోమా స్టేట్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెనాలికి చెందిన తెలుగు అమ్మాయి మృతి చెందారు. తెనాలికి ఐతానగర్‌కు చెందిన డాక్టర్ జెట్టి హారిక ఉన్నత చదువుల(ఎంఎస్) కోసం అమెరికా గత ఏడాది ఆగస్టులో వెళ్లారు. అక్కడ ఓక్లహోమా స్టేట్‌లో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ఆమెను ఆస్పత్రికి తీసుకుని వెళ్లినప్పటికి ఫలితం లేక పోయింది. అక్కడి డాక్టర్లు ఆమె సంఘటనా స్థలంలోనే మరణించారని నిర్ధారించారు. హారిక ఏడాదిన్నర కితం వెటర్నటీలో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. ఇంతలోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. భౌతిక కాయాన్ని వీలైనంత త్వరగా స్వస్థలానికి తరలించేందుకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రయత్నిస్తున్నారు. భౌతికాయాన్ని ఇండియాకు రప్పించాలని కోరుతూ హారిక బంధువులు అమెరికన్ రాయబార కార్యాలయం వద్ద విజ్ఞప్తి చేస్తున్నారు.



# కొత్త రైళ్లకు ఏపీ 'రూట్లు'!

### దారి మారిన కడప-బెంగళూరు మార్గం
### ప్రత్యామ్నాయంగా ముద్దనూరు-ముదిగుబ్బ-పుట్టపర్తి
### కొత్త నియామకాలు కూడా వెంటనే చేపట్టాలి
### డిమాండ్ స్థాయిలో బోగీలను కూడా పెంచాలి
### వెంకటాద్రి, ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్‌లను గుంతకల్లు మీదుగా నడపాలి

**గుంతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 23న పార్లమెంట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను పూర్తి స్థాయిలో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనులకై తగినన్ని నిధులు కేటాయిస్తారా, లేక ఎప్పటిలాగే అరకొర నిధులతో సరిపెడతారా అనేది మరి కొద్ది గంటల్లో తేలిపోనుంది. కడప-బెంగుళూరు నూతన రైలు మార్గానికి సంబంధించి నిధుల భారం కారణంగా దారిమళ్లింది. తొలుత ప్రాజెక్టు మంజూరు చేసిన మార్గం మీదుగా కాకుండా ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం చెన్నై ముంబై రైలు మార్గంలోని ముద్దనూరు-నుంచి ముదిగుబ్బ-పుట్టపర్తిల మీదుగా ప్రస్తుతం ఉన్న బెంగుళూరు-గుంతకల్లు రైలు మార్గానికి అనుసంధానం చేసే విధంగా ప్రాజెక్టు సవరించనున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. దీంతో ప్రాజెక్టు నిడివితోపాటు, నిర్మాణ వ్యయం కూడా భారీగా తగ్గనుంది. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్‌ల పరిధిలో వచ్చే కడప-బెంగుళూరు రైలు మార్గం నిర్మాణానికిమాత్రం బ్రేకులుపడ్డాయి. రైల్వే శాఖ కడప-పెండ్లిమర్రి- >>2

అఖిలపక్ష భేటీలో రాష్ట్ర సమస్యలను ప్రస్తావించాం - ఎంపి లావు 2లో

22-7pg2exHMNWJQE.qxd:22-7pg2exHMNWJQE.qxd 1/1/02 5:35 AM Page 1





కోల్‌కతాలో టీఎంసి నిర్వహించిన అమరవీరుల ర్యాలీలో బెంగాల్ సిఎం మమత, ఎస్పీ అధినేత అఖిలేశ్

# తెగిన రోడ్లు, ఆగిన రవాణా

>> 1,309 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్టుకు వరద పెరుగుతోంది, ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద నీటిమట్టం 31.7 మీటర్లకు చేరింది.7,96,686 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.జూరాల నుంచి శ్రీశైలానికి 97.208 క్యూసెక్కుల ప్రవాహం వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు,ప్రస్తుత నీటి మట్టం 817 అడుగులకు చేరుకుంది.ధవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 10.2 అడుగులకు చేరింది,ధవళేశ్వరం నుంచి డెల్టా కాలువకు 1800ల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.సముద్రంలోకి 5లక్షల క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు.దేవీపట్నం మండలం గండిపోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఉధృతంగా గోదావరి నీటిమట్టం పెరిగిపోతుంది. దీంతో గండిపోచమ్మ అమ్మవారి ఆలయం పూర్తిగా నీట మునిగిపోయింది.అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు,ఎన్టీఆర్ జిల్లాల్లోని వందల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఎకరాలకుపైగా వ్యవసాయ ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి.తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో యువకుడు నీట మునిగి మరణించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో ఇంటిగోడ కూలి ఓ మహిళ తీవ్రంగా గాయపడ్డారు.హుకుంపేటలో పాఠశాల భవనంపై చెట్టుకూలింది.తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లోనే 195 గ్రామాలపై వరద ప్రభావం అధికంగా ఉందని అధికారులు అంచనా వేసారు.25 పశువులు కొట్టుకుపోవడంతో పాటు పదుల సంఖ్యలో గృహాలు దెబ్బతిన్నాయి.రెండు జిల్లాల్లో 3 చోట్ల పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి 776 మందిని తరలించారు. 600కిమీపైగా రోడ్లు దెబ్బతిన్నాయి. 250పైగా విద్యుత్ స్తంభాలు నేలవాలాయి.11 కేవీ ఫీడర్లు 26 చోట్ల 33/11 కేవీ సబ్‌స్టేషన్లు మూడు దెబ్బతిన్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.జిల్లా కృష్ణా,ఉపనదులు,వాగులు పొంగిపొర్లుతున్నాయి.జిల్లాలోని చందర్లపాడు మండలంలోని గుర్రాల వాగు పొంగడంతో చందర్లపాడు-పోకిచెంపాడు మధ్య రహదారి మునిగిపోయింది. తిరువూరు మండలంలోని కట్టలేరు వరద పెరిగి సమీపంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.పడమటి వాగు పొంగడంతో అక్కపాలెం రహదారిలని వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది.ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు పరిధిలోని పలు గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కంచికచర్ల మండలం దేవినేనివారి లక్ష్మయ్యవాగు పొంగి ఆ గ్రామానికి రాకపోకలు స్తంభించాయి.కృష్ణా జిల్లా పెడపారుపూడి మండలం మోపర్రులో నారుమడులు నీటమునిగాయి.పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం నత్త రామలింగేశ్వరంలోని రామేశ్వరాలయం గర్భగుడిలోకి నీరు చేరింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని వరి పొలాలు అధికశాతం దెబ్బతిన్నాయి. మూడు రోజులుగా పొలాలు నీటమునుగుతున్నాయి. ఎర్రకాలువ, కొవ్వాడ కాలువ ప్రభావంతో నల్లజర్ల, నిడదవోలు,గోపాలపురం,కొవ్వూరు నియోజకవర్గాల పరిధిలో పంటలు నీటమునిగాయి. ఎర్రకాలువ ఉధృతికి నిడదవోలు మండలంలో రోడ్డుపైకి నీరు చేరి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.నల్లజర్ల మండలం తిరుగాపాలెం-అనపాడు మధ్య చెరువు గండిపడటంతో తిరగాజుపాలెం వెళ్లే దారి కొట్టుకుపోయింది.ఇక్కడ ముందు జాగ్రత్త చర్యగా 10 చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసారు.రాష్ట్రంలో మరో రెండు రోజులు సాధారణ స్థాయి నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

# వాస్తవాలు చెబుదాం

>> నేరస్తుల్లో కలిగిస్తాం. మత ఘర్షణలు ఫ్యాక్షన్, నక్సలిజం, రౌడీయిజాన్ని కంట్రోల్ చేసిన చరిత్ర మనది. తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు. కానీ మనం అప్రమత్తంగా ఉండాలి. మనందరిపైనా కేసులు పెట్టారు. జైలుకు వెళ్లాం. అందరికీ కోపం, కసి ఉంది. కానీ కక్ష తీర్చుకునే తీరు వద్దు. దాడులకు పాల్పడితే ఎవరినైనా వదిలేది లేదు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే మాత్రం అంగీకరించను.నేరస్తులను పట్టుకోవడంలో, వివాదాలలో అలస్యం జరిగితే నేను స్వయంగా విచారణ చేస్తాను. ఇందులో అనుమానం లేదు.హింస వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే సహించేది లేదు. రాష్ట్రంలో హింస అనేది కనిపించకూడదు. మహిళలపై అఘాయిత్యాల విషయంలో తీసుకునే చర్యలు చూసి నేరం చెయ్యాలంటేనే భయపడే పరిస్థితి తీసుకువస్తాం.2029 లో కూడా పార్టీ గెలవడానికి మనం నేటి నుండే అడుగులు వేయాలి. ప్రజలకు అవసరం అయిన మంచి పనులుచేసుకుంటూ పోవాలి. ప్రజలకు మంచి చేసే విషయంలో ఒక్క క్షణం కూడా అలస్యం చేయకూడదు.పార్టీ ప్రభుత్వం మధ్య అనుసంధానం ఉండాలి.వారంలో ప్రతి మంత్రి ఎంపీ ఒకరోజు పార్టీ కార్యాలయానికి వెళ్లాలి. ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు తీసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. జిల్లాలకు వెళ్లినప్పుడు కూడా మంత్రులు తప్పకుండా పార్టీ కార్యాలయానికి వెళ్లాలి. ఎన్డీఏ నేతలతో సమావేశమవ్వాలి. కార్యకర్తలకు అండగా నిలవాలి. వారికి తగు సాయం చేయాలి. నేను అందుకే 1995 పాలన అని పల్లే చెబుతున్నాను. రాష్ట్రంలో పొలిటికల్ గవర్నెన్స్ అనేది ఉండాలి. దాన్ని 1995 లో అమలు చేశాం. మళ్లీ ఆ విధానం అమల్లో ఉండాలి.పబ్లిక్ పాలసీలో దేశ గమనం మార్చవచ్చు. ప్రజల తలరాతలు మార్చవచ్చు అని నాడు చేసి చూపించాం. అమెరికాలో అమెరికన్లు 65,900 డాలర్ల తలసరి ఆదాయం పొందుతుంటే భారతీయులు 1.19 లక్షల డాలర్ల తలసరి ఆదాయం పొందుతున్నారు. పాలసీలు ఇచ్చే ఫలితాలకు ఇదొక ఉదాహరణ.విభజన కష్టాలు అధిగమించి మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కు తీసుకువెళ్లాడు. రాష్ట్రంలో నేడు ప్రభుత్వ ఉత్సవాలకు ఖర్చులకూ నిధులు లేవు. అప్పుల కోసం కార్పొరేషన్లు పెట్టాడు. పిఎఫ్ వంటి ఉద్యోగుల సొమ్మునూ ఇతర విభాగాలకు తరలించాడు. రాష్ట్రంలో 1,75 లక్షల ఎకరాల భూమిని కొట్టేశారు. 5 ఏళ్లలో రూ.40వేల కోట్ల విలువైన భూములు మింగేశారు. మద్యం పాలసీని మార్చి డిస్టలరీలు అన్నీ వాళ్లవిగా చేసుకున్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం, జగన్ చేసిన పనులు చూస్తుంటే తీవ్ర వాదులు, ఉగ్రవాదులు కన్నా బెటర్‌ఏమో అనిపిస్తుంది. మన ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.

# శాంతిభద్రతలు అదుపు

>>విక పాలన? యదేచ్ఛగా రోడ్ మీద తిరుగుతున్న జగన్ను అడ్డుకోని మాదా అటవిక పాలనా? అని వంగలపూడి అనిత తెలిపారు. ఢిల్లీ పోలీస్ స్టేషన్ ఓపెన్ చేసిన సాయంత్రమే గ్యాంగ్ రేప్ జరిగింది. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన నేరాలు, హత్యలు. అత్యాచారాలు మీద సిఎంగా ఒక్కసారైనా స్పందించారా. లా అండ్ ఆర్డర్ మీద గంజాయి గురించి ఒక్కసారైనా సమీక్షించారా. వినుకొండలో పరామర్శకు వెళ్లి రాజకీయాలు మాట్లాడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. వినుకొండలో బాధిత కుటుంబానికి జగన్ ఒక్క రూపాయైనా ఇచ్చారా అక్కడ అన్న కూడబెట్టిన దాంట్లోంచి కొంత మేరైనా బాధిత కుటుంబానికి ఇవ్వలేకపోయిన జగన్‌కు ఆ కుటుంబం మీద ప్రేమ ఉందంటే ఎవరు నమ్ముతారని చెప్పుకొచ్చింది. పోలీస్ వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారు. తప్పుడు ప్రచారం చేస్తున్న మాజీ సీఎం జగన్ మీద చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక 36 రాజకీయ హత్యలు జరిగాయని జగన్ తప్పుడు ఆరోపణలు చేశారు. 36 హత్యల వివరాలు జగన్ ఇవ్వగలరా? అని ప్రశ్నించారు. రాజకీయ హత్యల వివరాలు జగన్ ప్రభుత్వానికి ఇవ్వాలి అని ఆమె డిమాండ్ చేశారు. సమాచారం ఇవ్వకుంటే జగన్ మీద చర్యలు తీసుకునే అధికారం చట్టానికి ఉంటుంది. ప్రభుత్వం మీద ఎవరైనా టార్గెట్గా ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం ఇష్టం వచ్చినట్టు నోటికొచ్చిన నెంబర్ చెప్పేస్తే చూస్తూ ఊరుకోవాలా మైక్ ఉందని ఇష్టం వచ్చినట్లు చేస్తే చట్టం ఎందుకు ఊరుకోవాలి అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ఇక, రాష్ట్ర అసెంబ్లీ రాకుండా తప్పించుకునేందుకే వైఎస్ జగన్ ఢిల్లీకి వెళ్తున్నారు అని మంత్రి అనిత అన్నారు. అసెంబ్లీలో శాంతి భద్రతలపై మేం ప్రవేశపెట్టే శ్వేత పత్రంపై జగన్ చర్చించగలరా? ప్రజలు ఇంకా తన మాట నమ్ముతారని జగన్ భ్రమిస్తున్నారు అని ఆమె వ్యాఖ్యానించారు.తప్పు చేసిన ఎవ్వరు తప్పించుకోలేరు. నేరం చేసి ఎవరితోనైనా ఆరోపణ చేస్తే ప్రజలు నమ్మరన్నారు.వరద ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ప్రతి జిల్లాలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసామన్నారు.ప్రతి జిల్లాలో కంట్రోల్‌రూమ్‌లున్నాయన్నారు.



ఆదివారం భారీ వరదలతో చెరువును తలపిస్తున్న ముంబయి రహదారులు

# ఎపికె ఫైల్స్‌లింక్ క్లిక్ చేయవద్దు: సైబర్ క్రైమ్ పోలీసులు

**విజయవాడ, జులై21,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపికె ఫైల్స్‌ను ఎవరూ క్లిక్ చేయవద్దని విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. అవగాహన లేకుండా అత్యాశకు పోయి లింక్‌ను లిక్ చేస్తే మొదటికే మోసం వస్తుందని చెబుతున్నారు.ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేస్తున్నాం, మీకు పంపిన లింక్‌ను క్లిక్ చేస్తే చాలు సభ్యులుగా ఉండ వచ్చని కొందరు ఏకంగా పోలీసు సిబ్బందికి మెసెజ్‌లు పంపారు. నిజమేనని నమ్మిన వారిద్దరు లింక్ క్లిక్ చేసారు.వెంటనే ఫోన్ హ్యాక్ చేసి నగదు దోచేసే ప్రయత్నం చేసారు సైబరు దొంగలు, విషయం తెలుసుకున్న సిబ్బంది విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.
దీంతో ఎపికె ఫైల్స్ పేరుతో లింక్ వస్తే క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు.ఆ దిశలో పోలీసు ఉద్యోగులు అలెర్ట్‌గా ఉండాలని సూచించారు.కాంబోడియా కేంద్రంగా ఎపికే ఫైల్స్ ముసుగులో సైబర్ దోపిడి జరుగుతోందని విజయవాడ సైబర్ క్రైమ్ ఎసిపి తేజేశ్వరరావు తెలిపారు.

# అధ్యక్ష రేసునుంచి తప్పుకున్న జోబైడెన్

**వాషింగ్టన్,జులై 21:** అమెరికా అధ్యక్షపదవికి జరుగుతున్న ఎన్నికల్లో పోటీనుంచి తాను తప్పుకుంటున్నట్లు డెమొక్రాట్ అభ్యర్థి ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. డెమొక్రాటిక్ పార్టీ, దేశప్రయోజనాలకోసమే తాను ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత అధ్యక్షుడిగా పూర్తికాలం కొనసాగుతానని వెల్లడించారు. గడచిన కొద్దిరోజులుగా ఆయన డెమొక్రటిక్ అభ్యర్థిగా అధ్యక్షరేసునుంచి తప్పుకోవాలని సొంతపార్టీనేతలునుంచి ఒత్తిడివస్తోంది. దానికితోడు ఇటీవల ఆయన కొవిడ్ బారినపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బైడెన్ రేసునుంచి తప్పుకోవడంతో ఇపుడు కమలా హ్యారిస్‌కు అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి మార్గం సులువయింది. 2025 జనవరి 25వరకూ బైడెన్ పదవిలో కొనసాగుతారు.

# పెరిగిన దాడులు

>> వంతంగా వారి స్వగ్రామాల నుంచి వెళ్లిపోవాలని తీవ్రస్థాయిలో వత్తిడి తెచ్చారన్నారని వివరించారు.అదనం మరో 1050 హింసాత్మక ఘటనలు,దాడులు జరిగాయన్నారు. రాష్ట్ర అంతరంగిక శాఖ అనుసరిస్తున్న విధానంతో లా అండ్ ఆర్డర్ సరిగా లేదన్నారు. వినుకొండలో రషీద్ హత్య గురించి ఆయన ప్రధాని రాసిన లేఖలో ప్రస్తావించారు.రాష్ట్రంలో గత 45 రోజుల వ్యవధిలో ప్రభుత్వ రాజ్యాంగ నిర్దేశిత అంశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు.లా అండ్ ఆర్డర్ అనేది లేదని, ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం జరుపుతున్న అరాచకాలపై కేంద్ర ప్రభుత్వ ఎజేన్సీల ద్వారా విచారణ జరిపించాలన్నారు. రాష్ట్ర ప్రజాస్వామిక వ్యవస్థ లేదని,ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు.చట్ట వ్యతిరేకంగా ప్రభుత్వం రాజకీయం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతొందని ఫిర్యాదు చేసారు.ఇందుకు సంబంధించిన ఆధారాలతో సహా ఫిర్యాదు పత్రాన్ని గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు జగన్ అందజేసారు.

# నేటి నుంచి అసెంబ్లీ

>> ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ముందు ఉంచారు. శాంతి భద్రతలు, మద్యం, ఆర్థిక శాఖల శ్వేతపత్రాలపై సభలోనే చర్చ పెట్టనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సోమవారం ఉదయం 8:30 గంటలకు వెంకటపాలెం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్తారు. పసుపు రంగు దుస్తులు, సైకిల్ గుర్తు కండువాలతో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని టిడిఎల్‌పి సూచించింది.ఈ సమావేశంలో వైకాంగ్రెస్ పార్టీకి చెందిన 11మంది శాసనసభ్యులు పాల్గొనే అవకాశం ఉంది.ఈ సమావేశాల్లో మాజీ సిఎం జగన్‌కు విపక్షనేత హోదా ఇస్తారా! ఫ్లోర్ లీడరుగానే ఉంచుతారా అనే విషయం స్పష్టమవుతుంది.

# అఖిలపక్ష భేటీలో రాష్ట్ర సమస్యలను ప్రస్తావించాం: ఎంపి లావు

**విజయవాడ జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రతి అంశాన్ని కేంద్రం దృష్టిలో ఉంచుతామన్నారు. పోలవరం,అమరావతి ప్రాజెక్టుల తదితరంశాలపైన,.కేంద్ర ఆర్థిక పరిస్థితులపై కేంద్రానికి స్పష్టతను ఇచ్చామన్నారు.డిమాండ్లను అంగీకరించాలని అన్ని పార్టీలను కోరామన్నారు. ఢిల్లీ నేడు జరిగిన అఖిలపక్ష భేటీ అనంతరం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ అమరావతి రాజధాని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై అఖిలపక్ష భేటీలో లేవనెత్తాం. పోలవరం ప్రాజెక్టు, రైల్వే ప్రాజెక్టులపై చర్చించాం. పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్ర సమస్యలను ప్రస్తావిస్తాం.
శాంతిభద్రతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను పక్కదారి పట్టించేందుకు ప్రతిపక్షం యత్నిస్తోంది అని వ్యాఖ్యానించారు.వైకాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో ఏపీలో ఆర్థిక విధ్వంసం వ్యవహారాన్ని అఖిలపక్ష భేటీలో ప్రస్తావించిన టిడిపి గత ఐదేళ్లలో చేసిన అప్పుల గురించి చర్చ, అభివృద్ధి శూన్యం అని వివరించామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసంపై శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నట్లు అఖిలపక్షం దృష్టికి తీసుకెళ్ళామన్నారు.విభజన హామీలుపై పార్లమెంటులో కీలకంగా చర్చిస్తామన్నారు.పార్లమెంటు సమావేశాలు ఉన్నంత కాలం ప్రతి రోజు ఆయా శాఖల మంత్రులను కలుస్తామన్నారు.

# కొత్త రైళ్లకు ఏవీ 'రూట్లు'!

>>రాయచోటి-వాయల్పాడు-మదనపల్లె-మదఘట్ట-ములబాగల్-కోలార్‌ల మీదుగా బెంగుళూరుకు నూతన రైలు మార్గం రూపకల్పన జరిగింది. ఈ మార్గాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాభై శాతం నిష్పత్తితో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంది. 2008-09 వార్షిక బడ్జెట్‌లో మంజూరైన 260.40 కిలోమీటర్ల నిడివిగల ఈ ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయం రూ.1,732.19 కోట్లు. నాగుల దశల్లో, ఎనిమిదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పనులు చేపట్టిన రైల్వే శాఖ కడప, పబ్బాపురం, గంగనపల్లె మీదుగా పెండ్లి మర్రి వరకు 21.20 కిలోమీటర్ల మేర నూతన రైలు మార్గాన్ని నిర్మించి వినియోగంలోకి తెచ్చింది. 2010-15 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.189.95 కోట్ల రూపాయలను డిపాజిట్ చేసింది. ప్రాజెక్టు వ్యయం భారీగా ఉండటంతో, 2021 జూన్ 17న మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన రాజకీయంతో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రైల్వే బోర్డు చైర్మన్‌లకు 2022 జూన్ 14న రాసిన లేఖల్లో కడక-బెంగుళూరుల మధ్య నిర్మించ తలపెట్టిన నూతన రైలు మార్గం ప్రాజెక్టులో కడప జిల్లా ముద్దనూరు నుంచి అనంతపురం జిల్లా ముదిగుబ్బ-పుట్టపర్తి వరకు నూతన రైలు మార్గాలు నిర్మించడం ద్వారా కడప-బెంగుళూరు రైల్వే లైన్‌ను అందుబాటులో తీసుకోరావచ్చని పేర్కొంటూ తన మార్క్ స్టైల్‌లో రైల్వే బోర్డుకు సూచించారు. దీంతో రైల్వే శాఖ మార్పులు, చేర్పులతో ఈ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తోంది. పుట్టపర్తి బెంగుళూరు రైలు మార్గంపై ఒత్తిడి ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఏది ఏమైనా అత్యంత కీలకమైన కడప-బెంగుళూరు నూతన రైలు మార్గం దారి మళ్లింపుతో నత్తనడకన ముందుకు సాగుతూనే ఉంది. ఇక రైలు మంత్రిత్వశాఖ నూతన రైలు మార్గాలు, నాలుగంచెల, మూడంచెల డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టు పనులను అయితే దాదాపుగా పూర్తి చేసేసింది. రైల్వే బోర్డు అభిజ్ఞవర్గాల సమాచారం మేరకు గత ఏడాది జులై 1 నాటికి దేశ వ్యాప్తంగా రైల్వేలో గెజిటెడ్ అధికారుల పోస్టులు 2,680 ఖాళీగా ఉండగా, నాన్-గెజిటెడ్ 02,61,233 (రెండు లక్షల అరవై ఒక్క వేల రెండు వందల ముప్పై మూడు) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యంగా భద్రతా విభాగాలలో అత్యంత ప్రధానమైన ఎఎల్‌పి కేటగిరిలో 17వేలకుపైగా ఖాళీలు ఉండగా, రైల్వే శాఖ మాత్రం కేవలం 5,696 ఖాళీల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేయడం గమనార్హం.
దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య ఇటీవల పూర్తి అయిన నూతన రైలుమార్గం మీదుగా ఇప్పటికే పలు రైళ్లను నడుపుతున్న రైల్వే శాఖ కాచిగూడ-చిత్తూరు-కాచిగూడల మధ్య తిరిగే వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును, కాచిగూడ-చెంగల్పట్టు-కాచిగూడల మధ్య తిరిగే ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు ఉత్తర-దక్షిణాది రాష్ట్రాల మధ్య తిరిగే పలు అంతరాష్ట్ర రైలు సర్వీసులను గుంతకల్లు మీదుగా మళ్లించాలని ప్రయాణికులు కోరుతున్నారు.
గుంటూరు-గుంతకల్లు రైలు మార్గంలో డబ్లింగ్/విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టు పనులను రైల్వే శాఖ పూర్తి చేసి గుంతకల్లు రైల్వే జంక్షన్‌లో జంక్షన్ మార్పిడి కారణంగా సమయపాలన వృథా కాకుండా, కొత్తగా నూతన రైలు మార్గాన్ని వినియోగంలోకి తెచ్చింది. ప్రస్తుతం కొన్ని రైళ్లు ఈ నూతన రైలు మార్గం మీదుగా తిరుగుతున్నాయి. వీటితోపాటు గతంలో గుంతకల్లు జంక్షన్ మీదుగా తిరిగిన పలు రైలు సర్వీసులను కూడా సరుకు రవాణా నిమిత్తం నాడు నిర్మించిన గుత్తి-పెండేకల్లు మార్గం మీదుగా 2002 ఏప్రిల్ 01 నుంచి మళ్లించిన రైళ్లను కూడా నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రం తర్వాత, జిల్లా కేంద్రం ఏర్పాటుకు కూడా అన్ని రకాల వనరులున్న అర్హతలు, అనువైన పట్టణం గుంతకల్లు, రైల్వే డివిజనల్ కేంద్రం కావడంతోపాటు రైల్వే ఎస్పీ, డిఆర్‌ఎంతోపాటు 120 మందికిపైగా కేంద్ర సర్వీసులకు చెందిన అధికారులు ఉన్నా గుంతకల్లు పట్టణం మీదుగా నిత్యం రాకపోకలు సాగించే రైళ్లను భారీగా గుత్తి-పెండేకల్లు రైలు మార్గం మీదుగా మళ్లించడంతో గుంతకల్లులో రైళ్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దీంతో ప్రజలు, ప్రయాణికుల, వినియోగదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-07-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
పాడ్యమి మ.1.12
శ్రవణం రా.10.20
వర్జ్యం రా.2.00-3.28
దు.మ.12.48-1.40, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.6.00-7.00
సా.4.55-5.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. బంధువులను నుండి విలువైన సమాచారం అందుతుంది.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** బంధువుల నుండి శుభ వార్తలు అందుకొంటారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**కర్కాటకం :** విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. పనులు నిదానంగా సాగుతాయి.

**సింహం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తలు ఆశ్చర్యపరుస్తాయి.

**కన్య :** పెద్దల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు ఆశాజనకంగా వుంటుంది. పాత బాకీలు వసూలు అవుతాయి.

**మకరం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు.

**కుంభం:** ముఖ్యమైన పనులు సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు. సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 21/07/2024
M.R.P. ₹.2/-

**SINGAM SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 166568
2nd Prize Rs.7000/- 67350
3rd Prize Rs.3500/-
00155 46167 47485 63006 65713
79142 79428 83909 89780 99191
4th Prize Rs.200/-
0152 1304 1909 2757 4923
7921 8075 8278 8732 9433
5th Prize Rs.100/-
1079 1378 1477 2666 4193
5640 5882 8276 8580 9558
6th Prize Rs.50/-
0120 2567 4965 6177 7791 8992
0162 2586 5032 6207 7858 9027
0541 2624 5274 6209 7943 9029
0635 2751 5282 6446 7946 9219
0668 2853 5298 6594 7948 9356
0719 2921 5326 6658 8024 9388
0825 3247 5353 6800 8088 9436
0918 3437 5439 6894 8104 9498
0954 3691 5449 6895 8176 9522
1177 3987 5450 6920 8187 9564
1365 4031 5506 7164 8273 9728
1403 4040 5738 7210 8416 9752
1440 4221 5807 7262 8671 9767
1448 4344 5880 7285 8699 9871
1602 4348 6064 7460 8772 9965
2378 4657 6068 7560 8792
2554 4830 6133 7708 8915

**KUIL SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 058644
2nd Prize Rs.7000/- 97458
3rd Prize Rs.3500/-
00490 01880 15146 35230 36588
63244 87724 89175 93293 98734
4th Prize Rs.200/-
0535 1230 1897 3961 4452
5436 6043 7252 7945 8900
5th Prize Rs.100/-
2783 4771 4985 5653 5785
7976 8464 8628 9673 9894
6th Prize Rs.50/-
0002 1225 2354 4751 6827 8762
0038 1485 2406 4776 6848 8859
0062 1580 2755 4829 6856 8936
0176 1761 2805 4926 7118 8937
0192 1762 2845 5090 7369 9107
0213 1819 2849 5217 7439 9139
0241 1937 2872 5366 7465 9200
0292 1952 2901 5393 7649 9285
0498 2015 2995 5679 7796 9303
0538 2028 3339 5819 7864 9539
0559 2074 3695 6023 7877 9722
0711 2102 3737 6333 7919 9770
0794 2109 3757 6449 8000 9815
0869 2189 4263 6628 8009 9868
0949 2220 4354 6701 8164 9932
1043 2229 4370 6766 8590
1191 2322 4741 6785 8713

**KUMARAN SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 539526
2nd Prize Rs.7000/- 59803
3rd Prize Rs.3500/-
17824 27408 33899 45590 51152
78982 81763 82994 92101 97122
4th Prize Rs.200/-
0683 1731 2096 2601 2827
3296 4617 5014 7242 9325
5th Prize Rs.100/-
0252 0308 0355 2055 2553
3291 5292 5327 5923 8709
6th Prize Rs.50/-
0043 1623 3537 5349 7065 8561
0074 1628 3707 5376 7403 8683
0381 1724 3726 5412 7478 8797
0392 1964 3893 5416 7511 8805
0402 2190 4006 5562 7586 8873
0544 2373 4059 5581 7647 8896
0729 2383 4110 5732 7665 9044
0821 2478 4555 5852 7688 9061
0916 2513 4739 5989 7774 9210
1195 3033 4879 6037 8046 9289
1196 3102 4956 6064 8071 9340
1251 3129 4975 6357 8129 9565
1389 3137 5056 6523 8155 9608
1402 3277 5094 6694 8240 9839
1427 3337 5173 6786 8270 9991
1526 3340 5218 6918 8298
1611 3348 5254 7063 8516

**VISHNU SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 246860
2nd Prize Rs.7000/- 85992
3rd Prize Rs.3500/-
06332 08901 21635 23074 38235
44804 58787 63215 63939 87306
4th Prize Rs.200/-
0134 0477 1391 4783 5545
5747 7825 9085 9850 9860
5th Prize Rs.100/-
0464 1415 1899 2128 3196
3588 4852 5295 5344 7417
6th Prize Rs.50/-
0013 1643 3513 5290 6515 8450
0211 1716 3542 5308 6612 8452
0286 1839 3833 5358 6613 8487
0413 2052 3906 5372 6684 8546
0653 2055 3957 5404 6809 8744
0680 2113 3974 5526 7020 8852
0808 2143 4041 5566 7216 8860
0824 2411 4096 5848 7258 9067
0883 2523 4321 5962 7304 9144
0941 2534 4410 6018 7311 9329
0952 2709 4483 6030 7324 9509
0987 2812 4721 6192 7448 9583
1089 2941 4732 6215 7579 9584
1168 2982 4799 6274 7599 9802
1318 3019 5124 6334 7804 9979
1384 3075 5219 6403 7919
1584 3473 5275 6409 8021

**ROSA SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 369962
2nd Prize Rs.7000/- 27561
3rd Prize Rs.3500/-
01737 08522 30211 36004 45259
49715 68935 83428 95122 99166
4th Prize Rs.200/-
0104 0657 1943 2284 2784
2958 3522 7465 8184 8818
5th Prize Rs.100/-
0483 1113 3194 4051 4109
5628 7533 7727 9307 9818
6th Prize Rs.50/-
0002 1795 3770 5580 7015 8594
0168 1803 3796 5926 7104 8599
0313 1887 3836 5973 7268 8705
0318 2107 4154 6078 7273 8821
0514 2165 4162 6098 7292 8866
0666 2294 4285 6109 7340 8916
0734 2362 4287 6237 7432 9069
0745 2385 4294 6249 7573 9102
0852 2532 4327 6269 7708 9114
0963 2731 4361 6346 7867 9130
1020 2889 4479 6499 7903 9142
1204 3088 4625 6501 7916 9610
1337 3118 4830 6558 8082 9700
1379 3446 4888 6770 8209 9830
1445 3492 5101 6942 8400 9846
1579 3559 5265 6975 8491
1590 3589 5272 6982 8535

**DEAR SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 618437
2nd Prize Rs.7000/- 41284
3rd Prize Rs.3500/-
00669 07396 08090 13111 30678
38211 46575 52664 69270 87649
4th Prize Rs.200/-
1130 3488 3731 3886 6029
6809 7807 7828 7963 9499
5th Prize Rs.100/-
1940 4500 5299 5775 6640
6735 7230 8036 9747 9981
6th Prize Rs.50/-
0180 1334 3209 5098 7212 8766
0271 1369 3220 5224 7241 8892
0327 1536 3294 5446 7274 9003
0385 1588 3332 5912 7368 9178
0424 1703 3525 5996 7428 9199
0513 1826 3569 6100 7453 9388
0593 2060 3740 6230 7491 9442
0645 2174 3757 6341 7788 9526
0953 2639 4078 6390 8021 9609
1016 2805 4237 6515 8275 9614
1026 2840 4261 6549 8314 9651
1047 2886 4577 6641 8351 9696
1054 2930 4649 6661 8456 9745
1111 2931 4831 6819 8463 9759
1142 3020 4913 6840 8567 9788
1230 3074 4947 6881 8623
1315 3150 5019 7009 8645

**SWARNALAXMI SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 436961
2nd Prize Rs.7000/- 47907
3rd Prize Rs.3500/-
14631 25172 25609 36305 47429
58391 58649 71159 71742 93379
4th Prize Rs.200/-
0004 1248 3094 3124 5862
6280 6589 7540 7811 9055
5th Prize Rs.100/-
0338 1556 2312 4626 5983
6734 7846 8487 9529 9618
6th Prize Rs.50/-
0102 1648 3081 4650 6351 7759
0199 1807 3152 4680 6447 7821
0281 1921 3327 4779 6515 7839
0464 1924 3491 4916 6552 8292
0616 1993 3739 4998 6626 8552
0649 2012 3786 5031 6653 8796
0658 2217 3924 5047 6700 8897
0688 2238 3935 5057 6967 8903
0696 2255 3974 5174 7043 9079
0809 2382 4068 5244 7370 9456
1092 2517 4164 5391 7376 9488
1134 2530 4214 5707 7419 9610
1160 2617 4216 5903 7424 9709
1520 2626 4402 6005 7453 9732
1540 2738 4419 6309 7494 9853
1575 2903 4546 6343 7566
1615 3047 4641 6350 7594

**LION SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 824638
2nd Prize Rs.7000/- 68435
3rd Prize Rs.3500/-
13363 24154 24971 35169 46519
57664 68753 79653 81838 92376
4th Prize Rs.200/-
1146 1555 3251 4573 5006
5373 5480 5513 6924 7352
5th Prize Rs.100/-
0405 3617 4558 4742 5432
5789 6176 7243 7402 9865
6th Prize Rs.50/-
0004 1276 3632 5508 6785 8693
0121 1756 3714 5608 6951 8808
0271 1762 3761 5661 7026 8825
0280 1986 3768 5686 7089 8837
0292 2110 4114 5710 7127 8933
0436 2323 4152 5743 7301 8974
0448 2346 4167 5768 7319 8985
0601 2464 4231 5797 7361 9037
0629 2606 4485 5905 7416 9113
0702 2716 4681 6008 7423 9132
0713 2804 4792 6026 7577 9147
0770 2824 4984 6043 7768 9294
0886 2904 5073 6164 8090 9672
0921 3127 5246 6475 8111 9790
0935 3392 5347 6551 8122 9911
1049 3467 5427 6597 8473
1136 3491 5484 6670 8481

**THANGAM SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 779608
2nd Prize Rs.7000/- 48557
3rd Prize Rs.3500/-
04984 06499 23968 40894 51370
55292 63585 76242 93831 98139
4th Prize Rs.200/-
0942 1275 2542 3172 3783
4909 5867 5965 7908 8187
5th Prize Rs.100/-
2067 2896 4468 5205 5322
6401 7537 7553 7926 9571
6th Prize Rs.50/-
0202 1583 3395 4955 6748 8427
0311 1589 3664 5123 6811 8497
0313 1606 3757 5177 7001 8658
0341 1656 3779 5243 7052 8669
0429 1742 3818 5273 7089 9119
0539 1759 3822 5529 7116 9548
0641 1835 3829 5599 7284 9553
0709 1933 3943 5671 7600 9570
0712 2256 4070 5848 7618 9637
0759 2420 4187 5932 7883 9673
0936 2487 4275 6200 7918 9678
0987 2524 4427 6297 7923 9789
1012 2648 4541 6417 7932 9859
1185 3013 4582 6524 8006 9870
1233 3157 4734 6634 8044 9968
1316 3285 4801 6721 8396
1465 3328 4950 6739 8414

**NALLANERAM SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 192261
2nd Prize Rs.7000/- 85201
3rd Prize Rs.3500/-
02916 08679 12906 28979 39311
59026 74647 81394 83511 97015
4th Prize Rs.200/-
1258 2970 5112 5750 7026
7731 8523 8947 9137 9170
5th Prize Rs.100/-
0731 3872 4563 4620 6647
7302 7787 8316 8664 9121
6th Prize Rs.50/-
0332 2190 3695 4974 6781 8423
0536 2242 3717 5018 6804 8485
0614 2311 3741 5307 6836 8613
0628 2344 3940 5333 6863 9082
0675 2413 3946 5427 6887 9151
0710 2529 3977 5653 7037 9163
0754 2590 3984 5694 7172 9245
0802 2749 3998 5762 7239 9316
0951 2930 4091 5804 7580 9464
1033 3147 4127 6016 7700 9529
1223 3252 4239 6071 7750 9550
1227 3280 4432 6158 7758 9709
1291 3281 4447 6223 7794 9856
1315 3306 4684 6230 7925 9892
1491 3307 4807 6368 7998 9965
1848 3500 4851 6534 8062
2061 3665 4922 6566 8208

## THE GOVERNMENT OF BODOLAND
Results of 21/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:21/07/24

**NAGARAJA SERIES Dr No:3**
1st Prize Rs.5000/- N 325146
2nd Prize Rs.1000000/- 396443
3rd Prize Rs.7000/- 97188
4th Prize Rs.3500/-
08707 26749 33229 42136 46669
50262 68139 75280 90088 96483
5th Prize Rs.200/-
0328 0674 1490 2130 2463
4109 4890 4959 7820 7914
6th Prize Rs.100/-
0673 1955 2317 2410 3587
5377 5910 7951 8209 9640
7th Prize Rs.50/-
056 183 228 340 487
574 608 767 895 975
8st Prize Rs.100000/- 325146
9st Prize Rs. 50000/- 25146
10st Prize Rs. 30000/- 5146
11st Prize Rs. 1000/- 146
12st Prize Rs. 100/- 46
13st Prize Rs. 10/- 6

**FUTURE SERIES Dr No:3**
1st Prize Rs.5000/- F 689788
2nd Prize Rs.1000000/- 537501
3rd Prize Rs.7000/- 47493
4th Prize Rs.3500/-
02142 12642 16026 53021 68182
70308 74312 79492 84902 92639
5th Prize Rs.200/-
0076 0779 1884 1970 2154
2408 3561 5366 6180 6500
6th Prize Rs.100/-
1457 1859 2699 2765 4299
4476 5609 6421 9899 9983
7th Prize Rs.50/-
024 128 241 313 439
599 660 746 887 934
8st Prize Rs.100000/- 689788
9st Prize Rs. 50000/- 89788
10st Prize Rs. 30000/- 9788
11st Prize Rs. 1000/- 788
12st Prize Rs. 100/- 88
13st Prize Rs. 10/- 8

# ద్విచక్రవాహనాలపైకి దూసుకెళ్లిన కారు, ఇరువురు దుర్మరణం



కాకినాడ కల్పనా సెంటర్లో బీభత్సం సృష్టించిన కారు, కారులలో లభ్యమైన మద్యం బాటిల్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 21, (ప్రభాతవార్త) :** కాకినాడ నగరం నడిబొడ్డున కల్పనా సెంటర్లో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కారు భీభత్సం సృష్టించి ద్విచక్ర వాహనాలపై దూసుకు పోవడంతో ప్రయాణం చేసు _న్న ఇరువురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పేర్రాజుపేటకు చెందిన పీత సతీష్, అవసరాల వీధికి చెందిన బి.లక్ష్మణ్ తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పలు కేసులలో నిందితుడిగా ఉన్న కాకినాడకు చెందిన చల్లా రామ్మోహన్ రెడ్డి మద్యంసేవించి కారు వేగంగా నడుపుతూ ప్రమాదానికి కారకులయ్యారు. అతని పక్కన ప్రయాణిస్తు_న్న పద్మ అనే మహిళ, రామకృష్ణారెడ్డి అపస్మారక స్థితి నుంచి బయటపడిన తర్వాత పూర్తి వివరాలు బయటకు వస్తాయి. వీరు ఇరువురు ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. కారులో మద్యం సీసాలు పోలీసులు గుర్తించారు. డీఎస్పీ హనుమంత రావు నేతృత్వంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంధనం ఖర్చు తగ్గించేందుకు నేడు అడ్వాన్స్ టెక్నాలజి రాకెట్ ప్రయోగం

## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

## షార్‌లో మళ్లీ ప్రయోగాల సందడి

**శ్రీహరికోట (తడ), జూలై 21 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎప్పటికప్పుడు రాకెట్ ప్రయోగాల్లో ఖర్చులు తగ్గించడానికి పరిశోధనలు చేస్తూనే ఉంది. ఇందులో భాగంగా ఇంధనం బరువు తగ్గించి తద్వారా రాకెట్ల తయారీ ఖర్చును తగ్గించడం కోసం అడ్వాన్స్‌డ్ టెక్నాలజి లాంచ్ వెహికల్ అనే ప్రయోగాత్మక రాకెట్‌ను సోమవారం ప్రయోగిస్తున్నారు. శ్రీహరి కోటలోని స్పెక్స్ నుంచి ఉదయం 9 గంటలకు ఈ రాకెట్ నింగికి ఎగరనుంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శనివారం నుంచే షార్‌లో పర్యటిస్తూ రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల సీనియర్ శాస్త్రవేత్తలు, షార్ డైరెక్టర్ ఎ.రాజ రాజన్ తదితరులు ఆయన వెంట ఉన్నారు. సోమవారం ఉదయం జరగనున్న రాకెట్ తరహా ప్రయోగాలు ఇంతకుముందు కూడా నిర్వహించి ఉన్నారు. అయితే ఈ ప్రయోగం ఒక ప్రత్యేకమైనదిగా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా రాకెట్లో పంపిస్తున్న హైడ్రోజన్ వాడకం ఉన్నప్పటికీ గాలి నుంచి ఆక్సిజన్ సేకరించి రాకెట్ ప్రయోగంలో ఉపయోగపడేలా ఈ సరికొత్త ప్రయోగాన్ని నిర్వహిస్తున్నారు. ఇందువల్ల ఆక్సిజన్ సిలిండర్ల వంటివి ఏర్పాటు చేసే అవసరం లేని కారణంగా రాకెట్ బరువు తగ్గడంతో పాటు ఖర్చు కూడా తగ్గుతుందని భావిస్తున్నారు. ఇటువంటి ప్రయోగం విజయవంతమైతే ఇస్రోకు ఇది ఒక మైలురాయిగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

అయితే ఈ రాకెట్ గురించిన పూర్తి వివరాలను ఇస్రో ఇప్పటికీ అధికారికంగా ప్రకటించలేదు. తమ అధికారిక వైబ్‌సైట్లో కూడా దీని గురించి సమాచారం, ఫొటోలు, బ్రోచర్లు వంటివి పెట్టకపోవడం విశేషం.



జాబిల్లిపై దిగిన చంద్రయాన్-3లోని ల్యాండర్

# ఇస్రో ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే

## నేటి నుంచి పలు కార్యక్రమాలు

**శ్రీహరికోట (తడ), జూలై 21 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఘన విజయం తర్వాత దేశంలో విజయోత్సవాల అనంతరం ఈ ఏడాది నేషనల్ సైన్స్ డేని ఘనంగా నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఆగస్టు 23న చంద్రయాన్‌లోని ల్యాండర్, రోవర్ జాబిల్లిని ముద్దాడిన రోజును ప్రధాని నరేంద్రమోడీ జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించారు. ఈ మేరకు అంతకు నెలరోజుల ముందే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇస్రో ఆధ్వర్యంలో కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎంపిక చేసిన విశ్వవిద్యాలయాల్లో కూడా శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా జరుపుతున్న కార్యక్రమాలతో పాటు ఇకముందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కూడా ఇస్రో ఘనంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా సోమవారం నుంచి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది.

# బాబా ప్రేమతత్వ సూక్తులే 140 దేశాలకు విశదీకరించాయి

## హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివప్రతాప్ శుక్ల

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్యసాయి బాబా ఆచరించిచూపిన 'సర్వ సేవయే..నారాయణ సేవ' అనే ప్రేమతత్వ సూక్తులే శ్రీసత్యసాయి మిషన్‌ను 140 దేశాలకు విశదీకరించాయని హిమాచల్ ప్రదేశ్ గరవ్నర్ శివప్రతాప్ శుక్ల పేర్కొన్నారు. ఆదివారం ఉదయం సాయి సన్నిధిలో గురు పౌర్ణిమి వేడుకలలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ సతీసమేతంగా సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. తొలుత గవర్నర్ దివ్యాంగ అనంతరం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ ప్రసాదిస్తాడన్నారు. కావున ప్రతి ఒక్కరూ నైతిక విలువలు తెలుసుకుంటూ బాబా బోధనలు పాటించి సన్మార్గంలో పయనించాలని గవర్నర్ హితవుపలికారు. వచ్చే యేడాది భగవాన్ సత్యసాయి బాబా 100వ జన్మదిన వేడుకలలో భాగంగా శ్రీసత్యసాయి దివ్యాంగ జనసేవ జన్ కార్యక్రమంను తన చేతుల మీదుగా ఈ పవిత్ర వేడుకలలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధిధులు చక్రవర్తి, నాగానంద్, డా.మోహన్, రవ్యూకో హీరా,



గురుపౌర్ణమి వేడుకల్లో మాట్లాడుతున్న హిమాచల్ ప్రదేశ్ గరవ్నర్ శివప్రతాప్ శుక్ల
బాబా మహాసమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరుపుతున్న గవర్నర్ దంపతులు

శుక్ల మాటాల్డఉతూ, దేశ వ్యాప్తంగా గురుప్ణామి వేడుకలు ఎంతో పవిత్రంగా జరుపు కుంటున్నారని, సత్యసాయి అనుగ్రహం వల్ల తాను ఇక్కడ జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అందరినీ ప్రేమించి అందరికీ సేవ చేయాల్సిన ఆవశ్యకత తను బాబా నొక్కి చెప్పారని, ప్రపంచం మొత్తం ఐక్యత కోరుకుంటున్నదన్నారు. విశ్వాసాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతూ గురువు యొక్క పాదపద్మముల వద్ద తనను తాను సమర్పించుకున్నప్పుడే గురువు యొక్క ఆశీర్వాదం అంతర్లీనంగా వస్తుందని, అది మనస్సును తాకినప్పుడు మనిషి తన శరీర అనుభూతిని కోల్పోతాడన్నారు. చాలా కాలం తరువాత తాను ప్రశాంతి నిలయం చేరుకోగల గొప్ప సందర్భం, అవకాశం తనకు కల్పించి నందుకు గవర్నర్ ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అందరికీ సేవ చేస్తూ, అందరినీ విముక్తులను చేస్తూ ఎదగడానికి ఇక్కడికి వచ్చామని, జీవితంలో ఏదిఅవసరమో అది మాత్రమే భగవంతుడి నుండి వెతకాలని, మనకు ఏది ఏయ్యమైన, అవసరమైన వాటిని ఆయన మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

**హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌కు ఘనస్వాగతం, ఘన వీడుకోలు:** ప్రశాంతి నిలయంకు రెండు రోజుల పర్యటన నిమిత్తం పుట్టపర్తి విచ్చేసిన హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివప్రతాప్ శక్లకు పలువురు అధికారులు, నాయకులు ఘనంగా స్వాగతం, వీడ్కోలు పలికారు. శనివారం రాత్రి పుట్టపర్తి చేరుకున్న గవర్నర్ దంపతులకు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్పి వి.రత్న, శ్రీసత్యసాయి సెంట్రల ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర , అడిషనల్ ఎస్పి ఎన్.విష్ణులు ఘనంగాస్వాగతం పలికారు.

అలాగే ఆదివారం మధ్యాహ్నం పుట్టపర్తి ప్రశాంతి నియలంలోని శాంతిభవన్ అతిథిగృహం వద్ద గవర్నర్‌కు ఎస్పి వి.రత్న, ఎఎస్పి విష్ణు, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, డిఎస్పి వాసుదేవన్, ఏఆర్‌డిఎస్పి విజయ్‌కుమార్, కదిరి డిఎస్‌సి శ్రీలత, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధులు, తహశీల్దార్ వేణుగోపాల్, ప్రోటోకాల్ తహశీల్దార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

## ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్

**విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త:** వర్షాలు వరదలు ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్ సరఫరా వ్యవస్థను ముద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇంధన శాఖ కార్యదర్శి కె విజయానంద్ ఆదేశాలమేరకు ఎప ్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ త్వరితగతిన పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈచర్యల్లో భాగంగా అన్ని సెక్షన్ కార్యాలయాల్లో స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు , అవసరమైన సామాగ్రి సిబ్బందిని అందుబాటులో ఉంచడం ద్వారా పునరుద్దరణ చర్యలు త్వరితగతిన చేపట్టగలిగామన్నారు. వర్షాల కారణంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 5సర్కిళ్ళలోని 24 మండలాలు, 140గ్రామాల్లో 47,999 సర్వీసు కనెక్షన్లకు విద్యుత్ అంతరాయం ఏర్పడగా నెలకొరిగిన విద్యుత్ స్తంభాలను తెగిపడిన విద్యుత్ తీగలను పడిపోయిన ట్రాన్స్ఫార్మర్ల స్ట్రక్చర్లను యుద్ధప్రాతి పదికన సరిచేయడం జరిగిందన్నారు. వినియో గదారుల నుంచి టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కంట్రోల్ రూమ్‌నెంబర్లకు వచ్చిన ఫిర్యాదులను కాల్ సెంటర్ సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసుకుని వాటిని క్షేత్రస్థాయి సిబ్బందికి త్వరితగతిన తెలియజేయటం ద్వారా తక్కువ సమయంలో విద్యుత్తును పురరుద్ధరించగలిగామన్నారు. సంస్థ పరిధిలోని 5సర్కిళ్లలో నష్టం సంభవించగా అందులో ప్రధానంగా రాజమండ్రి ఏలూరు, సర్కిళ్లలోనే ఎక్కువనష్టం వాటిల్లిందని తెలిపారు. కుక్కునూరు , వేలేరుపాడు, రాజీవ్ నగరం, మారేడుమిల్లి లోని 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్స్ 4దెబ్బతినగా వాటిని పునరుద్ధరించామన్నారు. సంస్థ పరిధిలోని 5సర్కిళ్లలో ఇప్పుటివరకు గుర్తించిన సమాచారం మేరకు 24మండలాలకు 24,140గ్రామాలకు 140, 47,999 సర్వీసు కనెక్షన్లకు 47,99 , 33కెవి ఫీడర్లు 17కి, 17శ్రీకాకుళంలో 1, విజయ నగరంలో 5, విశాఖలోని 9, రాజమండ్రిలో 1, ఏలూరులో 1, 11కేవీ ఫీడర్లు 68కి 68, 33కెవి స్తంభాలు 26కి 26, 11కెవి స్తంభాలు 355కి 314, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు 137కి 129, వ్యవసాయ కనెక్షన్లు 1837కి 1351 సర్వీసులను అతి తక్కువ సమయంలో పునరుద్ధరించినట్లు వెల్లడించారు. టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు కార్పొరేట ఆఫీసు 9440816373, శ్రీకాకుళం 9490612633, విజయనగరం 9490610102 విశాఖపట్నం, 7382299975, రాజమండ్రి 7382299960, ఏలూరు 9440902926 సంబందిత సెక్షన్ కార్యాలయాలకు తెలియజేసి పరిష్కారం పొందవచ్చని సీఎండీ పృధ్వీతేజ్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.



# తిరుపతి ఐఐటికి 'అమర్‌రాజా సహకారం'



తిరుపతి ఐఐటిలో భాగస్వామ్య పత్రాలు ఇస్తున్న గల్ల జయదేవ్

**శ్రీకాళహస్తిరూరల్,జూలై 21 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తిరుపతి ఐఐటి పరిపాలనలో తమ వంతు సహకారం అందిస్తామని అమర్‌రాజా ప్రకటించింది. ఆదివారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటి ఆరవ స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ సంబరాలకు డైరెక్టర్ కెయన్ సత్యనారాయణ అధ్యక్షత వహించగా చైర్మెన్ సజ్జాన్ జిందాల్ హాజరయ్యారు. ముఖ్యఅతిధిగా ఇన్ఫోసిస్ పౌండర్ చైర్మెన్ క్రిస్ గోపాలకృష్ణన్ డాకర్ రమాదేవి గౌరినేని హాజరయ్యారు.సుమారు 6 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన తిరుపతి ఐఐటికి సొంత భవనాల నిర్మాణానికి నాలుగు సంవత్సరాలు పట్టిందని డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. రెండు సంవత్సరాలుగా ఏర్పేడు వద్ద ఏర్పాటు చేసిన సొంత భవనాల్లో విద్యాబోధన జరుగుతుందని వివరించారు. సకల సదుపాయాలతో నిర్వహిస్తున్న తిరుపతి ఐఐటిని జాతీయస్థాయిలోని విద్యాసంస్థల్లో ఒకటి చేయాలన్నది లక్ష్యంగా వివరించారు. ఇందుకు గాను తాము తమ సిబ్బంది కృషి చేస్తున్నామన్నారు. తిరుపతి ఐఐటిలో అమర్‌రాజాకు చెందిన డాక్టర్ ఆర్ఎన్ గల్లా చైర్‌ప్రొఫేసర్ షిప్‌ను చేయ టానికి ముందుకు రావటం అభినందనీయం అన్నారు.

**అమర్‌రాజా భాగస్వామ్యం అభినందనీయం:** తిరుపతి ఐఐటిలో అమర్‌రాజా ఎనర్జీ మరియు మొబిలిటి ప్రముఖ ప్రొవైడర్ సమగ్ర బ్యాటరీ పరిష్కారాలకు సంతకం చేయటం అడ్వాన్స్‌డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీస్‌లో డాక్టర్ ఆర్ఎన్ గల్లా విజిటింగ్ చైర్ ప్రొఫేసర్‌షిప్‌ని స్థాపించటానికి ముందుకు వచ్చారు.ఈ విషయాన్ని ఓ ప్రకటన ద్వారా జయదేవ్ గల్లా ప్రకటించారు. విజిటింగ్ చైర్ ప్రొఫేసర్ షిప్ 2025 నుంచి పదేళ్ళ పాటు కొనసాగుతుందని ప్రకటించారు.

**అత్యుత్తమ విద్యా గౌరవం:** ఐఐటి డైరెక్టర్ ప్రొఫేసర్ కె.ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రొఫేసర్ షిప్ అనేది ఒక అధ్యాపకుడికి ఒక విద్యాసంస్థ అందించే అత్యున్నత విద్యాగౌరవం గుర్తించబడిన ప్రాంతాల్లో వారి అత్యుత్తమ పనికి గుర్తింపు అన్నారు. ముందుకు వచ్చిన అమర్‌రాజాను మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నట్లు వివరించారు. చైర్మెన్ సజ్జాన్ జిందాల్ మాట్లాడుతూ తిరుపతి ఐఐటిలో చైర్ ప్రొఫేసర్ షిప్ అమరరాజా ముందుకు రావటం తనకు ఎంతో సంతోషంగా ఉందని అభినందించారు.ఈ ఐఐటిని ప్రపం చస్థాయి గుర్తింపు తీసుకురావటానికి కృషి చేస్తామన్నారు. 2047 నాటికి వీక్షిత్ భారత్‌లోకి అమర్‌రాజా సంస్థల సహకారం ఎంతో దోహద పడుతుందని ఇన్ఫోసిస్ చైర్మెన్ క్రిస్ గోపాల కృష్ణన్ అభినందించారు. అమర్‌రాజా భాగస్వామ్యంపై ఆర్‌అండ్‌డికి మద్దతు ఇవ్వాలని, స్వీకరించాలని ప్రోత్సహించారు. అకాడమి శ్రేష్టతను గుర్తించటానికి వేగవంతం చేయటానికి ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ.వి.చార్జర్‌లు,లి-అయాన్ బ్యాటరీ ప్యాక్ అసెంబ్లీ, ఆటోమోటివ్, ఇండస్ట్రీయల్ లూబ్రికెంట్లు, కొత్త కెమిస్ట్రీలు అమర్‌రాజా సొంతం అన్నారు. అమర్‌రాజా ప్రధాన టెలికాం సర్వీస్, ప్రోవైడర్లు, టెలికం పరికరాల తయారిదారులుగా యుపిఎస్‌కి ప్రధాన సరఫరాదారులుగా ఉన్నారన్నారు.

# శ్రీకాళహస్తిలో దుర్యోధన దుశ్శాసన వధ

## ఆకట్టుకున్న రంగస్థల కళాకారుల ప్రదర్శనలు

**శ్రీకాళహస్తి, జూలై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరా లయానికి అనుబంధమైన ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన, దుశ్శాసన వధ కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. నేటి తరానికి భారత,భాగవతం, ఇతిహాసాలంటే ఏమిటో తెలియని ఆయోమయ పరిస్థితి చోటు చేసుకుంది. ఈ తరుణంలో ప్రతి ఏటా శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించే ధర్మరాజుల స్వామి తిరునాళ్ళ సందర్భంగా భారతం అంటే ఏమిటి? సారాంశం ఏమిటి? ఎందుకు యుద్ధాలు చేశారనే అంశాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించే రంగస్థల నాటక బృందాలతో ప్రదర్శిస్తున్నారు. దాంతో కొంత వరకు అయినా భారతం గురించి యువతకు అవగాహన రావటానికి ఎంతో దోహద పడుతుంది. భారత పఠనంలో ఆదివారం చివరి ఘట్టాలు దుర్యోధన దుశ్శాసన వధ వచ్చింది. ఈ కార్యక్రమాల్ని తిలకించుటకు చుట్టుపక్కల నుంచే కాకుండా ఆదివారం కావటంతో పట్టణానికి చెందిన వేలాదిమంది భక్తులు కదలి వచ్చారు. ఆలయ ఆవరణ లోని ఓ మూల దుర్యోధనుడు, దుశ్శాసనుని మట్టివిగ్రహాల్ని ఏర్పాటుచేశారు.నాడు భారత యుద్ధంలో దుర్యోధ నుడు నీటి మడుగులో దాక్కోటం, ఆతన్ని బయటకు రప్పించుటకు భీముడు ప్రయత్నించటం గదా యుద్ధంలో శ్రీకృష్ణుడు గడ్డిపరకను చీల్చి అటుఇటు వేయటం లాంటి సన్నివేశాల్ని ఎంతో చక్కగా ప్రదర్శించి భక్తుల మన్ననల్ని అందుకున్నారు. కార్యక్రమాల్ని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌వియస్ఎన్ మూర్తి పూజలు ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో లక్ష్మయ్య, ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, మల్లికార్జున్ ప్రసాద్, దుర్గాప్రసాద్ ఉత్సవాలను పర్యవేక్షించారు, వేదపండితుడు అర్ధగిరి పాల్గొన్నారు.



దుర్యోధన దుశ్శాసన వధ దృశ్యం

# జగన్‌కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలి..

## అబద్ధాలతో 'కూటమి' ప్రభుత్వంపై బురద జల్లి, మళ్లీ సిఎం కావాలనే కలలు

## ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే జగన్ రెడ్డినేకాదు.. ఎవరిపైనైనా కేసులు

## మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత

**అమరావతి, జూలై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు ఛీకొట్టి ఛీత్కరించినా.. వైఎస్సార్సీ నేతలు తీరుమార్చుకోవటం లేదని, వారి అబద్ధాలకు అడ్డూ, అదుపూ లేకుండా పోతోందని హోం మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. అధికారం కోల్పోవటంతో జగన్‌రెడ్డికి ఏం మాట్లాడాలో తెలియటం లేదన్నారు. అసత్యాలు, అబద్ధాలతో 'కూటమి' ప్రభుత్వంపై బురద జల్లి, మళ్లీ సిఎం కావాలనే కలలు కంటున్నారని అన్నారు. ఆ అబద్ధాలను ప్రజలు నమ్మరని మంత్రి అనిత పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి అనిత మీడి యాతో మాట్లాడారు. ప్రజల చేత ఛీత్కరించబడిన పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి నేడు ప్రజల్లో విషపు బీజాలు నాటటానికి యత్నిస్తున్నారని అన్నారు. ప్రజల్లో భయాన్ని సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. వైసిపి పాలనలో పోలీసులను చెప్పుచేతల్లో పెట్టుకుని రాజారారెడ్డి రాజ్యాంగాన్ని నడిపారన్నారు. జగన్‌రెడ్డి ఉంటే ఇక బ్రతకలేమనే అభిప్రాయంలోకి నాడు ప్రజలు వచ్చారన్నారు. జగన్‌రెడ్డి అరాచకాన్ని తట్టుకోలేకనే వైసిపికి 11 సీట్లు ఇచ్చి పాతిపెట్టారని అన్నారు. అబద్ధాలు మాట్లాడటం జగన్‌రెడ్డికి సిగ్గు అన్పిం చటం లేదో? కానీ వింటున్న జనాలు సిగ్గుపడుతున్నారని మంత్రి అనిత వ్యాఖ్యానించారు. ఎందుకు ఓడిపోయారో తెలుసుకోకుండా, శవరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. 36 రాజకీయ హత్యలు, 300కు పైగా హత్యాయత్నాలు, 30 ఆత్మహత్యలు, 560కు పైగా ప్రైవేటు ఆస్తుల ధ్వంసం చేశారని 1000 వరకు దాడులు, దౌర్జన్యాలు చేశారని అన్నారు. పరామర్శకు వెళ్లి పచ్చి అబద్ధాలు, అసత్యాలు చెబుతున్నారని అన్నారు. వాటికి సంబంధించిన వివరాలు వెంటనే ఇవ్వాలన్నారు. వివరాలు ఇవ్వకుంటే తప్పుడు ఆరోపణలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. నిజంగా రాజకీయ హత్యలు జరిగింది నాలుగు మాత్రమే అని, జరిగిన హత్యలన్న కూడా ముగ్గురు టిడిపి నాయకులే చనిపోయారన్నారు. క్రైమ్ నెంబర్ 137-24 ప్రకారం జూన్ 4న దుగ్గిరాల పోలీసుస్టేషన్ పరిధిలో హత్య జరిగిందని, చనిపోయిన వ్యక్తి ఖాశీం. టిడిపి నాయకుడన్నారు. చంపిన వ్యక్తి కమలన వైసిపికి చెందిన వ్యక్తి అని తెలిపారు. క్రైమ్ నెంబర్ 92-24 ప్రకారం వెల్దుర్తిలో జూన్ 9న టిడిపి నేత ఎం గిరినాథ్ చౌదరిని వైసిసి నేతలు సుదేపల్లి రమేష్ తదితరుల చంపారన్నారు. పుట్లూరు మాత్రమే వైసిపి నేత ఎరకయ్య చనిపోయాడన్నారు. క్రైమ్ నెంబర్ 148-24 రాయదుర్గం పోలీసుస్టేషన్ పరిధిలో గొల్ల ఆదికేశవులను వైసిపి నేతలు కేశవరెడ్డి తదితరులు హతమార్చారన్నారు. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబ్ ఉందని దాన్ని జగన్‌రెడ్డి ఖూనీ చేశారన్నారు. సిసి కెమెరాలు ఫింగర్ ఐడెంటిఫికేషన్ ఏదీ లేన్నారు జగన్‌కు కాపలాకాయటానికి మాత్రమే పోలీసులను ఉపయోగించుకున్నారని అన్నారు.

**అసెంబ్లీకి వస్తే బండారం బయటపడుతుందని జగన్ నాటకం:** ఈనెల 22వ తేదీ నుంచి అసెంబ్లీ ఉండటంతో అసెంబ్లీకి వస్తే జగన్ బండారం బయట పడుతుందని ఢిల్లీలో ధర్నా అంటూ నాటకాలు ఆడుతున్నారని మంత్రి అనిత ఎద్దేవా చేశారు.





ఆదివారం జనసేన కార్యాలయంలో పార్టీ క్రియాశీలక సభ్యులకు బీమా చెక్కులు అందజేసిన నాగబాబు

# కార్యకర్తల సంక్షేమమే పవన్ లక్ష్యం: నాగబాబు

## 81 కుటుంబాలకు రూ.4కోట్ల 5లక్షల బీమా చెక్కుల పంపిణీ

**అమరావతి, జూలై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజల అదృష్టం బాగుండి 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చంద్రబాబునాయుడు వంటి గొప్ప అడ్మినిస్ట్రేటర్ ముఖ్యమంత్రి అయ్యారని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగాబాబు అన్నారు. మానవతావాది అయిన పవన్‌కళ్యాణ్ డిప్యూటీ సిఎం అయ్యారన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు దాకటముందే వైసిపి నేతలు పనికిమాలిన కామెంట్లు చేస్తున్నారని అన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చినపుడు మనం 6 నెలల సమయం ఇచ్చామని అన్నారు. అయితే ఇపుడు వారు కనీసం మూడు నెలల సమయం కూడా ఇవ్వకుండా కాట్ల కుక్కల్లా మీద పడుతున్నారని అన్నారు. వాళ్లకు యాంటీ రాబీస్ ఇంజక్షన్ వేసి సైలెంట్‌గా కూర్చొబెడతామని అన్నారు. వైసిపి హయాంలో అవినీతికి పాల్పడ్డ ఏ ఒక్కరూ కూడా తప్పించుకోలేరన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఇక్కడి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలోన క్రియాశీలక సభ్యులకు సంబంధించిన బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నాగబాబు మాట్లాడారు. సభ్యత్వం ఉన్నవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.5లక్షల బీమా చెల్లిస్తామని అన్నారు. ఇటీవల కాలంలో వేర్వేరు ప్రమాదాల్లో 81 మంది జనసేన క్రియాశీలక సభ్యులు మరణించారని తెలిపారు. వారి కుటుంబాలకు నాగబాబు చేతులమీదుగా రూ.5 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం నాగబాబు మాట్లాడారు. ఎంతోమం దికి పవన్‌కళ్యాణ్ తనకు చేతనైన సాయం అందించారని తెలిపారు. అందుకే ఈ రోజు ఆయన ఈస్థితిలో ఉన్నారన్నారు. జగన్‌రరెడ్డి తన జేబు నుంచి పది రూపాయలు తీసి ఇవ్వటం తాను ఇంత వరకు చూడలేదన్నారు. అబద్ధాలు చెప్పటంలో జగన్ డాక్టరేట్ పొందారని నాగబాబు వ్యాఖ్యానించారు.

**ఆపత్కాలంలో అండగా నిలిచే కార్యక్రమం: జనసేన ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్**

జనసేన ఎమ్మెల్సీ, పార్టీ అధ్యక్షుని వ్యక్తిగత రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ మాట్లాడుతూ, ఆపత్కాలంలో కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవాలన్న లక్ష్యంతోనే తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

# గ్రాండ్ ట్రంక్ మార్గంలో ట్రిప్లింగ్ పనులు

## తిరుపతి-విశాఖపట్నం డబుల్ డెక్కర్ సహా పలు రైళ్ల రద్దు, మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రాండ్ ట్రంక్‌రైలు మార్గంలో దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లోని విజయవాడ-గూడూరు సెక్షన్ అప్పికట్ల, నిడుబ్రోలు, చుండూరు స్టేషన్‌ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న మూడవ రైలు మార్గం సాంకేతిక పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైలు సర్వీసులను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు**

ప్రతి, బుధ, శుక్ర, ఆదివారాల్లో తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 22708న ఈ నెల 28, ప్రతి సోమ వారం, గురు, శనివారాల్లో విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22708 డబుల్ డెక్కర్ ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 29 వరకు రద్దు చేశారు. విజయవాడ నుంచి గూడూఉల మధ్య తిరిగే నెంబర్ 12744 ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 30 వరకు, గూడూరు నుంచి విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 12743 విక్రమసింహపురి అమరావతి ఇంటర్ సిటి ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఈ నెల 31 వరకు రద్దు చేశారు. విజయవాడ-గూడూరు- విజయ వాడల మధ్య తిరిగే నెంబర్ ఈ మధ్య తిరిగే నెంబర్ 07500, 17260, 17259 మెమో ప్రత్యేక రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు. అలాగే గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్07458 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31 వరకు విజయవాడ-ఒంగోలు- విజయ వాడల మధ్య తిరిగే నెంబర్ 07461/07576 ప్రత్యేక మోమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 30 వరకు రద్దు చేశారు.

**దారిమళ్లించిన రైళ్లు**

ఈనెల 22, 29 తేదీల్లో సోమవారాల్లో ఎర్నాకులం నుంచి హౌరా బయ ల్దేరే నెంబర్ 22878 అంత్యోద ఎక్స్‌ప్రెస్‌ను రేణిగుంట, ఎర్రగుంట్ల, నంద్యాల, గుంటూరు, క్రిష్ణ కెనాల్ స్టేషన్‌ల మీదుగా మళ్లించారు. అలాగే ఈ నెల 22, 29 తేదీల్లో సోమవారాల్లో శాంత్రగచ్చి నుంచి తాంబరంకు బయల్దేరే నెంబర్ 22841 అంత్యోదయ ఎక్సప్రెస్‌ను క్రిష్ణ కెనాల్, గుంటూరు నంద్యాల, ఎర్రగుంట్ల, రేణిగుంట, చెన్నై ఎగ్మోర్‌లో మీదుగా, ఈ నెల 22న సోమవారం హౌరా నుంచి బెంగుళూరు బయల్దేరే నెంబర్ 22863 ఎసి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను క్రిష్ణ కెనాల్, గుంటూరు, నంద్యాల, ఎర్రగుంట్ల, రేణిగుంట మీదుగా, ఈనెల 23, 30 తేదీల్లో మంగళ, ఆదివారాల్లో మదురై నుంచి హాజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12651 తమిళనాడు సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను చెన్నైఎగ్మోర్, రేణిగుంట, ఎర్రగుంట్ల, నంద్యాల, గుంటూరు, క్రిష్ణ కెనాల్‌ల మీదుగా మళ్లించారు. మరో ఇరవై రైలు సర్వీసులు నిర్ణీత సమయం కంటే ఆలస్యంగా నడుపుతున్నట్లు (రీ షెడ్యూల్ చేసినట్లు) రైల్వే వర్గాలు తెలిపాయి.

22-7pg5.qxd:22-7pg5.qxd 1/1/02 6:03 AM Page 1



# కేరళలో ఉధృతమవుతున్న 'నిఫా'

## వైరస్‌తో 14యేళ్ల బాలుడి మృతితో సర్కారు అప్రమత్తం

**తిరువనంతపురం, జులై 21:** కొవిడ్‌కంటే ప్రమాదకరమైనదిగా పేర్కొంటున్న నిఫా వైరస్ కేరళలో మరోసారి ప్రబలుతోంది. మలప్పురం జిల్లాలో 14 ఏళ్ల బాలుడు ఈ వైరస్‌సోకి మృతిచెందాడని రాష్ట్ర ఆరోగ్యమంత్రి వీణాజార్జ్ ప్రకటించారు. బాలుడికి నిఫా సోకినట్లు పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ధృవీకరించడంతో అధికారులు మేలుకున్నారు. బాలుడితో కాంటాక్ట్ అయిన 214 మందిని పరిశీలనలో ఉంచారు. వీరిలో 60 మందిని హైరిస్క్ కేటగిరీగా గుర్తించి వారిని ఐసోలేట్ చేసారు. వారి నుంచి శాంపిల్స్ సేకరించి పరీక్షిస్తున్నారు. మరోవైపు మలప్పురంలో 24గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసారు. ఈ వైరస్ ప్రబలిన ప్రదేశానికి మూడు కిలోమీటర్లమేర ఆంక్షలు విధించారు. నిఫా వైరస్ జంతువులనుంచి నేరుగా మనుషులకు సోకుతుందని తేలింది. దీన్ని జూనోటిక్‌గా పేర్కొంటారు. తొలిసారి నిఫా వైరస్‌ను 1999లో గుర్తించారు. నిఫా ఆతిథ్య జీవుల జాబితాలో పందులు, ఫ్రూట్ బ్యాట్ అనే గబ్బి



లాలు, కుక్కలు, మేకలు, గొర్రెలు, పిల్లులు గుర్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఫ్రూట్ బ్యాట్స్‌లో ఇవి సహజంగానే ఉంటాయి. వాటిపై ఎటువంటి ప్రభావం చూపించలేవు. ఈ గబ్బిలాలు పండ్లపై వాలితే వాటిని తీసుకోవడం ద్వారా వైరస్ మనుషుల్లోకి ప్రవేశిస్తుంది. రోగినుంచి వెలువడే స్రావాలద్వారా కూడా ఇతరులకు ఈ వైరస్‌సోకుతుంది. రోగులను ఆసుపత్రుల్లో చేర్చాల్సిన అవసరం ఉంటుంది. కొందరిలో లక్షణాలు కనిపించకుండా అసింప్టోమేటిక్‌గా ఉంటారు. మరికొందరిలో తీవ్రశ్వాస ఇబ్బందులు మెదడుకు సంబంధించిన సమస్యలు వస్తాయి.

తొలుత జ్వరం తలనొప్పి కండరాల నొప్పులు వాంతులు గొంతు బొంగురుపోవడం వంటి లక్షణాలుంటాయని వైద్యులు చెపుతున్నారు. రోగి పరధ్యానంగా ఉండటం,మత్తుగా ఉండటం వంటి లక్షణాలుంటాయి.మెదడు దెబ్బతినడం వలకి పోవడం, నిమోనియా, శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఇలా రోగి24 గంటల నుంచి 48గంటల్లో కోమాలోకి వెళ్లిపోతుంటారు. కాగా నిఫా వైరస్‌కు కచ్చితమైన వైద్యం అంటూ ఏదీలేదు. ఇప్పటివరకూ అనుమతిపొందిన ఏ మందు కూడా అందుబాటులోకి రాలేదు. రోగిని ఐసోలేషన్‌లో ఉంచి తగినంత నీరు అందిస్తారు. దీనితోపాటు రోగి లక్షణాలను మాత్రమే చికిత్స విధానంపైనే ఎక్కువ జరుగుతోంది. నిఫా వైరస్ నియంత్రణకు పలు యాంటీవైరల్‌డ్రగ్స్‌ను సిఐపి ప్రయోగాత్మకంగా పరిశీలించింది కానీ అవి జంతువుల్లో మాత్రమే మంచి ఫలితాలను చూపించాయి. నిఫాను గుర్తించేందుకు ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహిస్తారు. దీనితోపాటు పాలిమరైజ్ చైన్ రియాక్షన్ పరీక్షలో కూడా కచ్చితమైన సమాచారం వస్తుంది. ఈ పరీక్షలో అత్యంత సున్నితమైన మార్పులు గుర్తించే అవకాశం ఉంది. ఎలిజాపరీక్షకు ప్రాధాన్య మిస్తారు. నిఫా కట్టడికి కరోనా తరహాలోనే కాంటాక్ట్ ట్రేసింగ్, క్వారంటైన్, ఐసోలేషన్ వంటి చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. 2018లో కేరళ ప్రభుత్వం సమర్థవంతంగా నిఫా వైరస్‌ను అరికట్టిన తీరునుప్రపంచ ఆరోగ్యసంస్థ కూడా అభినందించింది. అత్యంత సత్వరమే స్పందించడం వంటివిధానాలతో వైరస్ వ్యాప్తిని అదుపుకో గలిగింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ సూచనల ప్రకారం ఫ్రూట్ బ్యాట్స్, పందులకు దూరంగా ఉం డాలి. నిఫా వ్యాప్తి ఉన్న ప్రాంతాల్లో ఆహారం పరంగా జాగ్రత్తలు అవసరం. వేడిగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు చేతులు శుభ్రపరచు కోవడం, వైరస్ వ్యాప్తిని కట్టడిచేసేలా మాస్క్‌లు ధరించడం శానిటైజర్లు వినియోగిం చడం వంటి వ్యక్తిగత భద్రతా చర్యలు అత్యవసరమని వైద్య ఆరోగ్యశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# రిజర్వేషన్ల కోటా తగ్గించండి: హసీనా సర్కారుకు సుప్రీం ఆదేశం



**ఢాకా, జులై 21:** బంగ్లాదేశ్‌లో వివాదాస్పదంగా మారిన ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోటా తగ్గించాలని ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశించింది దీనితో గత కొన్ని రోజులుగా ఆందోళనచేస్తున్న విద్యార్థులకు ఉపశమనం లభించింది. వారం రోజులుగా జరుగుతున్న నిరసనలు హింసాత్మ కంగా మారాయి. సుమారు 100 మందికిపైగా నిరసనకారులు మృతిచెందారు. ఉద్యోగాలు లేక అసహనంతో ఉన్న విద్యార్థులు ప్రభుత్వంతెచ్చిన రిజర్వేషన్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. 1971లో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినవారి కుటుంబసభ్యులకు 30శాతం కోటా కల్పిస్తూ ప్రభుత్వ రిజర్వేషన్లను ప్రవేశపెట్టింది. దీన్ని రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ విద్యార్థులు తీవ్ర నిరసన కార్యక్రమాలుచేపట్టారు. 2018లోనే ఈ విధానం అమలుచేయాలని ప్రభుత్వం భావిం చింది. విద్యార్థులు నిరసన తెలియజేయడంతో వెనక్కితగ్గింది. జూన్‌లో బంగ్లా హైకోర్టులో కోటాను పునరుద్ధరిస్తూ తీర్పు వెలువడటంతో మళ్లీ ఆందోళనలు మిన్నంటాయి. దీనిపై అత్యవసరంగా విచారణచేపట్టిన సుప్రీంకోర్టు స్వాతంత్ర్యసమరయోధుల కోటాను ఐదుశాతానికి తగ్గించాలని ఆదేశించింది. 93శాతం నియామకాలు ప్రతిభ ఆధారంగానే చేపట్టాలని వెల్లడించింది. మిగిలిన రెండుశాతం మైనార్టీలు, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులకు కేటాయించాలని స్పష్టం చేసింది. జనవరిలో జరిగిన ఎన్నికల్లో ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం నాలుగోసారి అధికారంలోకి వచ్చింది. ఆమెకు తాజా ఆందోళనలు తీవ్రసవాల్ విసిరాయి. యూనివర్సిటీలు మూతపడ్డాయి. ఇంటర్నెట్ సేవలను నిలిపి వేసారు. ప్రజలు బయటకు రావొద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసే పరిస్థితి ఏర్పడింది. మం గళవారం ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఢాకా వర్సిటీలో పోలీసులు విద్యార్థులకు మధ్య ఘర్షణలతో ఇవి ప్రారంభం అయ్యాయి. వీటిని అదుపుచేసేందుకు టియర్ గ్యాస్ రబ్బర్ బుల్లెట్లు కూడా ప్రయోగించడంతో అల్లర్లు మరింత తీవ్రమయ్యాయి. దీనితో ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. సైన్యం రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. కనిపిస్తే కాల్చివేత ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ క్రమంలో అనేకమంది మృతిచెందారు. మరణాలపై అక్కడి ప్రభుత్వం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. స్థానికగా వెలువడుతున్న వార్తలను బట్టిచూస్తే 103మందికిపైగా మరణించినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ వ్యవస్థ వివక్షా పూరితంగా ఉందని ఆందోళన కారులు ఆరోపించారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్రపోషించిన అవామీ లీగ్‌పార్టీకి చెందిన హసీనా మద్దతుదారులకు అనుకూలంగా ఉందని నిరసన వ్యక్తంచేసారు. దానిస్థానంలో ప్రతిభ ఆధారిత నియామకాల వ్యవస్థనుప్రవేశపెట్టాలని డిమాండ్‌చేసారు. హసీనా మాత్రం రిజర్వేషన్ వ్యవస్థను సమర్థించారు. దేశం కోసం పోరాడిన వారికి గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు.

తాజాగా జరుగుతున్న ఆందోళనల్లో ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీ మద్దతుదారులు సైతం పాల్గొన్నారు. వీరివల్లే హిం సాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని అధికార పక్షం ఆరోపించింది.

# ప్రధాని మాట్లాడేటప్పుడు అడ్డుపడకండి..

### విపక్షాలకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ విజ్ఞప్తి

### అఖిలపక్ష భేటీలో ప్రత్యేకహోదా డిమాండ్ చేసిన బీహార్, ఒడిశా, ఎపి



**న్యూఢిల్లీ,జులై 21:** పార్లమెంటు ఉభయ సభల్లో సభ్యులు మాట్లాడేటపుడు ఇతర సభ్యులు అడ్డుపడవద్దనికేంద్రరక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కోరారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు ఆదివారం ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన ఈ అభ్యర్థన చేసారు. రాష్ట్రపతిప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానం చెప్పేందుకు ప్రధాని మాట్లాడుతుండగా ఉభయసభల్లో సభ్యులు అడ్డుతగలడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ రాజ్‌నాథ్ ఈ విజ్ఞప్తి చేసారు. ఇదెంత మాత్రం పార్లమెంటరీ సాంప్రదాయం కాదని అన్నారు. అఖిలపక్ష సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఈ సమాచారం మీడియాకు వెల్లడించారు. సభ్యులంతా ప్రజాస్వామ్య పరిపుష్టతకు కృషిచేయాలని, సభా కార్యక్రమాల్లో జోక్యంచేసుకోవడం కానీ, అంతరాయం కలిగించడం కానీ చేయరాదని అఖిలపక్ష సమావేశంలో రాజ్‌నాథ్ విజ్ఞప్తిచేసినట్లురిజిజు తెలిపారు. వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు మంచి సూచనలుచేసిన అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సభలను సజావుగా నడిపేబాధ్యత ఇటుప్రభుత్వంతోపాటు అటు విపక్షాలు కూడా ఉంటుందన్నారు. కాగా బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇవ్వాలని అఖిలపక్ష సమావేశంలో జెడియు వైఎస్‌ఆర్సీపీ కోరినట్లు కాంగ్రెస్‌నేత జైరామ్ రమేష్ మీడియాకు చెప్పారు. ఒడిశాకు ప్రత్యేక హోదా ఇవ్వాలనికూడా కోరామని బిజెడినేత సస్మిత పాత్ర తెలిపారు. ఈనెల 22నుంచి ఆగస్టు 12వరకూ పార్లమెంటువర్షాకాలబడ్జెట్ సమావేశాలు జరగనుండగా 23వ తేదీ సోమవారం 2024-25 సంవత్సరానికి పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. కాగా సభాధ్యక్షుడి ఆదేశాలను ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఎక్కడా విమర్శించ కూడదని ఎంపిలకు స్పష్టం చేసారు.సభలో వందేమాతరం, జైహింద్ సహా నినాదాలేమీ చేయకూడదని తేల్చి చెప్పారు. సభలో ప్లకార్డులు, తదితరాలు ప్రదర్శించడమూ పద్ధతి కాదని పార్లమెంటరీ ఆచార సాంప్రదాయాలపై సభ్యులు దృష్టిపెట్టేలా రాజ్యసభ సభ్యులకోసం హేండ్ బుక్‌ను రాజ్యసభ సెక్రటేరియట్ తీసుకువచ్చింది. ఇదిలా ఉంటే నీట్‌ప్రశ్నాపత్రం లీకేజి, రైల్వే భద్రత తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధం అయితే ఈ సమావేశాల్లోనే 90 ఏళ్లనాటి పౌరవిమానయానచట్టం స్థానంలో కొత్తచట్టాన్ని తీసుకురావడంతోపాటు ఆరు బిల్లులను ప్రవేశపెట్టాలని కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుత కేంద్రపాలనలో ఉన్న జమ్ముకాశ్మీర్ బడ్జెట్‌కు పార్లమెంటు ఆమోదం తెలపాల్సి ఉంది.

# 42 మంది మహిళలను హత్యచేసిన సీరియల్ కిల్లర్

## మృతదేహాలను ముక్కలు చేసి..సంచుల్లో కుక్కి, పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న డంప్‌యార్డ్‌లో పడేసిన సైకో



**నైరోబి, జులై 21:** కెన్యా రాజధాని నైరోబిలో 42 మంది మహిళలను చంపి వారి శవాలను ముక్కలు చేసిసంచుల్లో కుక్కి పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే ఉన్న చెత్తయార్డులో పడేసిన సీరియల్ కిల్లర్‌ను నైరోబి పోలీసులు అరెస్టు చేసారు. అంతేకాకుండా ఆతడి ఇంటిని సోదా చేస్తే సెల్లోటేపు, నైలాన్ సంచులు, పారిశ్రామికరంగంలో ధరించే రబ్బర్ చేతి తొడుగులు, ఒక పెద్ద కత్తి, తుపాకీ వంటివి లభించాయని తెలిపారు. ఆతని భార్యతో సహా మొత్తం 42 మంది మహిలలను హత్యచేయడంతోపాటు వారిని ముక్కలు చేసి సంచుల్లో కుక్కి వివిధ ప్రాంతాల్లో పడేసినట్లు పోలీసులు గుర్తించారు. కొల్లిన్స్ జుమైసీ ఖలూషా అనే 33 ఏళ్ల ఈ వింత మానసికరోగి ప్రవర్తనపై పోలీసులు సైతం విస్తుపోతున్నారు. ఖలూషా ప్రమాదకర వైఖరి లింగవివక్షకు నిదర్శనంగా ఉందని, కేవలం మహిళలపైనే దేశంలోజరుగుతున్న హింసను స్పష్టం చేస్తోందన్నారు. ఒక మూతపడిన క్వారినుంచి గుర్తించలేనంతగా మారిన తొమ్మిది మంది మహిళల మృతదేహాలు లభించడంతో పోలీసులు దృష్టిపెట్టారు. నైరోబిలోని ముకురు మురికివాడ ప్రాంతంలోని డంపింగ్ యార్డునుంచి వీటిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఈ సమీపంలోనే ఒక గదిలో ఉన్నాడని, మహిళలను ప్రలోభపెట్టి, వారిని హత్యచేసి వారి మృతదేహాలను సైతం మాయం చేయడం హాబీగా పెట్టుకున్నట్లు తేలింది. 2022నుంచి ఈ సీరియల్ కిల్లర్ యధేచ్ఛగా వీటికి పాల్పడు తున్నట్లు పోలీసులు గుర్తించారు. డిటెక్టివ్‌లు అనేక మొబైల్ ఫోన్లు, గుర్తింపు కార్డులు, నైలాన్ సంచులు స్వాధీనం చేసుకున్నారు. ముఖురు క్వాన్జెంగా ప్రాంతంలోని ఒక పోలీస్ పోస్ట్‌కు 100 మీటర్ల దూరంలో ఈ మృతదేహాలు లభిం చాయి. కాగాపోలీస్ వైఫల్యంపై పోలీస్ పోస్టుకు చెందిన అధికారులను బదలీచేసినట్లు తాత్కాలిక పోలీస్ చీఫ్ డగ్లస్ కాంజా ప్రకటించారు. రెండేళ్లుగా ఎలాంటి అనుమానాలు రానీయకుండా జాగ్రత్తపడినా మృతదేహాలు లభించిన మూడురోజుల్లోనే కొల్లిన్స్‌ను అరెస్టుచేసారు. అతడిని ఒక బార్‌లో పట్టుకున్నట్లు వెల్లడించారు. పదిఫోన్లు, ల్యాప్‌టాప్, గుర్తింపుకార్డులు, మహిళల దుస్తులు మీడియాకు చూపించారు. బాధితుల్లో ఒకరి మొబైల్‌ను జియో లొకేటింగ్ చేయడంద్వారా కాలిన్స్ ఆచూకీని గుర్తించామని పోలీసులు తెలిపారు. తొమ్మిదిమృతదేహాలు లభించడంతో జనవరిలో 20 ఏళ్ల వేనీ దారుణ హత్య మళ్లీ బయటకు వచ్చింది. నైరోబిలోని ఒక అద్దె ఇంట్లో రీటా మృతదేహాన్ని గుర్తించారు. ఈ కేసు ఇంకా పరిష్కారం కాలేదు. కెన్యాలో 2016-23 మధ్య 500 మందికిపైగా మహిళల హత్యలు నమోదయ్యాయని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది.

# ఉగ్రవాదులను భారత్‌లోకి చేరవేస్తున్న పాక్ సైన్యం!



**శ్రీనగర్,జులై 21:** సరిహద్దుల్లో భారత్‌లోకి ముష్కరులను పాకిస్థాన్ సైన్యం దగ్గరుండి మరీ పంపిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారం సేకరించారు. అంతేకాకుండా జమ్ములోనే శిక్షణపొందిన పాక్‌మాజీ సైనికులు కూడా ఈ ముష్కర మూకల కార్యకలాపాల్లో తోడ్పాటు నిస్తున్నట్లు గుర్తించారు.

పాక్ ఆక్రమిత కశ్మీర్‌నుంచి కొందరు ఉగ్రవాదులను పాకిస్తాన్ సైనికులు దగ్గరుండి మరీ భారత్‌లోకి పంపి స్తున్నారు. సరిహద్దుల్లో ఎక్కడినుంచి చొరబడితే భారత సైన్యం కంటబడకుండా తప్పించుకోవచ్చో కూడా పాక్‌సైనికులు ఉగ్రవాదులకు దిశానిర్దేశనం చేస్తున్నారు. పీవోకేలోని కోట్లీ ప్రాంతంలో కొన్నిచోట్ల పఠాన్ దుస్తుల్లో ఉన్న ఉగ్రవాదులను పాక్ సైనికులు సరిహద్దుల గుండా భారత్‌లోకి పంపిస్తున్న ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. పాక్‌లోని వివిధప్రాంతాలనుంచి ఉగ్రవాదులను సరిహద్దుల వరకూ తీసుకువస్తున్న సైన్యం వారికి తమ బంకర్లలోనే ఆశ్రయం కల్పించి పరిస్థితులు అనుకూలంగా ఉన్నదు వారిని భారత్‌లోకి పంపిస్తోంది. ఆ ఫోటోలలో ఆయుధాలతో ఉన్న ఉగ్రవాదులతోపాటు పాక్ సైన్యానికి చెందిన ఎస్ఎస్‌జీ కమాండోలు కూడా కనిపిస్తున్నారు. పాక్ సైనికులు చేస్తున్న కుట్రలను భారత సైన్యం నిర్ధారించింది. పాకిస్థానీ రేంజర్ల రక్షణలో సరిహద్దుల్లోంచి పాక్ ఉగ్రవాదులు భారత్‌లో చొరబడుతున్నారని భారత్ సైన్యంలోని ఓ ఉన్నత స్థాయి వ్యక్తి వెల్లడించారు. ఈ విధంగా భారత్‌లోకి చొరబడిన ఉగ్రవాదుల సంఖ్య 50నుంచి 55వరకూ ఉండవచ్చన్నారు.



# భారత సంతతి వ్యక్తిపై కాల్పులు, మృతి

**వాషింగ్టన్, జులై 21:** అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల భారతీయులు భారత సంతతి వ్యక్తులు వరుసగా దాడులకు గురవడం, ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా భారతసంతతి వ్యక్తిపై ఓ వ్యక్తి కాల్పులుజరిపాడు. కారుప్రమాదంపై ఇద్దరిమధ్య జరిగిన వివాదమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇండియానాలో జరిగిన ఈ ఘటన ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక మీడియా కథనాలప్రకారం గావిన్ దసౌర్(29) ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన వ్యక్తి కొన్నేళ్లక్రితం అమెరికాలో స్థిరపడ్డారు. మెక్సికోకు చెందిన ఒక యువతితో ఇటీవలే వివాహమయింది. ఈ క్రమంలోనే భార్యతో సరదాగా బయటకు వెళుతుండగా కారుప్రమాదం జరిగింది. వెంటనే దసౌర్ తనవద్ద ఉన్న తుపాకీ తీసుకుని కారు నుంచి కిందకు దిగాడు. వెనక వాహనంలో ఉన్న డ్రైవర్‌తోవాగ్వాదానికి దిగాడు. ఆగ్రహానికి గురైన ఆడ్రైవర్ తన దగ్గర ఉన్న తుపాకీతో దసౌర్ మెడపై కాల్పులుజరిపాడు. రక్తపు మడుగులో పడి ఉన్న దసౌర్‌ను ఆతడి భార్య ఆసుపత్రికి తరలించింది. చికిత్సపొందుతూ ఆతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆత్మరక్షణకోసమే కాల్పులు జరిపానని నిందితుడు అంగీకరించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన విడియోసోషల్ మీడియాలో వైరల్‌కావడంతో ఈఘటన వెలుగులోకి వచ్చింది.

# ప్రథమ మహిళపై దర్యాప్తు షురూ


## పాస్టర్‌నుంచి డియోర్ బ్యాగ్ స్వీకరణపై వివాదం



**సియోల్, జులై 21:**దక్షిణ కొరియా ప్రథమ మహిళ కిమ్ కియోన్ ఒక పాస్టర్‌నుంచి ఖరీదైన బ్యాగ్‌ను కానుకగా తీసుకున్న అంశం వివాదాస్పదం కావడంతో విచారణ ప్రారంబించారు. ఆమెను దర్యాప్తు సంస్థలు ప్రశ్నించినట్లు ప్రాసిక్యూషన్ అధికారులు ఆదివారం తెలిపారు. స్టాక్ కుంభకోణంలో కూడా అధికారులు ఆమెను ప్రశ్నించారు. సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ ప్రాసిక్యూటర్ కార్యాలయంలో ఆమె హాజరైనట్లు తెలిపారు. కిమ్ స్వీకరించిన బ్యాగ్ విలువ 2200 డాలర్లు కొరియా చట్టాలప్రకారం దేశ ప్రథమ మహిళలు 750 డాలర్లకంటే అధిక విలువైన బహుమతులను స్వీకరించడం చట్ట విరుద్ధం. ఇప్పటికే దేశాధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ తీవ్ర ప్రజావ్యతిరేకత ఎదుర్కొంటున్న సమయంలో ఈ ఆరోపణలు వెలుగులోకి రావడం ఇబ్బందికరంగా మారింది. కిమ్ కియోన్‌కు ఒక పాస్టర్ డియోర్ బ్యాగ్ ఇస్తున్నట్లు గత ఏడాది విడియోలు వచ్చాయి. పాస్టర్ రహస్య కెమేరాలో వీటిని చిత్రీకరించారు. బ్యాగ్ ఖరీదు 2250 అమెరికన్ డాలర్లు అని తెలుస్తోంది. ఆఫుటేజిలో ఆమె బ్యాగ్‌ను స్వీకరిస్తున్నట్లు స్పష్టంగా లేకపోయినా ఆగిఫ్ట్‌గురించి అధ్యక్ష కార్యాలయం ధృవీకరించింది. అలాగే దానిని ప్రభుత్వ ఆస్తి కింద భద్రపరిచినట్లు అప్పట్లో తెలిపింది.

### యుపి దారిలోనే మధ్యప్రదేశ్

# నేమ్ పేట్లు విధిగా ప్రదర్శించాలని ఆదేశాలు



**భోపాల్, జులై 21:** కన్వర్ యాత్ర నేపథ్యంలో ఆ మార్గంలో ఉన్న దుకాణదారులు నేమ్‌ప్లేట్లు పెట్టుకోవాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ఇచ్చిన ఆదేశాలు రాజకీయ వివాదాన్ని రేపుతున్నాయి. ఇపుడు అదే దారిలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తాజాగా ఉజ్జయినిలోని హోటళ్లు తోపుడు బండ్లపై విక్రయాలు చేసేవారు వాటిపై తమ పేర్లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించింది. క్యూఆర్ కోడ్, ఫోన్‌నెంబరు కూడా జతచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలు ఉల్లంఘించిన వారికి రూ.2000నుంచి రూ.5000వేలవరకూ జరిమానా విధిస్తామని, వారి స్టాల్స్ తొలగిస్తామని హెచ్చరించింది. యాత్రీకుల భద్రత దృష్ట్యా ఈనిర్ణయం తీసుకున్నామని ముస్లింలు తమ లక్ష్యం కాదని ఉజ్జయిని మేయర్ ముఖేష్ తత్వాల్ తెలిపారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేమ్‌ప్లేట్‌లు ఒకే పరిమాణం రంగులో ఉండాలని మొదట చెప్పినందుకు అమలులో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఈ నిబం ధనలు సడలించాం. దుకాణాల యజమానులు వారిపేర్లు ఫోన్‌నెంబర్లుప్రదర్శిస్తే సరిపోతుంది. ఎందుకంటే ఉజ్జయిని హిందువులకు పవిత్రమైన నగరం దుకాణాల యజమానులు వివరాలు తెలుసుకునే హక్కు భక్తులకు ఉంటుందని ఆయన అన్నారు. ఈ నిబంధనలను ఇప్పటికే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తుండగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర సింగ్ ధామి తాము కూడా ఇదే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విపక్షాలు దీనిని తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. భారతీయ సంస్కృతిపై ఇదొక దాడి అని కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. కాగా కన్వర్ యాత్ర జులై 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్రలో ఏటా శ్రావణ మాసంలో పక్షంరోజులపాటు శివభక్తులు గంగా నదీజలాలను సేకరిస్తుంటారు.

# జిందాల్ సిఇఒపై కోల్‌కతా పోలీసులు కేసు



**కోల్‌కత్తా, జులై 21:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న స్టీల్ కంపెనీ సిఇఒ దినేశ్‌కుమార్ సరోగిపై కోల్‌కత్తా పోలీసులు ఆదివారం కేసు నమోదుచేసారు. ఇటీవల దినేశ్‌కుమార్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని కోల్‌కత్తాకు చెందిన ఓ మహిళ ఎక్స్‌వేదికగా ఆరోపించారు. నేను కోల్‌కత్తానుంచి అబూదాబికి విమానంలో ప్రయాణించే సమయంలో దినేశ్‌కుమార్ సరోగి అనే వ్యక్తి నాపక్క సీట్లో కూర్చున్నారు. తాను జిందాల్ స్టీల్ సిఇఒనని పరిచయం చేసుకుని మాటలు కలిపారు. అనంతరం ఆయన ఫోన్‌లోని పోర్న్ విడియోలు నాకు చూపిస్తూ అసభ్యంగా తాకారు. దీనితో ఒక్కసారిగా షాక్ అయ్యాను. భయంతో అక్కడినుంచి వాష్ రూమ్‌కి పారిపోయి ఎయిర్‌స్టాఫ్‌కి ఫిర్యాదు చేసాను. దాంతో వారు నన్ను తమ సీటింగ్ ఏరియాలో కూర్చోబెట్టారు. నేను కనిపించకపోయేసరికి నాగురించి తెలుసుకోవడానికి దినేశ్ ఎయిర్‌లైన్స్ సిబ్బందికి పలుమార్లు ఫోన్ చేసారని తెలిపారు.ఈ కేసులో నిందితుడిపై ఇప్పటికే అబూదాబి పోలీసులు కేసు నమోదు చేసారు. మహిళ తల్లితండ్రులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కోల్‌కత్తాలోని బిధాన్ నగర్ సిటీపోలీసులు ఆదివారం దినేశ్ కుమార్‌పై కేసుపెట్టారు. ఘటన అనంతరం బాధిత మహిళ అతడిపై చర్యతీసుకోవాలని జిందాల్ స్టీల్ అండ్ పవర్ బిజెపి ఎంపి నవీన్ జిందాల్‌ను కోరారు. వెంటనే స్పందించిన ఆయన తాము ఇటువంటి వాటిని క్షమించమన్నారు. ఈ విషయంపై దర్యాప్తుచేయాలని తమ బృందాన్ని కోరామని నివేదికల ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నడకమార్గంలో విరిగిపడిన కొండచరియలు



### కేదార్‌నాథ్‌లో ఘోరప్రమాదం

**డెహ్రాడూన్, జులై 21:** ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్ కేదార్‌నాథ్ భక్తుల నడక మార్గంలో ఆదివారం ఉదయం పెనుప్రమాదం చోటుచేసుకుంది. చిర్బాస సమీపంలో కొండపై నుంచి అకస్మాత్తుగా భారీ మొత్తంలో చరియలు, బండరాళ్లు పడిపోయాయి. దీనితో అదే సమయంలో యాత్రకు వెళుతున్నవారిలో ముగ్గురుభక్తులు మరణించగా మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఈ ఘటనపై ఉదయం 7.30 గంటల సమయంలో సమాచారం అందిందని జిల్లా విపత్తునిర్వహణ అధికారి నందన్‌సింగ్ రాజ్వార్ తెలిపారు. ఈ సమాచారం అందినవెంటనే భద్రతా సిబ్బంది ఎన్డీఆర్ఎఫ్, డిడిఆర్ఎఫ్, వైఎంఎఫ్, పరిపాలన బృందాలు ఘటనా స్థలానికిచేరుకున్నాయి. సహాయక చర్యలుచేపడుతున్నట్లు వెంబడించారు. శిథిలాలనుంచి ముగ్గురుని రెస్క్యూటీమ్ బయటికు తీసింది అయితే వారు మృతిచెందినట్లు చెప్పారు. తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తిని రక్షించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గత ఏడాది ఆగస్టునెలలో కూడా గౌరీకుండ్‌లో పెద్దప్రమాదం జరిగింది. కొండ కూలిపోవడంతో మూడుదుకాణాలు నేలమట్టం అయ్యాయి. ఈప్రమాదంలో పలువురు మృతిచెందారు. చాలామంది అదృశ్యమయ్యారు. మందాకిని నదిలో సుమారు డజనుమంది మృతదేహాలను వెలికితీసారు. మరో రెండురోజులపాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలుజారీచేసింది. ఈ క్రమంలో నైనిటాల్, ఉధమ్‌సింగ్‌నగర్, చంపావత్, పౌరీలలో వర్షం పడుతుందని రెడ్ అలర్ట్ జారీచేయగా ఉత్తరాఖండ్‌లోని మిగిలిన ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్‌ప్రకటించారు. భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున కొండలపై నుంచి మరిన్ని రాళ్లు పడే అవకాశం ఉంది. దీనితోపాటు నదులు వాగులు వంకలు పొంగిపొర్లనున్నాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ప్రయాణించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సీలేరు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**గూడెంకొత్తవీధి, జూలై 21, ప్రభాతవార్త :**



బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సీలేరు డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరింది. దీంతో ఈ రెండు రోజులలో ఏ క్షణమైనా గుంటవాడ దగ్గరలో స్పిల్ వే గేట్లు తెరవబడునని సీలేరు జెన్కో అధికారులు తెలిపినట్లు సీలేరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో గుంటవాడ, వలసగడ్డ, బూసుకొండ, గ్రామాల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని ఎటువంటి ప్రాణ, జంతు నష్టం లేకుండా చూసుకోవా లన్నారు. గ్రామాలలో వరదల కార ణంగా ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమకు సమాచారం అందించాలన్నారు.

## ముంచంగిపుట్టులో ఘనంగా గురు పౌర్ణమి

**అన్న సమారాధనకు భారీగా తరలివచ్చిన భక్తులు**

**ముంచంగిపుట్టు, జూలై 21, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో గల స్థానిక సాయిబాబా ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వ హించారు. ఉదయం ఆరుగంటల నుంచి భక్తులు సాయినా ధుని సేవలో తరిస్తూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్థానిక కిరాణా వ్యాపారులు గుడ్ల వెంకట్రావు, శ్రీనివాసరావు కుటుంబంతో పాటు స్థానిక వ్యాపారులు ఉపాధ్యాయులు, యువత స్థానిక ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల ఆర్థిక సహకారంతో భారీ అన్న సమారాధన నిర్వహించారు. సుమారు 1000 మంది పాల్గొన్నారు. మండలంలో గల పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా అన్నప్రసాదాలను స్వీకరించారు. ఆలయంలో గురుస్వామి కామేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక భజన, భక్తి పాటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయమంతా సాయినాథ నామ భజన పాటలతో మార్మోగింది.

## ఉపాధి పథకం ద్వారా రైతులకు మొక్కలను అందించండి

**సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుందేరి రామకృష్ణ**

**గూడెంకొత్తవీధి జులై 21 ప్రభాతవార్త :**



విస్తరంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు సిల్వర్, ఆవకాడ, జీడి మామిడి, ఇతర పండ్ల మొక్కలను పంపిణీ చేపడితే రైతులకు లాభదాయకంగా ఉంటుందని సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ అన్నారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునే ఈ మొక్కల పంపిణీ ద్వారా రైతులకు లాభం చేకూరుతుందన్నారు. కావున సంబంధిత అధికారుల చొరవతో కలెక్టర్, పీడి, ఐటీడీఏ పీవో లకు నివేదిక అందించి మొక్కల పంపిణీకి శ్రీకారం చుట్టాలన్నారు. అలాగే ఉపాధి హామీ బకాయిలను తక్షణమే విడుదల చేసి ప్రతి ఒక్క లబ్ధిదారులకు జాబ్ కార్డులను అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**గూడెంకొత్తవీధి, ప్రభాతవార్త :**

అల్పపీడనం ప్రభావంతో గత కొద్ది రోజులుగా విస్తారంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని భారీ వర్షాల నేపథ్యంలో వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు దయచేసి ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని రింతాడ పంచాయితీ 2 కార్యదర్శి సోమేశ్వరరావు,ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ అన్నారు. భారీ వర్షాల సైతం లెక్కచేయకుండా ప్రజలకు సహాయక చర్యలు అందించడానికి పంచాయితీలో మారుమూల గ్రామాలైన ఏబులం,దుచ్చరపాలెం, ముళు మెట్ట,కడుగుల,రింతాడ గ్రామాలకు ఆదివారం పర్యటించారు.

## సోబలడలో మంచినీటి సౌకర్యం

**ముంచంగిపుట్టు జూలై 21, ప్రభాతవార్త:**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండల పరిధిలోగల జర్జుల పంచాయితీ సోబలడ గ్రామంలో ఆదివారం 1,40,000 లక్షల జిల్లా పరిషత్ నిధులతో మంచినీటి బోరును ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మంజూరు చేశారు.స్థానిక సర్పంచ్ భర్త వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు ఆదివారం కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. మండల అధ్యక్షుడితోపాటు గ్రామస్తులు స్థానిక నాయకులు, మధు, కిషోర్ కుమార్, గృహ సారథులు, తదితరులు ఉన్నారు.

## గర్భిణీని మూడు కిలోమీటర్లు మోసుకొచ్చిన 108 సిబ్బంది

**ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చిన తల్లి**

**రంపచోడవరం, జూలై 21, ప్రభాతవార్త:**




అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలంలో డీ చోడవరం గ్రామంలో గర్భిణీ స్త్రీ కి పురిటి నొప్పులు రావడంతో స్థానికులు 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది వెళ్లే మార్గమధ్యలో రోడ్డుకి అడ్డంగా చెట్లు పడి ఉండడంతో వాటిని తొలగించుకుని వెళుతుండగా మూడు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షానికి 108 వాహనం వెళ్లడానికి అనుకూలమైన రహదారి లేకపోవడంతో వాహనాన్ని మార్గమధ్యలోనే నిలిపివేసి అక్కడనుండి సుమారు మూడు కిలోమీటర్లు వర్షంలో తడుస్తూ నడుచుకుని చేరుకున్నారు. గ్రామస్తులు సహాయంతో డోలి కట్టుకుని మూడు కిలోమీటర్ల దూరం 108 వాహనం వరకు డోలిలో గర్భిణీ స్త్రీని తీసుకుని రావడం జరిగింది. అక్కడినుండి అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే సరైన వైద్య అందించడంతో ఇద్దరు కవల పిల్లలకి జన్మనిచ్చి తల్లి పిల్లలు క్షేమమని 108 సిబ్బంది తెలియజేశారు. సుమారు ఆరు కిలోమీటర్ల వర్షంలో నడిచి గర్భిణీ స్త్రీని సరైన సమయానికి హాస్పిటల్ తీసుకొచ్చిన 108 సిబ్బంది పైలట్ ఎస్.కె నవాజ్, మెడికల్ సిబ్బంది అశోక్ కుమార్లకు స్థానికులు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నెల్లిపాక, వీరాయిగూడెం మధ్య పడవ ఏర్పాటు చేయాలి

**ఎటపాక, జూలై 21, ప్రభాత వార్త:**



నెల్లిపాక , వీరాయి గూడెం గ్రామాల మధ్య పడవ ఏర్పాటు చేయాలి అని సీపీఎం మండల కార్యదర్శి ఐ.వి కోరారు.. వరద ప్రాంత గ్రామాల పర్యటనలో భాగంగా ఆ గ్రామాలను సందర్శించడం జరిగింది అని పత్రిక ప్రకటనలో తెలిపారు వరద తాకిడికి నిత్యం గురవుతున్న వీరాయిగూడెం గ్రామ ప్రజలు ముప్పై ఐదు అడుగులు వరద నీరు వచ్చిందంటే బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయన్నారు..నెల్లిపాక గ్రామం వెళ్ళటానికి మాకు దారి ఉండదని రోడ్డు మునిగి పోతుందని వారు సిపిఎం నాయకుల ముందు అవేదన వ్యక్తం చేశారు.నిత్యవసర సరుకులకు, దూర ప్రయాణాలకు,వ్యవసాయ పనులకు,చదువులకు నిత్యం నెల్లిపాకపై ఆధారపడి జీవిస్తున్నామన్నారు. తమ గ్రామంతో పాటు బొట్లకుంట గ్రామ ప్రజలు కూడా ఇదే రహదారి అని అన్నారు. రెండు గ్రామాల ప్రజలకు ఈ కాలం వచ్చిందంటే తీవ్ర ఇబ్బందులు అని అన్నారు. అందుకే నెల్లిపాక వీరాయిగూడెం గ్రామాల మధ్య ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణమే పడవను ఏర్పాటు చెయ్యాలని సిపిఎం పార్టీ తరుపున మండలను అధికారులను డిమాండ్ చేశారు.

## షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**గాజువాక,జులై 21,ప్రభాతవార్త**



జీవీఎంసీ 69 వవార్డు తుంగలం గ్రామంలో మార్కండేయ వీధిలోగల శిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి సంద ర్భంగా తెల్లవారి జామున నాలుగు గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిం చారు. కార్యక్రమంలో 69వ కార్పొరేటర్ కాకి గోవిందు రెడ్డి దంపతుల మొదటి పూజ ప్రారంభించడం జరిగింది. అనంతరం 12 గంటల నుండి భారీ అన్న సమారాధనను గోవింద్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు కొల్లి కుంచారావు, నావన సింహాచలం, నావాన వెంకట అప్పారావు, గిడుతూర అప్పారావు, నీళ్ల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## సోమంచి జగన్నాథ శాస్త్రికి మరో అత్యున్నత పురస్కారం

**- డైరెక్ట్ సెల్లింగ్ ఇండస్ట్రీలో కృషికి ఇథెరియో గ్లోబల్ యూనివర్సిటీ డాక్టరేట్**



(విశాఖపట్నం – ప్రభాత వార్త): వేలాది కుటుంబాలు ఆరోగ్యంగా జీవించేందుకు కృషి చేస్తున్న సోమంచి జగన్నాథ శాస్త్రికి మరో అత్యున్నత పురస్కారం లభించింది. 53వేల కుటుంబాల్లో ఆర్థికంగా వెలుగులు నింపిన శాస్త్రికి డాక్టరేట్ లభించింది. 22ఏళ్లకు పైగా డైరెక్ట్ సెల్లింగ్ ఇండస్ట్రీలో విశేష కృషి జరిపినందుకు ఆయనకు అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన ఇథెరియో గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. డైరెక్ట్ సెల్లింగ్ లీడర్ షిప్ అండ్ బిజినెస్ డెవలెప్ మెంట్ పేరిట ప్రముఖ సైంటిస్ట్ డాక్టర్ రోషన్ పాలెవర్ (ఎంతోమంది శాస్త్రవేత్తలకు స్ఫూర్తిగా నిలిచిన) చేతుల మీదుగా శాస్త్రికి డాక్టరేట్ అందజేశారు. శనివారం ముంబయిలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో జగన్నాథ శాస్త్రి చేసిన కృషిని కొనియాడి, అనంతరం ఆ అత్యున్నత పురస్కారం అందజేశారు. ది ఇండియన్ ఎమినెన్సు అవార్డ్స్ పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 200మంది ప్రముఖులు హాజరయ్యారు. ఇదిలా ఉంటే జగన్నాథ శాస్త్రి గత రెండేళ్లుగా డైరెక్ట్ సెల్లింగ్ ఇండస్ట్రీలో వరుస అవార్డులు అందుకున్న సంగతి తెల్సిందే.



## జనసేన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కు

**పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు అందజేత**

**గొలుగొండ ,జూలై 21, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జన సైనికుని కుటుంబానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ఆదివారం పార్టీ తరపున రూ.5 లక్షల బీమా చెక్కును అందజేశారు. నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం లింగంపేటకి చెందిన అల్లు సత్యనారాయణ గత ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం జరిగింది. ఈయన జనసేన సభ్యత్వ చేయించుకున్నారు. దీంతో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఈ విషయాన్ని పార్టీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు ఆదివారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో సత్యనారాయణ సతీమణి అల్లు రాజ్యలక్ష్మికి ఈ చెక్కును అందజేయడం జరిగింది. జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్బాబు, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నేతలు రేగుబల్ల శివ పాల్గొన్నారు.

## ఏఎల్ పురం బస్టాండ్ గోతులు పూడ్చివేత

**గొలుగొండ, జూలై 21, ప్రభాతవార్త :**



మండలంలో మేజర్ పంచాయతీ ఎ ఎల్ పురం లో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పడిన గోతులను సర్పంచ్ లూచుల సుజాత ఆధ్వర్యంలో పూడ్చించారు. బస్టాండ్లో ఏర్పడిన గోతులతో ప్రయాణికులు ఇబ్బందులకు గురైయ్యేవారు. చిన్నపాటి వర్షం పడిన స్టాండ్ మొత్తం జలమయంగా మారేది. ఈ అవస్థపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా. పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు పట్టించకోక పోవడంతో సర్పంచ్ చొరవ తీసుకొని గోతులను కప్పించారు. తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు గోతులు పూర్తిగా చెరువులు తలపించి ఉండడంతా ఎట్టకేలకు ఆదివారం వాటిని కప్పించారు. దీంతో ప్రయాణికులకు ఉపశమనం లభించింది పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## కోతకు గురవుతున్న భీమిలి నోవాటెల్ బీచ్ ప్రాంతం

**భీమునిపట్నం, జూలై 21,ప్రభాత వార్త:**

భీమిలి నోహొటల్ ప్రాంతంలో ఉన్న బీచ్ తీర ప్రాంతం రోడ్డు కొద్ది కాలంగా కోతకి గురి అవుతూ నో హొటల్ వైపు సమీపిస్తూ రాళ్లు కనబడటం వల్ల ఆ సమీపంలో ఉన్న రోడ్డు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని జాలరి పేట చుట్టుపక్కల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి భీమిలి తీర ప్రాంతం కోతకి గురికాకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా చుట్టుప్రక్కల పరిసర ప్రజలు కోరుకుంటున్నారు.

## గిరిప్రదక్షిణలో ఉక్కు ఉద్యోగి మోడేకుర్తి సేవలకు ప్రశంసలు

**గాజువాక,జులై 21,ప్రభాతవార్త :**



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఎమ్ ఎమ్ ఎస్ ఎమ్ విభాగం ఈ సి ఆర్– 3 సెక్షన్ లో జనరల్ ఫోర్ మెన్ గా పనిచేస్తున్న రచయిత,రేడియో,టివి ఆర్టిస్ట్ మోడేకుర్తి వీర వెంకట సత్యనారాయణ గత నాలుగు సంవత్సరా లుగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో నిర్వహించే చందనోత్సవం, గిరిప్రదక్షిణ,వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో అనౌన్సర్ గా తన సేవలు అందిస్తూ వుంటారు. అదేవిధంగా ఈ నెల 20 వతేదీ శనివారం నాడు జరిగిన గిరిప్రదక్షిణ సందర్భంగా కొండక్రింద తొలిపావంచా వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉదయం నుంచి రాత్రి వరకూ గిరిప్రదక్షిణ చేసే భక్తులకు మైక్ ద్వారా జాగ్రత్తలు,సూచనలు,తప్పిపోయిన వారి వివరాలు చెబుతూ తన సేవలు అందించారు.

## ఆగిన సచివాలయ బిల్డింగ్‌ను వెంటనే పూర్తి చేయాలి




**ముంచంగిపుట్టు, జూలై 21, ప్రభాతవార్త:**

బంగారు మెట్ట సచివాలయం బిల్డింగ్ వర్షాలు కారణంగా బిల్డింగ్ పై పెచ్చులు ఊడిపోయి కారిపోవ డంతో సచివాలయం సిబ్బందికి, ప్రజలు ఏ సమయంలో ఏమైపోతుందో అని బిక్కుబిక్కుమంటూ భయాందోళనకు గురవుతున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కె నర్సయ్య మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వం సచివాలయం బిల్డింగ్ నిర్మాణం మొదలు పెట్టి పూర్తికాకుండానే మధ్యలో ఆపేసింది, నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అయిన నిర్మాణం ఆగిపోయిన బిల్డింగ్ ను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు,లేనియెడల ప్రజలతో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కె. శ్రీను కె బలన్న కె ధర్మరాజు కె విగ్నేశ్వరవు జె బాలరాజు వి చందు దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

## యం.ఎల్ ఏ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన...

**ఎటపాక, జూలై 21 ,ప్రభాత వార్త:**



వరద ప్రభావిత ప్రాంతాల అయిన చింతూరు, వి ఆర్ పురం, కూనవరం ,ఎటపాక మండలాలలో రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మటం విజయభాస్కర్ పర్యటించినారు. పర్యటన అనంతరం ఎటపాక మండల వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు గృహమునందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించి గోదావరి వరద వలన ముంపు గురవుతున్న గ్రామాలలో సకల సౌకర్యాలు కల్పించాలని ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తానని సీనియర్ నాయకులతో మిరియాల శిరీష దేవి అన్నారు. జిల్లా నాయకులు కిలారి వెంకన్న సీనియర్ నాయకులు పాటి చలపతిరావు మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు, జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్ మాజీ ఎంపీటీసీ నిడదవోలు సూర్యనారాయణ సీనియర్ నాయకులు బొల్లా. పుల్లయ్య, ఐ టి డి పి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ మానికల వీరస్వామి, దుద్దుకూరు రాము, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి

**నక్కపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని నక్కపల్లితో పాటు చిన్న దొడ్డి గళ్ళు గ్రామాల్లో గురు పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఆదివారం భక్తులు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

## వైభవంగా గురు పౌర్ణమి పూజలు

**గాజువాక,జులై 21,ప్రభాతవార్త :**



శ్రీహరిపురం పవనపుత్రానగర్ 60వ వార్డు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం శ్రీ శిరిడి సాయిబాబా ప్రత్యేక పూజలు జరిగాయి. ముఖ్యఅతిథిగా విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు తనయుడు పెతకం శెట్టి మౌర్య సింహ హాజరయ్యారు. మౌర్య మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలు చేపట్టడం ఎంతో మంచిది అన్నారు. శిరిడి సాయిబాబా విగ్రహ దాతలు వియ్యపు పెద్ద సన్యాసిరావు, వియ్యపు అప్పారావు, వియ్యపు సన్యాసిరావులు వారి ఆర్థిక సహాయంతో పూజకు కావలసిన వస్తువులను ఏర్పాటు చేసి పురోహితులతో శాస్త్ర యుక్తంగా పూజలు చేయించారు. అనంతరం అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ముఖ్య సలహాదారు వియ్యపు సన్యాసిరావు మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వినాయక చవితి కృష్ణాష్టమి దుర్గాష్టమి గురు పౌర్ణమి పండుగలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయని అన్నారు. యువతీ యువకులు చదువు ఆటలతోపాటు దైవ కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమే అన్నారు. పవనపుత్రానగర్,జవహర్ నగర్, శ్రీహరిపురం,ఇందిరా కాలనీ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పల్లా గోపాల్, వారాది ఎరుకప్ప, రాజశేఖర్ ,శ్రీను,అప్పల నరసయ్య, కనకరాజు,వియ్యపు వినయ్ కుమార్, శంకర్ బాలాజీ, నక్క రవి,ప్రసాద్ ,చెల్లి బోయిన అప్పారావు,బాబాయ్ శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ సైకాలజీ, న్యూట్రిషన్ స్ట్రెంత్ కండీషన్ వర్క్ షాప్‌కు శాప్ కోచ్ అబ్బు

**నర్సీపట్నం, జూలై 21,ప్రభాతవార్త:**



పంజాబ్, పాటియాలా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో జరుగుతున్న స్పోర్ట్స్ సైకాలజీ, న్యూట్రిషన్ స్ట్రెంత్ కండిషన్ వర్క్ షాప్నకు శాప్ కోచ్ అబ్బు ఎంపికయ్యారు. ఈ నెల 22 నుండి 6 రోజుల పాటు పాల్గొననున్నారు. అందులో ఫారిన్ కోచ్ లు ఒలింపిక్ స్థాయి కోచ్ లు అందరూ పాల్గొంటారు. దీనిలో క్రీడాకారుని ఆటలో ఎలా మానసికంగా బలంగా ఉండాలి. మెంటల్లి ఫిసికల్లి ఏవిధమైన శిక్షణ అవసరం, న్యూట్రిషన్ ఏవిధంగా తీసుకోవాలి శిక్షణా పద్ధతులు డిబేట్ డిస్కషన్స్ ఉంటాయి. ఇవి ప్రొఫెషనల్ నెట్వర్క్ ని పెంచుకోవడానికి, కొత్త అవకాశాలను అన్వేషించడానికి సహాయపడుతుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి అర్హత సాధించి బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెలెక్ట్ చేసింది ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ లక్ష్మణ్ దేవ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరావు అభినందించారు. నింజాస్ అకాడెమీ సీనియర్ కోచ్ శేఖర్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఇటువంటి ఇంటర్నేషనల్ స్థాయి అడ్వాన్స్ శిక్షణ మన నర్సీపట్నంలో ఉండటం చాలా గర్వ కారణమని తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న మైనర్ అరెస్టు

**నర్సీపట్నం, జూలై 21, ప్రభాతవార్త :**

గంజాయిని అక్రమంగా తరలిస్తున్న గొలుగొండ గ్రామానికి చెందిన మైనర్ యువకుడుని అరెస్టు చేసినట్లు నర్సీపట్నం రూరల్ ఎస్సై భీమరాజు తెలిపారు. గొలుగొండ మండలం అదే గ్రామానికి చెందిన మైనర్ పదోతరగతి చదివి మానేశాడు. ఈ నేపథ్యంలో విశాఖ ఏజెన్సీ నుంచి 14 కేజీల గంజాయి కొనుగోలు చేసి తరలిస్తుండగా ధర్మసాగరం జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే శిరీషాదేవి పర్యటన

**బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచన**

**వి.ఆర్.పురం,జూలై 21, ప్రభాతవార్త:**



పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రాంతమైన వి.ఆర్.పురం మండలంలో ఆదివారం రంప చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి సుడిగాలి పర్యటన చేశారు. గోదావరి ఉప్పొంగి జలదిగ్బంధంలో ఉన్న వి.ఆర్. పురం చేరుకున్న ఆమె ముందుగా స్దానిక మండల ప్రజా పరిషత్ కార్యాయానికి చేరుకుని అధికారులతో సమావేశం అయ్యారు. వరద పరిస్థితి, వరద బాధితులకు అందిస్తున్న సహాయ, సహకారాల గురించి, అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు కిరోసిన్, బియ్యం, పప్పులు, కూరగాయలు, బరకాలు అందించాలని ఆదేశించారు. సమావేశంలో జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎం.పి.డి.ఒ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ఒడ్డిగూడెం వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే**

గోదావరి వరద చుట్టు ముట్టి, జలదిగ్బంధంలో ఉన్న ఒడ్డిగూడెం గ్రామాన్ని ఎమ్మెల్యే శిరీషదేవి సందర్శించారు. వరదలు తగ్గుముఖం పట్టే వరకు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కోరారు. వరద విపత్తును ఎదుర్కోవటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎవరు ఆందోళన చెందనవసరం లేదని,ఆమె ఒడ్డిగూడెం వాసులకు ధైర్యం చెప్పారు.

**వర్షంలో తడుస్తూనే అన్నవరం చప్టా పరిశీలన**

శిరీషదేవి జోరు వానలోనే తడుచుకుంటునే, అన్నవరం చప్టను పరిశీలించారు. చప్ట పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అన్నవరం వంతెన నిర్మాణాన్ని తెలుగుదేశం ప్రభుత్వం త్వరలోనే చేపడుతుందని అమే హామి ఇచ్చారు. వంతెన నిర్మాణ పనులు ప్రారంభం అయ్యే వరకు ఆ మార్గంలో రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ఆమె అధికారులకు స్పష్టం చేశారు. పర్యటనలో ఎమ్మెల్యే వెంట వివిధ శాఖల అధికారులు, స్దానిక ప్రజా ప్రతినిధులు,తెలుగుదేశం పార్టీ రంపచోడవరం నియోజక వర్గ నాయకులు మిరియాల మఠంభాస్కర్, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్, టిడిపి మండల అధ్యక్ష,కార్యాదర్శులు ఆచంట శ్రీనివాస్ రావు, బురకా కన్నారావు, ముత్యాల రామారావు, బీరకా సూర్య ప్రకాష్ రావు, బొర్రా నరసింహారావు, ముత్యాల చంద్రశేఖర్ రావు, గొంది చంద్రయ్య తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### వర్షాల నేపథ్యంలో ..

## పాఠశాలల సెలవు పొడిగింపు

**– జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్**

పాడేరు, జూలై 21,ప్రభాతవార్త: : జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా నేడు సోమవారం కూడా స్థానిక సెలవు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గత రెండు రోజులు 19, 20 తేదీలలో స్థానిక సెలవు ప్రకటించిన విషయం విధితమే. ప్రస్తుతము ఇంకా వర్షాలు తగ్గ ముఖం పట్టనందున రేపు సోమవారం కూడా సెలవు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. అయితే చింతూరు డివిజన్లో ముంపు మండలాలైన చింతూరు, ఎటపాక, వి.ఆర్ పురం, కూనవరం మొదలగు నాలుగు మండలాల్లో 23వ తేదీ మంగళవారం కూడా సెలవు ప్రకటించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి చింతూరు డివిజన్ మినహా మిగిలిన 18 మండలాల్లో సోమవారం సెలవుగా భావించి తమ పిల్లలను పాఠశాలలకు పంపవద్దని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా చింతూరు డివిజన్లోని నాలుగు మండలాలకు సోమవారం మంగళవారం సెలవు ప్రకటించినందున వారి పిల్లలను పాఠశాలకు పంపవద్దని కలెక్టర్ కోరారు.

## ప్రతిష్ఠాత్మకంగా కంచర్ల సినిమా షూటింగ్ పూర్తి

### అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే సినిమా ఇది : నిర్మాత కంచర్ల అచ్యుతరావు

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త



ఉపకార్ వారియబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు ఎస్ఎస్ఎల్ వి క్రియేషన్స్ పతాకంపై ఓకేసారి ఎనిమిది సినిమాల నిర్మాణం చేపట్టడం తెలిసిందే ఆయన కుమారుడు ఉపేంద్ర బాబు హీరోగా నటించిన తొలి చిత్రం ఉపేంద్ర గాడి అడ్డా తర్వాతి సాంగ్ విశాఖ తొట్ల కొండ బీచ్ లో షూటింగ్ జరుపుకోవడం తెలిసిందే ఈ చిత్రం ఆఖరి షెడ్యూల్ షూటింగ్ అరకులో ముడగడ వ్యూపాయింట్ వద్ద పూర్తి చేశారు. ఈసందర్భంగా శనివారం ఏర్పాట్లు చేసిన మీడియా సమావేశంలో ప్రొడ్యూసర్ కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ తమ కుటుంబ ఇంటి పేరు కంచర్ల టైటిల్‌లో సినిమా ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నట్టు అన్నారు. వచ్చేనెలలో విడుదల చేస్తామని తెలిపారు. సినిమాల ద్వారా వచ్చే లాభాలతో తమ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. తమ ట్రస్ట్ ద్వారా సేవాకార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఎనిమిది సినిమాలు నిర్మిస్తున్నారు కంచర్ల తమ బ్యానర్‌లో మొదటి సినిమా అని గుర్తు చేశారు. కాని బడ్జెట్ పెంచి పెద్ద సినిమాగా మారడం వల్ల విడుదలలో ఆలస్యం అయ్యింది అన్నారు. హీరో ఉపేంద్ర హీరోయిన్ మీనాక్షి ప్రతి అద్భుతంగా నటించారు. ఆగస్టు 15 తరువాత సినిమా విడుదల చేస్తాం పాటలు ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తాయి ఆర్ఆర్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగా వచ్చాయి అన్నారు. డైరెక్టర్ యాదకుమార్ మాట్లాడుతూ తన గత చిత్రాల మాదిరగానే కంచర్ల సినిమాలో కూడా మంచి సందేశం వుంటుంది అన్నారు. సినిమాలో కంటెంట్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుంది అని పేర్కొన్నారు.కోడైరెక్టర్ త్రినాథ్ అసిస్టెంట్ డైరెక్టర్ వినోదరాని, ప్రొడక్షన్ మేనేజర్ శేఖర్, సూర్యప్రకాష్, పుష్పిమి, క్యాషియర్ నాగు పాల్గొన్నారు.

## చిన్న నగరాల్లో ఆకాష్ విద్యా సేవలు విస్తరణ

### అకాడమిక్ బిజినెస్ హెడ్ ధీరజ్ మిశ్రా వెల్లడి

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త



ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలలో ఆకాష్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ సేవలను విస్తరించనున్నట్లు సేవల్ అకాడమిక్ బిజినెస్ హెడ్ ధీరజ్ మిశ్రా తెలిపారు. గాజువాక లోని ప్రముఖ నివాస కేంద్రం సెలెక్ట్ లో ఆకాష్ విద్యాసంస్థల కార్పొరేట్ బ్రాంచిని ఆయన ప్రారంభించారు. నీట్, జేఈఈ ర్యాంకుల సాధనలో అగ్రగామి సంస్థగా పేరొందిన 11వ కేంద్రమని తెలిపారు. ప్రధాన నగరాల్లోన విశాఖ విజయవాడ, తిరుపతి ప్రాంతాలతో పాటు కాకినాడ రాజమండ్రి కడప వంటి నగరాలలో శాఖలు ఉన్నాయని గ్రామీణ విద్యార్థులకు ఆన్‌లైన్ మోడ్‌లో ఆకాష్ కోర్సులు అందిసూ ఉత్తమ ర్యాంకులు సాధించడంలో గుర్తింపు సంపాదించారు.ఉత్తమ ప్రమాణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీలో నిర్వహిస్తున్న పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే క్రమంలో కొత్త రికార్డులు నెలకొల్పుతుందని తెలిపారు. గాజువాక లో 8, 9, 10 తరగతులకు ఫౌండేషన్ కోర్సులు, ఇంటర్ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ కోర్సులుఇంటర్ పూర్తి చేసిన లాంగ్ టర్మ్ కోర్సులు , అందిస్తూ తాము ముందంజలో ఉన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ ఏ మూర్తి, బిజినెస్ మేనేజర్ దీపక్ మిశ్రా బ్రాంచ్ మేనేజర్ సురేష్ ఆండ్రా, బిజినెస్ హెడ్ నిశాంత్‌ర్యా, రాజేష్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మరికవలస గాయిత్రి మెడికల్ కాలేజ్ సందర్శించిన గంటా

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త



మరికవలస గాయత్రి మెడికల్ కాలేజీకి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి వైద్య ఆరోగ్యశాఖ డిపార్ట్మెంట్ తరఫున రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. విశాఖపట్నం జిల్లాలో ఎన్టీఈపీలో పనిచేస్తున్న క్షయ సిబ్బంది రెగ్యులర్ చేయమని గంటా శ్రీనివాసరావుని కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఉమ్మడి జిల్లాలో 30మంది సుమారుగా క్షయ సిబ్బంది వీళ్లలో ల్యాబ్ టెక్నీషియల్ ల్యాబ్ సూపర్వైజర్ టిబిహెచ్‌విస్ ఉన్నారు. వీళ్ళందరూ సుమారుగా 21సంవత్సరాల నుండి వైద్య ఆరోగ్య శాఖ క్షయ విభాగంలో పనిచేస్తున్నారు అలాగే ల్యాబ్ టెక్నీషియన్ 23394 జీఓని జీతం ఇస్తున్నారు. దీనిలో కూడా వ్యత్యాసము ఉన్నది అలాగే ఏటీ ఇవ్వాల్సిన 5శాతం పర్సెంట్ ఇంక్రిమెంట్ కూడా గత ఐదు సంవత్సరములు నుంచి ఇవ్వడం లేదు దీనివల్ల క్షయ విభాగంలో పనిచేస్తున్న ఒక్కొక్క ఉద్యోగి ఏటా 20వేల రూపాయలు సుమారుగా ఐదు సంవత్సరాలనికి ఒక లక్ష రూపాయల వరకు నష్టపోయారు ఇవన్నీ కలిపి భీమిలి శాసనసభ్యులైనా గంటా శ్రీనివాసరావు కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.దీనికి జిల్లా స్టైన్ నివారణ విభాగం ప్రెసిడెంట్ ఎంవిపి గోపీనాథ్ అలాగే జిల్లా యూనియన్ సెక్రటరీ వి వీరభద్రస్వామి సభ్యులు సురేష్ అరుణ్ కుమార్ హాజరయ్యారు.

## శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మాన్యుసూక్త హోమం

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త



స్థానిక మెయిన్‌రోడ్డు పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయంలో ఆదివారం మాన్యుసూక్త హోమం ఘనంగా నిర్వహించారు. ఆషాడ పౌర్ణమినాడు ఉదయం 9గంటలకు నిర్వహించారు. సదరు హోమం ప్రతినెల పౌర్ణమి తిదినాడు ఈ హోమం జరుగునని వివరించారు. ఈ హోమం ఫలితం నరదోషా, శత్రుదోషా బుణబాధ, గ్రహదోషా నివారణ కార్యసిద్ది కలుగును అని దేవాలయం కార్యనిర్వాహణాధికారి అల్లు జగన్నాధరావు తెలిపారు.

## 22 నుంచి ఇసుజు ఐ-కేర్ మాన్సూన్ క్యాంప్

ఆరిలోవ, జూలై 21, ప్రభాతవార్త

అత్యుత్తమ యాజమాన్య అనుభవాన్ని అందించడంలో తమ నిబద్ధతను కొనసాగిస్తూ, ఇసుజు మోటర్స్ ఇండియా, దేశవ్యాప్తంగా ఇప్పుడు 'ఇసుజు ఐ-కేర్ మాన్సూన్ క్యాంప్'ను తమ ఇసుజు డి-మాక్స్ పికప్‌లు, ఎస్‌యూవీల శ్రేణి యజమానులందరికీ ఉత్తేజకరమైన ప్రయోజనాలు అందించటంతో పాటుగా నివారణ నిర్వహణ తనిఖీలను అందిస్తుంది. 'ఇసుజు ఐ-కేర్ మాన్సూన్ క్యాంప్'ను అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్‌లెట్‌లలో ఈ నెల 22-28 రెండు రోజులు కలుపుకొని నిర్వహించనున్నారు. ఈ కాలంలో కస్టమర్లు తమ వాహనాలకు ప్రత్యేక ఆఫర్లు అండ్ ప్రయోజనాలను కూడా పొంద వచ్చు. ఇండియాలో ఉన్న అన్ని ఇసుజు అధీకృత సేవా సౌకర్యాలలో ఈ మాన్సూన్ క్యాంప్ నిర్వహించబడుతుంది.

## విద్యుత్ సబ్‌స్టేషన్, పశువైద్యశాల భవనం ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కి వినతి

అగనంపూడి, జూలై 21, ప్రభాతవార్త



గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని ఏపిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ టీడీపీ నాయకులు కలిసి అగనంపూడి పునరావాస కాలనీలో 20 గ్రామాలు సుమారు 35వేల జనాభా కలిగి ఉన్నారని ఇప్పటి తరహా విద్యుత్ అంతరాయం కలుగుతుందనిలో వోల్టేజ్ వల్ల టీవీలు ఫ్రిజ్ విద్యుత్ సామగ్రి కాలిపోవడం జరుగుతుంది కావున ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆగనంపూడి ఆర్‌డీసీఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయాలని ఆగనంపూడి పునరావాస కాలనీలో పశువైద్యంజీవీఎంసీ వార్డులకు అనుసంధానంగా పనిచేస్తున్నందు కావున వార్డు పాడి రైతులు పశువుల ఉసుపత్రి స్సిబ్బంది సంక్షేమం కొరకు స్థలంలో పక్కా బిల్డింగ్ నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 85వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు బందారు చందు రమేష్, బూత్ నెంబర్ 19వ టీడీపి ఇన్‌ఛార్జ్ వద్దాది శ్రీనివాసరావు జనసేన పార్టీ 85వ వార్డు వీర మహిళలు పాల్గొన్నారు.

## పొందూరు ఖాదీపై వీడియో పోటీలు

### వీడియోల సమర్పణ ఆగస్టు 1వ తేదీ ఆఖరు ఏపీ చేనేత, జౌళి శాఖ కమిషనర్ కె శ్రీకాంత్‌ప్రభాకర్

మధువాడ, జూలై 21, ప్రభాతవార్త

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆగస్టు 7న పొందూరు ఖాదీపై వీడియో పోటీలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ కె శ్రీకాంత్ ప్రభాకర్ శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. స్వాతంత్య్ర ఉద్యమ సమయంలో ప్రజల్లో చైతన్యం రగిలించడమే కాక స్వదేశీ వస్త్ర ఉద్యమంలో కూడా చేనేత సమయంలో ప్రజల్లో చైతన్యం రగిలించడమే కాక స్వదేశీ వస్త్ర ఉద్యమంలో కూడా చేనేత వస్త్ర ఉత్పత్తి కీలక పాత్ర పోషించిందన్నారు. మహాత్మా గాంధీని ఎంతగానో ప్రభావితం చేసిన పొందూరు ఖాదీ వస్త్రాలు శ్రీకాకుళంకు 25కి.మీ దూరంలోని పొందూరు గ్రామంలో తయారు కాబడినవేకే ప్రసిద్ది పొందుతున్నాయన్నారు. అందులో భాగంగా భారతీయ వారసత్వ చరిత్రలో చేనేత మొక్క ప్రాధాన్యతను గుర్తింపుగా 2015 నుంచి ప్రతి ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. పొందూరు ఖాదీపై వీడియో పోటీలు నిర్వహిస్తోందన్నారు. ఈ పోటీలో పాల్గొనదలచినవారు పొందూరు ఖాదీ వస్త్ర తయారీలోని అన్ని దశలు పొందుపరుస్తూ చక్కటి వీడియోను రూపొందించాలన్నారు. ఉత్తమ వీడియోను నగదు పారితోషకం ప్రశంసాపత్రం అందించి ఘనంగా సత్కరించడం జరుగుతుందని తెలిపారు. ఉత్సాహం తగిన వారు ఇతర వివరాలకు పి శ్రీనివాస్‌రెడ్డి సహాయ సంచాలకులు ఫోన్ నెం 9492344466 కమిషనర్ కార్యాలయం చేనేత జౌళిశాఖ 4వ అంతస్తు ఎపిహెచ్ఎస్ కార్పొరేట్ బిల్డింగ్ మంగళగిరి గుంటూరు జిల్లా వారిని 2024 జూలై 26తేదీ లోగా సంప్రదించి తమ వీడియోలను ఆగస్టు 1వ తేదీలోగా సమర్పించాలని రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ కె శ్రీకాంత్ ప్రభాకర్ అన్నారు.



## వర్షాలతో పొంగి ప్రవహిస్తున్న వాగులు

### రెండు గిరిజన గ్రామాలకు రాకపోకల అంతరాయం

రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త

ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలుతో రహదారి మధ్య ప్రాంతాల్లో వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వంచంగి పంచాయతీ జి.కొత్తపల్లి గ్రామానికి వెళ్ళడానికి రహదారి మధ్యలో వంతెన లేక వాగు పొంగటంతో ప్రవాహం తగ్గే వరకూ అత్యవసరమైనా ఆగ్రామ గిరిజనులు బయటకు రాలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఈగ్రామంలో 60 గృహాల్లో 73 కుటుంబాలకు చెందిన 250 మంది గిరిజనులు నివసిస్తున్నారు. వంతెన, రహదారి కావాలని గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు. చికిలింత పంచాయతీ చికిలింత గ్రామం నుండి పెదగర్రంగి గ్రామానికి వెళ్ళే రహదారి మధ్యలో సప్టా ఉంది. ప్రతీ ఏడాది వర్షాలకు వాగు పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయని గిరిజనులు వాపోతున్నారు. ఈప్రాంతంలో వంతెన ఏర్పాటు చేయించి రహదారిని గిరిజనులు కోరుతున్నారు. ఈగ్రామంలో 58 గిరిజన కుటుంబాలకు చెందిన 210 మంది గిరిజనులు నివశిస్తున్నారు. జి.కొత్తపల్లి, పెదగర్రంగి గ్రామాలకు రహదారి, వంతెన సమస్యలను తీర్చాలని గిరిజనులు కోరుతున్నారు. ఎ.వణకరాయి గ్రామం నుండి జెడ్డంగి వచ్చే రహదారి మధ్యలో పాలకాల్వ పొంగి ప్రవహించడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. పెదగర్రంగి, జి.కొత్తపల్లి, పాలకాల్వ, మడేరువాగు ప్రాంతాల్లో పోలీసులతో నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని జెడ్డంగి ఎస్.ఐ టి.రఘునాధరావు తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్‌లు రాజ్‌కుమార్, సుబ్బారావు, కానిస్టేబుల్ దుర్గారావు పాల్గొన్నారు.

## పక్కనే ఉన్నా పరాయివాళ్లుగా..అందరూ ఉన్నా అనాధలుగా..!

### 'ఏజన్సీలో విలీనం'పై సరుగుడు, సుందరకోట,కెవిశరభవరం గిరిజనుల ఆవేదన

కొయ్యూరు, జూలై21, ప్రభాతవార్త



తమ సామాజిక పరిస్థితి 'ప్రక్కనేఉన్నా సరే పరాయివారు గానూ, అందరూఉన్నా అనాధలుగానూ జీవించినట్టుందని' అల్లూరిసీతారామరాజుజిల్లా ఏజన్సీలో విలీనం కోరుకుంటున్న అనకాపల్లిజిల్లా, నాతవరం మండలం, సరుగుడు, సుందరకోట, కెవిశరభవరం పంచాయితీల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మైదానప్రాంతమైన నాతవరం మండలంలోగల ఈ మూడుపంచాయితీలు గతంలో కొయ్యూరుమండలంలోనే ఉండేవి. అటుపై భౌగోళికత కోణంలో వీటిని నాతవరం మండలంలో విలీనంచేసారు. సరుగుడు పంచాయితీలో8గ్రామాలు, సుందరకోట పంచాయితీపరిధిలో 8గ్రామాలు, కెవిశరభవరం పంచాయితీపరిధిలో 3గ్రామాలుగల ఈ పంచాయితీల్లో నూటికినూరుశాతం గిరిజనులే ఉన్నారు. అయితే ఈ పంచాయితీలు మైదానప్రాంతంలో ఉండటంతో షెడ్యూలు ఏరియాయైన ఏజన్సీకి ప్రభుత్వంనుండి అందే వివిధ రాయితీలు కోల్పోతున్నామని ఈ పంచాయితీల గిరిజనులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి తమ మూడుపంచాయితీలను షెడ్యూలుప్రాంతంలో విలీనం చేయాలని ఈ పంచాయితీల గిరిజనులు కోరుతున్నారు.

## పాడేరు శ్రీ షిర్డీసాయి ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి

పాడేరు, జూలై21, ప్రభాతవార్త



గురుపౌర్ణమి సందర్భంగా పాడేరు పట్టణం సుండ్రుపుట్టు శ్రీ సాయిబాబా ఆలయంలో షిర్డీసాయినాధుడును దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ఆదివారం ఉదయం నుంచి షిర్డిసాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించారు. అలాగే గురుపౌర్ణమి సందర్భంగా ఆలయ నిర్వాహకులు భారీ అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారి అన్న ప్రసాదాలన్ని స్వీకరించారు.

## అత్యంత వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

జగదాంబ, జూలై 21, ప్రభాతవార్త



శ్రీవివేకానంద కాలనీలోగల శ్రీసాయి శ్రీమేరుట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సాయి దర్బార్ ప్రాంగనంలో గురుపైర్ణమి వేడుకలను ఘనంగా నిరవహించారు. సన్నిధిలో వేంచేసిఉన్న శ్రీశిరిడిసాయిబాబాను వెండి మకరతోరణంతో సుందరంగా అలంకరించారు. బాబా వారి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకం జరిపారు. పాదుకపూజ అర్చనలు ప్రత్యేక పూజలు హారతులు నిర్వహించారు. చైర్మన్ ఎస్.ప్రసన్న, కార్యదర్శి పి.శ్రీనివాస సుబ్రహ్మణ్య శాస్త్రి, గ్రంధిరమా, రామరాజు, పద్మజ, రూపాదేవి,కవిత ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ పాల్గొన్నారు.

## దైవం ఇచ్చిన వరమే సంగీతం-భగవంతుని ప్రతిరూపమే గురువు

### సంగీత విద్వాంసులు పంతుల గోపాలరావు

జగదాంబ, జూలై 21, ప్రభాతవార్త



మనసును రంజింపచేసేది సంగీతమని, భగవంతుని ప్రతిరూపమే గురువు అని ప్రముఖ సంగీత విద్వాంసులు పంతుల గోపాలరావుఅన్నారు. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాంనగర్ రాఘవేంద్రస్వామి మఠం సమావేశ మందిరంలో ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి ఉచిత సంగీత శిక్షనాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పంతుల గోపాలరావు మాట్లాడుతూ సంగీత శిఖరంగా నిలిచిన ఐవిఎల్ శాస్త్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సంస్థ అధ్యక్షుడు అకొండి వెంకటరావు స్వయంగా పంతుల గోపాలరావుకు పాద పూజ నిర్వహించారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, కార్యదర్శి జగన్మోహనరావు, కోశాధికారి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిత భారతనాట్య అరంగేట్రం

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త



ప్రవాస ఆంధ్రులైన కె చంద్రశేఖర్ రాజు శశికళ దంపతుల కుమార్తె మహిత కొప్పెల్ల విశాఖ వుడా చిల్డ్రన్స్ ఏరినాలో తొలి సారిగా భరతనాట్యంపై అరంగేట్రం చేశారు. 9అంశాలపై చక్కని ప్రదర్శన ఇచ్చి ఆహుతుల మన్నలను పొందారు. ప్రతి అంశం ప్రత్యేకతను సంతరించుకోవటమే కాక కుమారి మహిత ప్రదర్శించిన భరతనాట్యం ప్రశంసల వర్షాన్ని కురిపించింది. గురువు విధూశీ రష్మి సుధీంద్ర పర్యవేక్షణలో భరతనాట్యం ప్రదర్శన జరిగింది. శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాలయ సన్యాసిరాజు, మంతెన నరసింమారాజు, తుని పట్టణ ప్రముఖులు ఎం సూర్యానారాయణ కె సత్య నారాయణ రాజు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ ఎంవివి సత్యనారాయణ శైలజ దంపతులు భరత నాట్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. గానం కె గురుప్రసాద్, వయోలిన్‌పై టి యశస్వి, వేణువుపై కెఎస్ సమృద్ధ్ మృదంగంపై విక్రమ్ భరద్వాజ్ సంగీత వాద్య సహకారం అందజేశారు. పై కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా రాజశేఖర్, వాగ్దేవి వైస్ ప్రిన్సిపల్ ఎంఎస్ఎల్ శైలజ వ్యవహరించారు.

## ప్రమాదంలో గాయపడిన గుర్తుతెలియని వ్యక్తి

ఆరిలోవ, జూలై 21, ప్రభాతవార్త



ఓల్డ్ డైయిరీ ఫారం వద్ద ఆటో ఎక్కిన ఓ వ్యక్తి ఎండాడ సిగ్నల్ పాయింట్‌లో దిగుతానని ఆటో డ్రైవరుకు చెప్పి సిగ్నల్ పాయింట్ రాకముందే ఆటో నుండి జారి పడిపోయాడు. దీంతో అతనికి స్వల్పగాయాలతో పాటు స్మృతి తప్పడంతో పోలీసులకు వాహానాదారులు, పాదచారులు సమాచారం అందజేశారు. ఘటన స్థలానికి చేరుకున్న ఆరిలోవ పోలీసులు అతన్ని అంబులెన్స్‌లో కెజిహెచ్ ఆసుపత్రికు తరలించారు. గాయపడిన అతని పూర్తి వివరాలు తెలియకపోవడంతో ఆటో డ్రైవరును అదుపులో తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఫోటో ఉన్న వ్యక్తిని ఎవరైన గుర్తుపెట్టినట్లేయితే ఆరిలోవ పోలీసులకు సంప్రదించాలని సీ.ఐ. గోవిందరావు కోరారు.

## గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం

### నీటమునిగిన రెండు జాతీయ రహదారులు -ఎగువ ప్రాంతాల్లో కుంభవృష్టి -లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు -జలదిగ్భంధంలో ముంపు మండలాలు

చింతూరు జూలై 21 ప్రభాతవార్త



గోదావరి, శబరి నదుల ఎగువ ప్రాంతాలైన ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, తెలంగాణాల్లో భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి గోదావరి,శబరి నదుల్లో భారీగా వరదనీరు వచ్చి చేరటంతో రెండు నదులు ఉగ్రరూపం దాల్చాయి. భద్రాచలం వద్ద ఆదివారం రాత్రి 7.30గం॥ప్రాంతంలో 43 అడుగులు దాటటంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారిచేశారు.చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 40 అడుగులు దాటి ప్రమాదకర స్ధాయిలో ప్రవహిస్తుంది.లోతట్టు ప్రాంతాలతో పాటు ముంపు మండలాలు జలదిగ్బందంలో చిక్కుకున్నాయి.రహదారులన్ని నీటమునిగి రావాణా సౌకర్యం లేకుండా పోయింది.వాహనాలు తిరగాల్సిన రహదారులపై పడవలు తిరుగుతున్నాయి. మరో రెండు రోజులపాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతవరణా శాఖ హెచ్చరికలు జారీ చేసింది.ఛత్తీస్‌ఘడ్‌లోని జగ్దల్‌పూర్ వద్ద ఇంద్రవతి నది ప్రమాదకరస్ధాయిని దాటి ప్రవహిస్తుంది.. ఛత్తీస్‌ఘడ్ నుంచి తెలంగాణాలోని హైద్రాబాదును కలిపే అన్ని రహదారులు వరదల్లో మునిగిపోయాయి.ఛత్తీస్‌ఘడ్ నుండి ఎపి,తెలుంగాణాలను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.30 సైతం ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా జిల్లాలో, ఎపిలోని ఎయస్ఆర్ జిల్లాలో వరదనీటిలో మునిగిపోయింది.వందలాది వాహనాలు రహదారి సౌకర్యం లేకపోవటంతో ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి.ఎపి ,ఒరిస్సాలను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్. 326 దాదాపు రెండు కిలోమీటర్లు మునిగిపోయింది.ఇప్పటికే ఒకచోట రోడ్డు కొట్టుకొని పోయింది.చింతూరు, కూనవరం, వి.ఆర్. పురం, ఎటపాక మండలాల్లో వందలాది గ్రామాలకు వరద ముంపు పొంచి ఉంది.ఇప్పటికే లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు.ఒకవైపు వానలు దంచికొడుతున్నా బ్రతుకుజీవుడా అంటు ప్రజలు వారి వారి సామాన్లను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.శబరి నది ఉగ్రరూపంతో పాటు అత్యంత వేగంగా ప్రవహిస్తుంది.శబరినది ఎగువ ఉన్న డొంకరాయి,సీలేరు డ్యాంపులు పూర్తి స్ధాయి నీటి మట్టానికి దగ్గరలో ఉన్నా మరో రెండు రోజుల వరకు దిగువకు నీటిని విడుదల చేసే పరిస్దితి లేదని అధికారుల తెలిపారు.అయినా ముంపు ప్రాంతాల ప్రజలు మాత్రం కంటిమీద కునుకులేకుండా తమ తమ జాగ్రత్తలో తమ పనులు చేసుకుంటున్నారు.అధికారులు సైతం ముందస్తు జాగ్రత్త చర్యలు శ్రీకారం చుట్టారు.ఇది గోదావరి,శబరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న తాజా పరిస్దితి.




ఈస్ట్ పాయింట్ కాలనీలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాకి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త




ఈస్ట్ పాయింట్ కాలనీలో వేంచేసిన శ్రీ షిర్డి సాయబాబు ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ బాబా వారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈనేపథ్యంలో పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ (ప్రభాతవార్త-విశాఖపట్నం)

## రెల్లిఎస్సీ కులాల సంక్షేమ సంఘం ఏపి రాష్ట్ర అధ్యక్షుడిగా యర్రంశెట్టి శ్రీనివాసరావు

జగదాంబ, జూలై 21, ప్రభాతవార్త



జాతీయ రెల్లి ఎస్సీగ్రూప్ కులాల సంక్షేమ సంఘం ఎపి రాష్ట్ర అధ్యక్షులుగా యర్రంశెట్టిశ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ విశాఖ అల్లూరి సీతా రామరాజు విజ్ఞానకేంద్రంలో విశాఖ ముఖ్య రెల్లినాయకుల ఆధ్వర్యంలో సంఘం జాతీయ అధ్యక్షుడు భూపతి అప్పారావు సారథ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రెల్లి నాయకులు మాట్లాడుతూ ఎర్రంశెట్టి శ్రీనివాసరావు రెల్లికులంలో గత 17సం.గా వివిధ పదవులు నిర్వహించి రెల్లిజాతి కోసం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో రెల్లిలకు చైతన్య పరుస్తువివిధ సమావేశాలు ఏర్పాటుచేసి, అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు.జాతీయ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ అక్టోబర్ నెలలో రెల్లిఆ జాతీయ మహాసభ ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిలను కలిసి రెల్లిహక్కులు, పర్సంటేజ్ గురించి వినతులు సమర్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో రైతు అప్పారావు, కస్తూరి వెంకట్రావు, మాడుగుల సత్యనారాయణ, బంగారుకుమార్, చెన్నా శ్రీనివాసరావు, ఆకుల వెంకట్రావు, వీర్రాజు, నీలాపు వెంకట్రావు, ఎన్.శంకర్, ధనాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రరూపం దాల్చిన గోదావరి, శబరి నదులు

### పునరావాసాలకు తరలివెళ్తున్న బాధితులు -నీట మునిగిన రహదారులు.. స్తంభించిన రాకపోకలు -గ్రామానికి గ్రామానికి మధ్య నిలిచిన రాకపోకలు -నిలిచిపోయిన ఆర్టీసీ బస్సుల రాకపోకలు

కూనవరం, జూలై 21, (ప్రభాతవార్త)



గోదావరి, శబరి నదులు ఉదృత స్థాయిలో ప్రవహిస్తూ ఉగ్రరూపం దాల్చాయి. అల్లూరి జిల్లా విలీన మండ లాల్లో పెరుగుతున్న గోదావరి వరద ఉదృతి, గత 5 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు భీతిల్లుతున్నారు. కూనవరంలో గోదావరి వరద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుంది. ఒకవైపు గోదావరి ఉదృతి, వేరొక వైపు శబరి రెండు నదులు ఉగ్రరూపం దాల్చాయి. క్రమక్రమంగా నదుల నీటిమట్టం పెరగడంతో గ్రామానికి గ్రామానికి మధ్య రాకపోకలు స్తంభించాయి. దీంతో ఆర్టీసీ బస్‌లు రాకపోకలను నిలిపివేశారు. పెరుగుతున్న నదుల ఉదృతితో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. స్థానిక ఉదయ భాస్కర్ కాలనీ వాసులను పునరావాస కేంద్రానికి తరలిస్తున్నట్లు తహసీల్దార్ మురళీకృష్ణ తెలిపారు. పునరావాసంలో 150 మందిని తరలించినట్లు వివరించారు. ఎగువ ప్రాంతమైన భద్రాచలంలో గోదావరి నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులు దాటి ప్రవహిస్తుంది. రాత్రికి ఇంకా పెరిగే అవకాశాలున్నట్లు అక్కడ అధికారులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల్లో ఇంకా వర్షాలు తగ్గుముఖం పట్టలేదని తెలుస్తుంది. వరదలు, వర్షాల కారణంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. హాస్టళ్లలోని విద్యార్థులను వారి వారి గృహాలకు పంపించడం జరిగింది. తెలంగాణాలోని గోదావరి పరివాహక ప్రాంతంలో ఇంకా విస్తారంగా వర్షాలు పడుతున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇంకా వరద పెరిగే అవకాశాలున్నట్లు సమాచారం.



### వరద ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే శిరీషాదేవి..

వరద ప్రాంతాలను రంపచోడవరం శాసనసభ్యులు శిరీషాదేవి సందర్శించారు. మండలంలోని శబరి కొత్తగూడెం, పంద్రాజుపల్లి, చిన్నార్కూర్, టేకుబాక గ్రామాలను సందర్శించారు. వరద బాధితుల కుటుంబాలతో మాట్లాడి సహాయక చర్యలు చేపట్టాలని, బాధితులకు నిత్యవసర వస్తువులు అందజేయాలని అధికారులను ఆదేశించారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

అగనంపూడి, జూలై 21, ప్రభాతవార్త



ఆగనంపూడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం కాగడ హారతి, అనంతరం ఏడు గంటలకు బాబా పంచామృత అభిషేకం బక్తులకు పూజలు దర్శనం జరిగాయి. తదుపరి అన్నాభిషేకం కార్యక్రమం అధ్యక్షుడు కొయ్యి వెంకటరమణారెడ్డి కమిటీ సభ్యులు సారధ్యంలో జరగగా హైదరాబాదు నుంచి విశిష్ట అతిదిగా నిడల కాఫ్ నేషనల్ వైస్ చైర్మన్ వి వినోద్‌కుమార్ గౌడ్ బాబా ను దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో విశిష్ట అతిధులుగా చార్టెడ్ అకౌంటెంట్ డి.మదుసూధనరావు, దాడి రత్నాకర్, మంత్రి రాజశేఖర్, వీసం నాగేశ్వరరావు, కార్పొరేటర్లు ప్రీనివాసరావు, నీలాబాబు, స్ధానిక నాయకులు నారాయనరావు, మొటూరి వెంకటరమణ, చిర రాజు, జి అప్పారావు, అనేక మంది ప్రముఖులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మాచర్ల హనుమంతరావు వెంకట హరిప్రియ దంపతులు ఇల్లవరం బాపట్ల జిల్లా ప్రాంతవాసులు వెండి కిరీటం బాబాకి బహుకరించారు.


వార్త

## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

మాడుగుల, చోడవరం, జి.మాడుగుల, పెదబయలు, హుకుంపేట, చింతపల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 22-07-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ నెంబర్. 91774 30534




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త



# ఘనంగా గురుపౌర్ణమి






ఈస్ట్ బాబా ఆలయంలో
అంబరాలు అంటిన సంబరాలు
-ప్రత్యేక అంకరణలో భక్తులకు దర్శినం
ఇచ్చన బాబా -స్వామివారిని
దర్శించుకొనేందుకు బాలు తీరిన
భక్తులు -భక్తులకు అసౌకర్యాలు
కలగకుండా చర్యలు చేపట్టిన
ఆలయ వర్గాలు

9లో

# విశాఖలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు కృషి

**గాజువాకలో ఫార్మా ఉద్యోగులు, అనుబంద సంఘాల ఆత్మీయ సమావేశం -ఎక్స్‌ప్రెస్ వేలు నిర్మాణం చేస్తాం, కాలుష్య నియంత్రణకు కృషి -గాజువాక అభివృద్ధికే లక్ష్యంగా పని చేస్తామని ఎంపీ హామీ : విశాఖ ఎంపీ శ్రీభరత్**



9లో

# విశాఖలో వైకాపాకు ఎదురుదెబ్బ

**ఫలించని మాజీ మంత్రి బుజ్జగింపు -టీడీపీలో ఏడుగురు, జనసేనలో ఐదుగురు కార్పొరేటర్లు చేరిక -చక్రం తిప్పిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్ -జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావుకు మేయర్‌గా అవకాశం**



9లో

# టౌన్ హాల్ పరిసర ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన

**గంజాయి, డ్రగ్స్ మందుబాబులకు అడ్డాగా మారిన టౌన్‌హాల్, వాటర్ ట్యాంక్, క్లబ్ హౌస్ బిల్డింగ్ పరసరాలు -ప్రజల వినతి మేరకు ఆకస్మికంగా పర్యటించిన ఎమ్మెల్యే వంశీ**



9లో

## యుద్ధ ప్రాతిపదికన

# విద్యుత్ పునరుద్ధరణ చర్యలు



## ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృధ్వీతేజ్

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

వర్షాలు వరదలు ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్ సరఫరా వ్యవస్థను ముద్ధప్రాతిపదికన పునరుద్ధిరిస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృధ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇంధన శాఖ కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ త్వరితగతిన పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈచర్యల్లో భాగంగా అన్ని సెక్షన్ మిగతా 9లో



## సీపీ సూచనలు

# బేఖాతరు..

అటకెక్కిన ఫ్రెండ్లీ పోలీసింగ్
-వాహనదారులపై పోలీసుల ఫ్రస్ట్రేషన్
-ట్రాఫిక్ సమస్యలను వదిలి జరిమానాలపైనే దృష్టి
-ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది

9లో

## మానవత్వం చాటుకున్న

# రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



9లో

# జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

## జీవీఎంసీ అదనపు కమిషనర్ వై.శ్రీనివాస్

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

విశాఖ నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జూలై 22వ తేదీ సోమవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నాం 1గంట వరకు నిర్వహించబడునని జివిఎంసీ అదనపు కమిషనర్ వై శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున నగరంలో పారిశుధ్ర్యం పట్టణ ప్రణాళిక విభాగం మొక్కల విభాగం రెవిన్యూ యుసిడి ఇంజనీరింగ్ మొదలగు విభాగాలకు సంబంధించిన సమస్యలను నగర ప్రజలు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నాం 1గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్జీల ద్వారా సమస్యలను తెలియపరచుకోవచ్చునని నగర ప్రజలకు ఒకప్రకటన ద్వారా వారి తెలిపారు.



# కూటమి శ్రేణులతో ముఖ్య సమావేశం

**దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆద్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటి శ్రేణులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ, జనసేన పార్టీలో చేరిన వైసీపీ కార్పొరేటర్‌లకు స్వాగతం పలికారు. త్వరలో మరిన్ని చేరికలు వుంటాయని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు వుంటుందని అన్నారు. కార్యక్రమంలో మిగతా 9లో

# గిరి ప్రదక్షిణలో విద్యుత్ అంతరాయం

**ఏర్పాట్లపై భక్తులు పెదవి విరుపు -పోటెత్తిన భక్తులు సుమారు 8లక్షల వరకు**

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీ వరహాలక్ష్మి నరసింహాస్వామి గిరి ప్రదక్షిణలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం భక్తుల తాకిడి పెరగడంతో సింహాచలం పరిసర ప్రాంతాల్లో భక్తులు ఇబ్బంది గురయ్యారు. అడివి వరం నుంచి పాత అడవివరం ప్రాంతం వరకు సుమారు రెండు గంటలు విద్యుత్ అంతరాయం ఏర్పడింది దాంతో భక్తులు చీకటిలోనే ఇబ్బంది పడుతూ ప్రదదక్షిణ చేశారు.అదికారుల సమన్వయ లోపం లేక గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు అంతంత మాత్రమే ఉన్నాయని భక్తులు స్థానిక ఎమె మ్మెల్యే పై దేవస్థానం అధికారులపై పెదవి విరుపు చేపట్టారు. వర్షం ప్రభావం ఉన్నదని అధికారులు ముందుగా తెలిసిన కార్పొరేటర్లు ఏర్పాటు చేయకపోవడంపై భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దానికి తోడు అడవివరం రోడ్డుకు ఇరువైపులా ద్విచక్ర వాహనం లు నిలిపివేయడంతో పోలీసుల నిర్లక్ష్యం కనబడింది. కొంత సౌకర్యం ఏర్పడింది ఈ ఏడాది సుమారు ఎనిమిది లక్షల మంది భక్తులు నిరుప్రదక్షిణ చేసినట్లు అధికారులు భావిస్తున్నారు. దేవస్థానంలో చందన యాత్ర గిరిపౌర్ణమి వేడుకల్లో ప్రతి ఏడాది స్థానికంగా నివసిస్తున్న స్థానికులు ప్రత్యామ్నాయ రహదారి లేక ఇటు స్థానికులు అటు రహదారి వెంబడి వచ్చే వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దీనిపై స్థానిక నాయకులు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి ప్రత్యామ్నాయ రహదారిని ఏర్పాటు చేయాలని స్థానికులు వాపోతున్నారు.

# కూటమి పక్షాన నిలిచిన ప్రజలకు రుణపడి ఉంటాం

**ఎంపి శ్రీభరత్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్**



9లో

# ఉగ్రరూపం దాల్చిన గోదావరి, శబరి నదులు



6లో

## కోతకు గురి అవుతున్న

# భీమిలి నోవోటల్ బీచ్ ప్రాంతం



భీమునిపట్నం, జూలై 21, ప్రభాతవార్త

భీమిలి నోహోటల్ ప్రాంతంలో ఉన్న బీచ్ తీర ప్రాంతం రోడ్డు కొద్ది కాలంగా కోతకి గురి అవుతూ నోహోటల్ వైపు సమీపిస్తూ రాళ్లు కనబడటం వల్ల ఆ సమీపంలో ఉన్న రోడ్డు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని జాలరి పేట చుట్టుపక్కల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సంబందిత ప్రభుత్వ అధికారులు స్పందించి భీమిలి తీర ప్రాంతం కోతకి గురికాకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా చుట్టు ప్రక్కల పరిసర ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యుత్ వైర్లు తెగిపడి యువకుడు, గేదె మృతి



9లో

## సత్య కళాశాలలో గురుపూర్ణిమ

**మాధవధార, ప్రభాతవార్త 21:**



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల లో గురుపూర్ణిమ సందర్భంగా వ్యాస మహర్షికి విద్యార్థులు, అధ్యాపకులకు శుపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశిభూషణరావు మాట్లా డుతూ గురువులు, ఉపాధ్యాయులు, పెద్దలను గురుపూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమ నాడు పూజిస్తారన్నారు. కళాశాల తెలుగు అధ్యాపకులు వ్యాసమహర్షి పుట్టు పూర్వోత్తరాలు ఆయన గొప్పతనం గురించి వివరించి విద్యార్థులలో గురుబ్రహ్మ గురువిష్ణు శ్లోకాన్ని పఠింపజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి, ఎన్‌సిసి ఆఫీసర్ ఎం. ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి. సూరపు నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎలమంచిలిలో ఘనంగా గురుపౌర్ణమి



**ఎలమంచిలి, ప్రభాతవార్త 21:**

ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరాల్లో భక్తులు ఉదయం నుండే బాబాకి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భారీ ఎత్తున అన్న సమరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలమంచిలి పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ కోడలు వద్ద గల సాయిబాబా ఆలయంలో ఉలక్ పేటలో గల సాయిబాబా ఆలయంలో భారీ ఎత్తున అన్న సామ్రాధన నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని బాబా వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం సాయిబాబాను పల్లకీలో ఊరేగించారు.

## గురు పౌర్ణమి పురస్కరించుకొని గురువుకు సత్కారం

**ఎలమంచిలి, ప్రభాతవార్త:**



ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని రామ్ నగర్ లో ఆదివారం గురువులకు గురువు వ్యాసమహర్షి పుట్టినరోజు, గురు పౌర్ణమి సందర్భంగా టిడ్కో గ్రూప్ హౌస్‌లో కోలాటం బృందం వారు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో కోలాటం, చెట్టు భజన గురువైన తెనకాల సన్యాసిరావును టిట్కో గ్రూప్ హౌస్ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డేడ ప్రసాద్, హయ్ రాం లు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమరసత సేవ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర జోనల్ ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్ మాట్లాడుతూ వ్యాస మహర్షి పుట్టినరోజును వ్యాస పౌర్ణమి గాను, గురు పౌర్ణమి గాను జరుపుకుంటారని, ఈరోజు మనకి విద్య నేర్పిన గురువులను సత్కరించడం చాలా మంచి శుభ పరిమాణం అన్నారు. కార్యక్రమంలో గుర్రాల నగేష్ కోలాటం బృందం సభ్యులు గుర్రాల కనక లక్ష్మి, గుర్రాల భవాని, బిందు, సత్య, మీనా, తదితరులు పాల్గొన్నారు.

## గోకువాడ హెడ్ రెగ్యులేటర్ సందర్శించిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, ప్రభాతవార్త :**



యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం గోకువాడ హెడ్ రెగ్యులేటర్ సందర్శించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురుస్తూ ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి మండలంలో తాసి ల్దార్ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చు అని తెలిపారు. నాయకులు, గ్రామ ప్రజలు, జనసేన, టిడిపి, బిజెపి నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**ఆనందపురం, జూలై 21, ప్రభాతవార్త :**



మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయాల్లో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాయిపాలెం, ఆనందపురం, పందలపాక, వేమగొట్టిపాలెం, సిర్లపాలెం గ్రామాలలో ఉన్న ఆలయాలను పుష్పాలతో అలంకరించారు. స్వామివారికి విశేష ద్రవ్యాలతో ఆలయ అర్చకులు మహాభిషేకాలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.



## 23 నుంచి ఆధార్ క్యాంప్ నిర్వహణ

**గూడెంకొత్తవీధి, జూలై 21, ప్రభాతవార్త :**

మండలంలో పలు పంచాయితీలలో ఈనెల 23 నుండి 27 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. ఆధార్లో మార్పులు చేర్పులు జిల్లా మార్పిడిలు 10 సంవత్సరాల పిల్లలకు ఆధార్ అప్డేట్ చేస్తారని ఆయన తెలిపారు.


## నేలకూలిన భారీ పనస చెట్టు



**ముంచంగిపుట్టు, జూలై 21, ప్రభాత వార్త:**

గడిచిన వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు ఈదురుగాలులు వీస్తుండడంతో మండల కేంద్రం నుండి కుమడ వెళ్లే మార్గంలో కర్రి ముక్కిపుట్టు పంచాయితీ కేంద్రంలో గల పి ఆర్ రోడ్డుపై ఆదివారం మధ్యాహ్నం భారీ పనస చెట్టు నేలకూలింది. దీంతో సుమారు మూడు గంటల పాటు కరిముఖి పుట్టు, బాబు సాల, బూసిపుట్టు,కుమడ, రోడ్డుకోట పంచాయతీలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ భర్త వైఎస్ఆర్సిపి నాయకులు అర్జున్, సచివాలయ కన్వీనర్ రాంప్రసాద్ లు స్థానిక పంచాయతీ కార్యదర్శి చిన్నన్న, వీఆర్వో పద్మారావుకు సమాచారం అందించడంతో స్పందించిన వారు వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులు, ఉపాధ్యాయులు స్థానిక ప్రజల సహకారంతో మూడు గంటల పాటు శ్రమించి రోడ్డుపై పడ్డ పనస చెట్టును తొలగించి మార్గం సుగుమంచేశారు. సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి, విఆర్ఓలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నీలకంఠం పాత్రో, చిరంజీవితోపాటు పలు గ్రామాలు గిరిజనులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతాలో నగదు మాయం



**పోలీసు శాఖ చొరవతో ఇప్పించాలని యువకుడి ఆవేదన**

**గూడెంకొత్తవీధి, జూలై 21 ప్రభాతవార్త :**

సైబర్ నేరగాళ్ల ఫోన్ కాల్ తో మొండిగెడ్డ పంచాయితీ తోటల గొంది గ్రామానికి చెందిన కందుల మనోహర్ నాథ్ అనే యువకుడి 9200 రూపాయల నగదు యూనియన్ బ్యాంకు ఖాతా నుండి మాయమైంది.ఫోన్ రావ డంతో మాట్లాడిన ఆ యువకుడికి చేదు అనుభవం ఎదురయింది కాల్ లో హిందీలో మాట్లాడిన అపరిచిత వ్యక్తుల కారణంగానే నగదు మాయమైందని యువకుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పోలీసు శాఖ చొరవతో తమకు న్యాయం చేయాలని పోలీసు శాఖకి కోరాడు. ఈ విషయంపై సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్ స్వీకరించరాదని, ఫోన్లో ఎటువంటి లింకులు వచ్చిన ఓపెన్ చేయొద్దని బ్యాంకు ఖాతాదారులకు సూచించారు. సైబర్ నేరగాళ్ల వలలో మోసపోవద్దని ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు.

## స్ట్రీట్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, ప్రభాతవార్త :**



ఎలమంచిలి నియోజకవర్గ అచ్చుతాపురం జంక్షన్‌లో ఏపీఐఐసీ నిధులతో అచ్యుతాపురం నాలుగు రోడ్ల ఆదివారం స్ట్రీట్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. కార్యక్ర మంలో ఏపీఐఐసీ ప్రతినిధులు తహసీల్దార్ సరోజిని, ఎంపీడీవో, వివిధశాఖల అధికారులు, బాబ్జీ చిన్నా రావు జనపరెడ్డి శ్రీనివాసరావు రాందాస్ జనసేన, బిజెపి , టిడిపి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## తోటాడలో గురుపూర్ణిమ వేడుకలు



**అనకాపల్లి, ప్రభాత వార్త :**

తోటాడ శ్రీ ఆదినారాయణస్వామి రాజయోగాశ్రమం ట్రస్టు ఆధ్వర్యంలో గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురుమూర్తుల చిత్రపటాలతో పాటు వ్యాస మహర్షి విగ్రహాన్ని ఒకే చోట ఉంచి పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచే భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేడుకను తిలకించేందుకు తరలిరావడంతో ఓంకారపీఠ ప్రాంగణంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా గత పది నెలలుగా భగవద్గీత శ్లోకాల పొందిన విద్యార్థులంతా ఒకే వేదికపైకి వచ్చి శ్లోకాలను పఠనం చేశారు. వీరందరికీ పిల్లల తల్లిదండ్రుల సమక్షంలోనే మొమెంటోలను అందజేశారు. ఆశ్రమ ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమంలో సుమారు మూడు వేల పైచిలుకు భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. మేనేజింగ్ ట్రస్టీ సూరిశెట్టి సుషమ్న కుమార్ పర్యవేక్షణలో ఆశ్రమ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నిమగ్నమయ్యారు. తోటాడ, గవర్ల అనకాపల్లి, సిరసపల్లి, నారాయుడుపాలెం, మూలపేట గ్రామాల ప్రజలు వేడుకను తిలకించారు. గాజువాక జోనల్ కమిషనర్ బంటు సన్యాసి నాయుడు, డైట్ కళాశాల అధినేత దాడి రత్నాకర్, కెఎన్నార్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు తదితరులు గురుదేవుల చిత్రపటాలను దర్శించుకున్నారు.

## శాఖాంబరి అలంకరణలో అమ్మవారు



**అనకాపల్లి , ప్రభాత వార్త :**

స్థానిక సతకంపట్టు, గవరపాలెంలో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆషాఢ మాసం పౌర్ణమి, గురు పౌర్ణమి సందర్భంగా అమ్మ వారు శాఖాంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతులు సౌజన్యంతో శ్రీ కనక దుర్గ అమ్మవా రికి శాఖంజరి అలంకరణ చేయడం జరిగింది. ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ... ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ ప్రధాన అర్చకులు బాబు పంతులు, అలంకరణ కర్త ఉదయగిరి చంద్రశేఖర్, శ్రీ గౌరీపరమేశ్వరుల కమిటీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల వారిని.. పునరావాస కేంద్రాలకు తరలించండి : కలెక్టర్

**పాడేరు,జులై21,ప్రభాతవార్త:**



గోదావరి, శబరి నదుల ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో మొదటి హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. వరద ప్రభావిత నాలుగు మండలాలలో లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి వెంటనే వారిని ఎత్తయిన ప్రదేశాలకు గాని పురావస కేంద్రాలకు గాని తరలించాలని ఆదేశించారు. భారీ వర్షాలు వరదలు నేపథ్యంలో ఆదివారం కలెక్టర్ అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఒక్కరికి ఎటువంటి సమస్య రాకూడని విధంగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అవసరమైన సరుకులు సరఫరా చేయటంతో పాటు వంటకి అవసరమైన కుక్ లను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ పోలీసులు పరస్పర సహకారంతో రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన కిరోసిన్ డీజిల్ పెట్రోల్ ట్రాక్టర్లు టార్చ్ లైట్ లు జనరేటర్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. నాలుగు మండలాల్లో ప్రతి మండలంలో కూడా కమాండ్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి 24 గంటలు పని చేసేలా షిఫ్టుల వారీగా విధులు కేటాయించాలని ఆదేశించారు. అవసరమైన ఉల్లిపాయలు టమాటాలు వెజిటబుల్స్ సరఫరా చేయాలని మార్కెటింగ్ ఐడిని ఆదేశించారు. చింతూరు ఐటీడీఏ పీవో చైతన్య స్పందిస్తూ శనివారం నాటికి ఐదు రహదారులు బ్లాక్ అయ్యాయని, ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. హాస్టల్స్లో 70 శాతం పైగా విద్యార్థులు వారి వారి ఇళ్లకు చేరుకున్నారని మిగిలిన 30 శాతం మందిని సురక్షిత ప్రాంతాల్లో గల వసతి గృహాలకు విద్యార్థులను తరలించామని తెలిపారు. బోట్లు ట్రాక్టర్లు సిద్ధం చేశామని తెలిపారు. రంపచోడవరం ఐ టి డి ఏ పి ఓ స్వరాజ్ మాట్లాడుతూ కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అవసరమైన సిబ్బందిని నియమించామని కంట్రోల్ కేంద్రాలు 24 గంటలు పని చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రస్తుతానికి మొబైల్ టవర్లు అన్ని పనిచేస్తున్నాయని తెలిపారు. ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు చేరుకుంటున్నాయని, కమ్యూనికేషన్ బృందాలను ఏర్పాటు చేశామని, అయితే ఆయా బృందాలలో రెవెన్యూ లేదా ఇరిగేషన్ శాఖల అధికారులు కానీ సిబ్బంది గానీ కేటాయించాలని కోరారు. గర్భిణీలు బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించి ముందుగా వారిని తరలించ చర్ల చేపడుతామని స్పష్టం చేశారు.కలెక్టర్ స్పందిస్తూ రియల్ టైం సమాచారాన్ని అందించాలని ఎటువంటి విమర్శల కు తావు లేకుండా అన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా, అసౌకర్యం కలగకుండా, భోజన ఏర్పాట్లు, త్రాగునీరు సరఫరా, వైద్య సౌకర్యాలు, తదితర చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమయంతో నిమిత్తం లేకుండా తన దృష్టికి తీసుకురావాల్సిన విషయాలను వెంటనే తీసుకురావాలని సూచించారు. టెలికాన్ఫరెన్స్లో నాలుగు మండలాల తాసిల్దా ర్లు, ఎంపీడీవోలు, వరద సహాయక బృందాలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ**

**నక్కపల్లి గ్రామీణం/పెదబోదుగల్లం:**



ఇటీవల కురుస్తున్న భారీవర్షాలకు స్థానిక మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో పెచ్చులూడి శిధిలావస్థలో ఉన్న తరగతులను జిల్లా విద్యాశాఖాధికారి ఎమ్.వెంకటలక్ష్మమ్మ, జిల్లా ఉపవిద్యాశాఖాధికారి పి.అప్పారావు ఆకస్మికంగా సందర్శించి పాఠశాల భవనాలను పరిశీలించారు. పాఠశాలలో పరిస్థితిని హెచ్ఎం చోడిశెట్టి సత్యనారాయణ ఆమెకు వివరించా రు. ఈసందర్భంగా డి.ఈ.వో. ఎమ్.వెంకట లక్ష్మమ్మ ప్రతి తరగతి గదిని నిశితంగా పరిశీలిం చి గ్రామపెద్దలతో మాట్లాడారు. స్థానికంగా ఉన్నమండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో సౌకర్యాలను, భవనాలను పరిశీలించి ,పిల్లల క్షేమం,భద్రత దృష్ట్యా అక్కడకు రెండు తరగతులను మార్చాలని హెచ్. సత్యనారాయణకు ఆదేశించారు. అనంతరం ఇంజనీరింగ్ (డీఈఈ) జి.జె.వి.ప్రసాద్, (ఏపిఈడబ్ల్యువిడిసి) అసిస్టెంట్ ఇంజనీర్ డి.సత్యస్వరూప్‌తో మాట్లాడుతూ శిధిలావస్థలో ఉన్న భవనాల స్థానంలో నూతన భవన నిర్మాణాలు చేపట్టుటకు తగు ప్రతిపాదనలు రూపొందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీలైనంత త్వరగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళినూతన భవనాలను మంజూరుచేస్తామని ఆమె తెలిపారు. మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ విశ్రాంత ఉపాధ్యాయుడు బి.లక్ష్మణరావు,స్కూల్ కమిటీ చైర్మన్ మహబూబున్నీషా ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్ఆచార్యులు.సచివాలయ సిబ్బంది బ్యూలారాణి, వెల్ఫేర్ అసిస్టెంట్ దారాలక్ష్మి, కరుణ కుమార్, శక్రటరీ జయ ప్రకాష్ , తదితరులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన భారీ వృక్షం..

**ఎలమంచిలి, ప్రభాతవార్త :**



ఎలమంచిలి పట్టణంలోని అల్లూరి సీతారామ రాజు కాలనీ రైల్వే గేట్ దగ్గర సమీపంలో గల భారీ తుమ్మ చెట్టు నేలకొరిగింది. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఆదివారం ఉదయం భారీగా ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో ఒక్కసారిగా తుమ్మచెట్టు నేలకొరిగింది. ఆ సమయంలో అటుగా ఎవరూ వెళ్లకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. నిత్యం ఈ రైల్వే గేటు మీదుగా అల్లూరి సీతారామరాజు కాలనీ, రాంనగర్, పెద్దపల్లి చిన్న గొల్లల పాలెం పెద్ద గొల్లల పాలెం, చెందిన ప్రజలు ఇటుగానే రాకపోకలు సాగిస్తారు.

## యానాద్రి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం



**ఎలమంచిలి, ప్రభాతవార్త :**

ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో అల్లూరి సీతారామరాజు కాలనీలో యానాద్రి అమ్మవారి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓ పక్కన ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్న భక్తులు ఏమాత్రం లెక్క చేయకుండా అమ్మవారిని దర్శించేందుకు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం అమ్మవారి గుడి సమీపంలో భారీ బాణసంచా కాల్చారు. యాదాద్రి అమ్మవారి గుడిని ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు.

## మడుతూరు జనసేన పార్టీ క్రియాశీల సభ్యుడికి ప్రమాద బీమా

**ఎలమంచిలి, ప్రభాత వార్త :**



అచ్యుతాపురం మండలం మడుతూరు గ్రామానికి చెందిన జన సైనికుడు గాలి గణేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. తను గత సంవత్సరం క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నాడు. జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యత్వం ద్వారా ప్రమాద బీమా రూ.50 వేలను ఎలమంచిలి శాసనసభ్యులు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయకుమార్ ఆదివారం తన క్యాంప్ ఆఫీసులో చెక్కు అందజేశారు. నియోజకవర్గంలో ప్రతి జనసైనికుడు ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీవేణి అచ్యుతాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బైలపూడి రామదాసు, బలిరెడ్డి పూర్ణ, కొత్తపల్లి సన్యాసినాయుడు, మార్లపల్లి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## కోయ (గోండి) భాషాకు అధికారిక గుర్తింపు ఇవ్వాలి

**ఎటపాక, జూలై 21, ప్రభాత వార్త:**



ప్రపంచ కోయ భాషా దినోత్సవం సందర్భంగా విశ్వ కోయ (గోండి) భాషా దినోత్స వాన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాల కొత్తూరు నారాయణపురం ఎటపాక మండలం నందు ఆదివాసీ సంక్షేమ పరిషత్ దాని అనుబంధ సంఘాలైన ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్, ఆదివాసీ ఉద్యోగ సంక్షేమ పరిషత్, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ అంతరించి పోతున్న భాషలో కోయ భాష ఒకటి అని, దాన్ని పరిరక్షించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ అయినా యునెస్కో 2019 న విశ్వ కోయ(గౌండి) భాషాలను పరిరక్షణకు ప్రభుత్వాలు కృషిచేయాలని తీర్మానించారు. ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను మాట్లాడుతూ ఆదివాసీల కోయభాషా చాలా పురాతనమైనదన్నారు. ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు నూఫ అనిల్, ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్ జిల్లా నేతలు తోడెం దేశయ్య, పాఠశాల హెచ్‌ఎంలు శ్యామల శంకరయ్య, ఉపాధ్యాయులు సవలంకన్నారావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):**

ఇంటి నుండి బయటకు వెళ్లిన భార్య అదృశ్యమైనట్టు ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంచరపాలెం పరిధిలోని ఐటిఐ జంక్షన్ గణేష్ నగర్ లో నివాసం ఉంటున్న నల్లా దేవి (39), భర్త అప్పన్న, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య దేవి ఇళ్ల పనులు చేస్తుండగా, భర్త అప్పన్న స్థానిక బీరువాల దుకాణంలో పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా ఈనెల 11న మధ్యాహ్నం సమయంలో పాలు ప్యాకెట్లు తేవడానికి అని ఇంటి నుండి బయటకు వెళ్లిన దేవి తిరిగి ఇంటికి చేరలేదు. దీంతో ఆమె కోసం భర్త చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువులు ఇళ్ళ వద్ద వెతికినా ప్రయోజనం లేకపోవడంతో అతను స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీఐ ఎస్ భాస్కరరావు నేతృత్వంలో కంచరపాలెం హెచ్ సి కృష్ణకుమారి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నిద్రిస్తున్న కుటుంబంపై కూలిన ఇంటి స్లాబ్ – తృటిలో తప్పిన ప్రాణాపాయం




**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):**

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఓ ఇంటి స్లాబ్ నానిపోయి నిద్రిస్తున్న కుటుంబంపై కూలిపోయింది. ఈ సంఘటనలో ఆ కుటుంబ సభ్యులు స్వల్ప గాయాలతో తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. కంచరపాలెం పరిధిలోని 47వ వార్డు, కప్పరాడ కొండ సమీపంలోని అరుంధతి నగర్‌లో ఓ ఇంట్లో దేవి, ఆమె భర్త, ఇద్దరు పిల్లలు ఉంటున్నారు. కుండపోత వర్షాలకు ఆ ఇంటి పై భాగం (స్లాబ్ ) నానిపోయి ఫ్యాన్‌తో పాటు శనివారం రాత్రి కూలి మంచంపై నిద్రలో ఉన్న దేవి పిల్లలపై పడిపోయింది. ఈ సంఘటనలో ఇద్దరు పిల్లలకు కాళ్లు, చేతులకు గాయాలై ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## వర్షాలకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి

**గొలుగొండ, జూలై 21, ప్రభాత వార్త:**



తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ఏ.యల్.పురం మేజర్ పంచాయతీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ లోచుల సుజాత అన్నారు. కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాం తాలకు చేరుకోవాలని గ్రామాల్లో ఉన్న విద్యుత్ స్తంబాలను ముట్టుకోవద్దని, బాగా పాత బడి శిథిలావస్థలో ఉన్న గృహాల్లో ఉండవద్దని తెలిపారు. ప్రజలకు పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు.

# గ్రామాల్లో వైద్యసిబ్బంది వద్ద మందులు అందుబాటులో ఉంచాలి: ఎంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త



వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపద్యంలో ప్రజలు ఆరోగ్య పరిరక్షణకు గ్రామ స్థాయిలో గల వైద్యసిబ్బంది వద్ద మందులను అందుబాటులో ఉంచాలని రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి వైద్యశాఖ అధికారులను కోరుతున్నారు. ఎడతెరుపులేని వర్షాలుతో మలేరియా, టైపాయిడ్, అతిసార వ్యాధి, జ్వరాలకు ప్రజలు గురయ్యే అవకాశం ఉందన్నారు. సీజనల్ వ్యాధులు పట్ల సర్వే చేయించాలన్నారు. ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలను పాటించాలన్నారు. బడదనాంపల్లిలో వరి నాట్లు పూర్తయి పొలాల్లో మూడు రోజులుగా వరదనీటి ముంపులో ఉన్నాయన్నారు. తడిసిపోయిన చెట్లు క్రింద ఎవరూ ఉండరాదన్నారు. వర్షాలుతో వాగులు పొంగే పరిస్థితి ఉన్న రీత్యా సమస్యలు ఉంటే సంబందిత రెవిన్యూ, పోలీసు అధికారులకు ప్రజలు తెలియజేయాలని ఎంపిపి వెంకటలక్ష్మి అన్నారు.

# వృద్ధుడు జ్వరంతో.. వాగు తగ్గే వరకూ ఒడ్డునే....

రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త



ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలు కురుస్తున్న నేపద్యంతో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. వాతంగి గ్రామానికి చెందిన వృద్ధుడు వేమలినూకరాజు (70)సం.జ్వరానికి గురికావడం జరిగింది. జెడ్డంగి పిహెచ్‌సికి వచ్చే ప్రయత్నంలో బయలుదేరారు. వాతంగి గ్రామశివారున వాగు పొంగటంతో ఒడ్డునే 108 వాహనం కోసం ఎదురు చూసారు. వైరామవరం నుండి 108 వచ్చేసరికి వాగు ప్రవాహం తగ్గడంతో జెడ్డంగి పిహెచ్‌సి నూకరాజును తరలించారు. పిహెచ్‌సి డా.యామినిప్రియ, స్టాపఖనర్స్ సత్యవేణి వైద్యసేవలను అందించారు. సాధారణ జ్వరమని డా.యామినిప్రియ అన్నారు.

# ప్రమాదకర వాగులు వద్ద తహాశీల్దారు, పోలీసుల తనిఖీలు

రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త



తీవ్రంగా కురుస్తున్న వర్షాలుతో వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. ప్రమాదకర వాగులు ప్రాంతాలు వద్ద పోలీసులు, రెవిన్యూ సిబ్బందితో నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని మండల తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ, రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య తెలిపారు. ఆదివారం ఉదయం నుండే రాజవొమ్మంగికి గ్రామ శాంతినగర్, నెల్లిమెట్ల, ఎర్రంపాడు ప్రాంతాలు వద్ద వాగుల ప్రవాహస్థితిని తహాశీల్ధారు పరిశీలించారు. లబ్బర్తి... అనంతగిరి మద్య మడేరు వాగు ప్రవాహ ప్రాంతంలో రెవిన్యూ, పోలీసులు విధులను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ, ఎస్.ఐ వెంకయ్య, కానిస్టేబుల్ చందు, విఆర్వోలు కె.ద్రాక్షాయణీరావు, భారతి, భూలక్ష్మి, నాగేశ్వరరావు, మహాలక్ష్మి, మహిళా పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని విధులను నిర్వహించారు. జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలోపాలకాల్వ వాగు, పెదగర్రంగి, జి.కొత్తపల్లి గ్రామ సమీపంలో గల వాగులు ప్రవాహస్థితిని ఎస్ఐ టి.రఘునాధరావు ఆద్వర్యంలో పోలీసులు తనిఖీలను నిర్వహించారు. హెడ్‌కానిస్టేబుల్‌లు రాజ్‌కుమార్, సుబ్బారావు, కానిస్టేబుల్ దుర్గారావు పాల్గొన్నారు. వరదలు విధుల్లో భాగంగా విలీన మండలాలకు తహాశీల్ధారు సత్యనారాయణ, డిప్యూటీ తహాశీల్ధారు అల్లి సత్యనారాయణ వెళ్తున్న రీత్యా సోమవారం అందుబాటులో ఉండరని సమాచారం.

# వర్షంతో జెడ్డంగి వారపుసంత వెలవెల

రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త



తీవ్రంగా కురుస్తున్న వర్షాలు వలన జనజీవనం పూర్తిగా స్థంబించింది. ప్రజలు ఇళ్ళకే పరిమితమ య్యారు. ఎడతెరుపులేని వర్షంతో ఆదివారం జెడ్డంగిలో జరిగే వారపుసంత వెలవెల పోయింది. జడ్డంగి చుట్టుప్రక్కల గిరిజన గ్రామాలు నుండి జనాలు వారపుసంత వస్తారు.నిత్యావసర వస్తువులు, కూర గాయలను కొనుగోలు చేసుకుని తిరిగి స్వగ్రామానికి చేరుకుంటారు. గ్రామాలకు వాహనాలు ద్వారా కూరగాయలు, ఇతర వస్తువులు వెళ్తున్నప్పటికీ వారపుసంతకు గ్రామాల నుండి యదావిధిగా వస్తారు. వ్యాపారాలు లేక వ్యాపారస్తులు దుకాణాలను త్వరగా మూసివేసి వెళ్ళిపోయారు.

# మోకాళ్లకు మొక్కుతున్నాం.. మా మొరవినండి!

## రోడ్డు, తాగునీటి సమస్యల పరిష్కారానికై గిరిజనుల' పాదయాత్ర'

కొయ్యూరు, జూలై21, ప్రభాతవార్త



'మోకాళ్లని మొక్కుతున్నాం, మా మొరవినండి' అంటూ మండలంలోని మూలపేటపంచాయితీ మారు మూల జాజులబంద, పిత్రిగడ్డ, పెదగరువు, నీళ్లబంద గ్రామాల ఆదిమజాతి గిరిజనులు ప్రాధేయపడు తున్నారు. ఈ నాలుగుగ్రామాలను ఏళ్లతరబడి పట్టిపీడిస్తున్న రోడ్డు, తాగునీరు, విద్యుత్ తదితర ముఖ్యమైన సమస్యల పరిష్కా రంకోరుతూ ఈ గ్రామాల్లో సుమారు ఆరుకిలో మీటర్ల మేర ఆదివారం పాదయాత్రచేపట్టిన ఈ గ్రామాల గిరిజనులు పిత్రిగడ్డ గ్రామంలో మోకాళ్లని తమ మొరను అధికారులు, ప్రజాప్రతినిధులు వినాలంటూ నిరసన వ్యక్తంచేసారు. కొయ్యూరు మండలంలోగల తాము అనకాపల్లిజిల్లా, రోలుగుంట మండలంలోని గ్రామాలను దాటి మారుమూల ఎత్తైనప్రాంతంలో సుమారు 40కి.మీ.లు కాలినడకన తమగ్రామాలకు రాకపోకలు సాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మండలకేంద్రానికి, పంచాయితీకేంద్రానికి రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతున్నామన్నారు. తమగ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికి ఉన్నతాధికారులు చొరవతీసుకోవాలని తాము వినూత్నరీతిలో నిరసన తెలియజేయడానికి సమాయత్తమయ్యామన్నామని ఈ గ్రామాల గిరిజనులు హెచ్చరిస్తున్నారు. జాజుల బంద గ్రామానికిచెందిన ఆదివాసీగిరిజనసంఘం సభ్యులు కొండతంబులు వెంకటరావు, పిత్రిగడ్డ గ్రామానికి చెందిన కె.కొండబాబు, నీళ్లబంద గ్రామానికిచెందిన గెమ్మెలవెంకటరావు, పెదగరువు గ్రామానికి చెందిన కిలోనరసయ్య, సిపిఎంజిల్లా కార్యవర్గసభ్యులు కె.గోవిందరావు పలువురు ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

# విశాఖలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు కృషి

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

గాజువాక గ్రీన్ సిటీ వద్ద ఆదివారం నాడు జరిగిన ఫార్మా ఉద్యోగులు, అనుబంధ సంఘాల ఉద్యోగులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో విశాఖపట్నం, ఎంపీ శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ గాజువాక ప్రజలు ఇచ్చిన అద్భుతమైన మెజారిటీకి ఎల్లప్పుడూ కృతజ్ఞుడిని అని తెలిపారు. ఫార్మా ఉద్యోగులు లేవనెత్తిన సమస్యలపై మాట్లాడుతూ గాజువాకలో ట్రాఫిక్ నియంత్రణ కాలుష్య నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్జీటి ఆదేశాల ప్రకారం కాలుష్య నియంత్రణకు ఒకప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**విశాఖ మల్టీ లెవెల్ కారిడార్ ఏర్పాటు..**

రేపటి విశాఖ అభివృద్ధికి అనుగుణంగా అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు దాదాపు 12వంతెనల నిర్మాణానికి కృషి చేస్తామని ఎంపీ శ్రీభరత్ ప్రకటించారు. షీలానగర్ పోర్టు రోడ్డులో మూడు వంతెనలను కలిపి ఒక ఎక్స్‌ప్రెస్ వే నిర్మించతామని తెలిపారు. రేపోలరోజుల్లో విశాఖ అభివృద్ధి చెందుతున్నందున భూసేకరణ కష్టతరమవుతున్నందున మెట్రో బ్రిడ్జి రోడ్డు కారిడార్ ను ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. విశాఖలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు కేంద్ర ప్రభుత్వ స్కీం ద్వారా విశాఖలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు కోసం కృషి చేస్తామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ స్పోర్ట్స్ స్టేడియం విశాఖ యువతకు గొప్పగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో గాజువాక బీజేపీ ఇంఛార్జి కరణంరెడ్డి నర్సింగరావు గాజువాక టీడీపీ కార్పొరేటర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కూటమి పక్షాన నిలిచిన ప్రజలకు రుణపడి ఉంటాం...

గాజువాక, జూలై 21,ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పక్షాన నిలిచి అత్యధిక మెజార్టీ ఇచ్చిన విశాఖ ప్రజలకు రుణపడి ఉంటామని విశాఖ ఎంపి శ్రీభరత్, రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు అన్నారు. గాజువాక గ్రీన్‌సిటీ ఫంక్షన్ హాల్లో ఫార్మా ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఆదివారం విశాఖ ఎంపి శ్రీభరత్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి శ్రీభరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో గెలిపించిన కూటమి నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఉక్కుకర్మాగారాన్ని కాపాడుతుతోపాటు, అనకాపల్లి టోల్గేట్ తొలగింపు వంటి కార్యక్రమాలు ఇచ్చిన మాట ప్రకారం నెరవేరుస్తూ పూర్తిచేసామని గుర్తుచేసారు. కేంద్రంలో ప్రధానిమోడీ నాయకత్వంలో రాష్ట్రంలో సిఎం నారాచంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిర్వాహకులు మురళీమోహన్, సురేష్ తదితరులను అభినందించారు. బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జనసేన నాయకులు గడసాల అప్పారావు, టిఎన్స్టార్ టిటికె బలరామకృష్ణ, నాయకులు బోండా అప్పారావు, వెంకట్రావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి

విశాఖపట్నం,జూలై 21 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. సాయిబాబా దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామునుండే ఆలయాలకు భక్తులు క్యూకట్టారు. ఈస్ట్ షిర్డిసాయి బాబా ఆలయంలో గురుపౌర్ణమి ఉత్సవాలు అంబరాన్ని తాకాయి. గురుపౌర్ణమి సందర్భంగా ఆలయం అంతా ప్రతేక అలంకరణ చేసారు. బాబా వారి మందిరంలో పూలతో గులాబీలు, అనేక రకాల పూలు తో అలకరించారు. ఈ అలంకరణ చూపరులను ఆకట్టుకుంది. వేకువజాము న స్వామివారి కి ప్రత్యేక అభిషేకములు చేసారు. ఈ అభిషేకములు కోసం గంగాజలముతో అబ్బులు వేదమంత్రాలు, నాదస్వరాల నడుమ బాబావారికిపాలు ద్వారా తీసుకొని వచ్చి అభిషేకములు చేసారు. వీటితోపాటు అనేక రకాల పళ్ళరసాలు, తేనే,పెరుగు తదితర సుగంధ ద్రవ్యాలతో బాబావారికి అభిషేకించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ అలంకరణలో స్వామివారికి భక్తులు దర్శించుకొని ఫోటోలు తీసుకున్నారు. స్వామివారికి మిఠాయిలు, ప్రసాదములు పెట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదములు అందజేశారు. మరో వైపు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ వర్గాలు చర్యలు తీసుకున్నారు.

# విశాఖలో వైకాపాకు ఎదురుదెబ్బ

విశాఖపట్నం,జూలై 21 ప్రభాతవార్త

మహావిశాఖ నగరపాలక సంస్థలో వైకాపాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా 12 మంది కార్పొరేటర్లు వైసీపీను వీడి కూటమి పార్టీలో చేరారు. టీడీపీలో ఏడుగురు,జనసేనలో ఐదుగురు కార్పొరేటర్లు ఆదివారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లాలో వైసీపీ పట్టుకోల్పోతుండటంతో టీడీపీ పట్టుబిగిస్తూన్నాట్లు అవుతుంది. అయితే ఆపార్టీ మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కార్పొరేటర్లను బుజ్జగించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమైయ్యాయి. వైకాపాలో ఎమ్మెల్సీ టికెట్లు కోసం పాకులాడుతున్న నేతలు ఆపార్టీ కార్పొరేటర్లు జారిపోతున్న వారితో ఒక్కొక్కరిగా మాట్లాడి నిలబెట్టుకోవాలని ప్రయాత్నాలు చేయకపోవడంతో ఆ పార్టీ నేతలు కూడా అసహనం వ్యక్తం చేస్తూన్నారు. దీంతో టీడీపీ రాష్ట్రఅధ్యక్షుడు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్ చక్రం తిప్పారు. దీంతో వైకాపా కార్పొరేటర్లు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరేందుకు నిర్ణయించుకొని వైకాపా సమావేశాలకు కూడా వారు డుమ్మా కొట్టారు. క్యూలో మరి కొంతమంది కూడా సిద్ధం ఉన్నాట్లు సమాచారం. వీటినిమిత్తం టీడీపీ కార్యాలయంలో వైకాపా పార్టీ కార్పొరేటర్లుకు కుండవాకప్పి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆహ్వానించారు.ఈ చేరికలు విశాఖ అభివృద్ధి సూచికలని ఎంపీ శ్రీభరత్ ప్రకటించారు. తెలుగుదేశం పార్టీలో వైసీపీ కార్పొరేటర్‌లు సారిపల్లిగోవింద్, కంపాహనోక్, బొద్దు నరసింహ ప్రసాద్, ఇల్లపు వరలక్ష్మి, లోడగల అప్పారావు, రాజాన రామారావు, కోడూరు అప్పలరత్నంలు చేరారు. జనసేన పార్టీలో వైసీపీ కార్పొరేటర్లు ఆళ్ల లీలవతి, కంటిపాము కామేశ్వరి, పెద్దశెట్టి ఉషశ్రీ, బి.సూర్యకుమారి, పి.పూర్ణ శ్రీలు చేరారు. దీంతో కూటమి బలం పెరుగుతుంది అదేవిధంగా జరిగితే జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావుకు మేయర్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# విద్యుత్ వైర్లు తెగిపడి యువకుడు, గేదె మృతి

ఎలమంచిలి, జూలై 21, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం పంచదారల గ్రామంలో విద్యుత్ వైరు తెగిపడి యువకుడు గేదె మృత్యువాతపడ్డారు. ఆదివారం ఉదయం నియోజకవర్గంలోని గాలులతో కూడిన వర్షం పడుతుండగా మృతుడు మరపురెడ్డి జయశంకర్ (25) గేదెలను తీసుకొని మేపడానికి వెళ్ళగా అనుకోని విధంగా విద్యుత్ వైర్లను తెగిపడడంతో గేదెతో పాటు జయంశంకర్ మృత్యువాత పడ్డాడు. మృతి చెందిన వ్యక్తి పంచదార గ్రామానికి చెందిన మరపురెడ్డి జయంశంకర్‌గా స్థానికులు గుర్తించారు. దీంతో పంచదారుల గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి ఈ విషయం తెలిసిన సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మృతి చెందిన మరపురెడ్డి జయశంకర్ కుటుంబానికి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాంబిల్లి పోలీసులు తెలిపారు.

# టౌన్ హాల్ పరిసర ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

విశాఖపట్నంలో దక్షిణ నియోజకవర్గ పరిధిలో బ్రిటిష్ వారి కాలం నుంచి ఘన చరిత్ర కలిగిన అప్పటి కాలంలో మున్సిపల్ కార్యాలయంగా తాలుకా కార్యాలయంగా పురాతన వారసత్వ సంపదకు నిలయమైన వైజాగ్ క్లబ్ హౌస్, టౌన్ హాల్, వాటర్ ట్యాంకు పరిసర ప్రాంతాల్లో స్థానిక ప్రజల వినతి మేరకు విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆకస్మికంగా పర్యటించారు సుమారు 10కోట్లు వెచ్చింది గతంలో ఆధునికరణ చేపట్టినకి గంజాయికి డ్రగ్స్‌క్కులకి నిలయంగా మారిందనితెలిపారు. ఆయా ప్రాంతాల్లో కుప్పలు కుప్పలుగా బీరు బాటిళ్లు, చెత్త పేరుకుకోయి అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయని అన్నారు. వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత వాతావకరణ తెపాటు మందు బాబులకు డ్రగ్స్, గంజాయి కేంద్రంగా మారిందని ఎంతో చరిత్ర కలిగిన భవనాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ భవనాలను సంరక్షించుకోవాలని పాతవి ఏవైనా టెండర్లు ఉంటే రద్దుచేసి త్వరితగతిన ఆక్షన్ వేసి జీవీఎంసీకి ఆదాయంవచ్చే విధంగా భవనాలు ను పరిశుభ్రత పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ శివ ప్రసాద్‌కి ఆదేశాలు జారీ చేశారు. వెంటనే సెక్యూరిటీని నియమించి ఎటువంటి ఆసాంఘి కార్యాక్రమాలు జరుగకుండా చూడాలని తెలిపారు.

# కూటమి శ్రేణులతో ముఖ్య సమావేశం

మిగతా 9లో

రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, ఎంపీ శ్రీభరత్ మాజీ మంత్రి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, టీడీపీ జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్చార్జిలు కార్పొరేటర్లు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన...

మిగతా 9లో


కార్యాలయాల్లో స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, అవసరమైన సామాగ్రి సిబ్బందిని అందుబాటులో ఉంచడం ద్వారా పునరుద్ధరణ చర్యలు త్వరితగతిన చేపట్టగలిగామన్నారు. వర్షాల కారణంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 5సర్కిళ్ళలోని 24 మండలాలు, 140గ్రామాల్లో 47,999 సర్వీసు కనెక్షన్లకు విద్యుత్ అంతరాయం ఏర్పడగా నెలకొరిగిన విద్యుత్ స్తంబాలను తెగిపడిన విద్యుత్ తీగలను పడిపోయిన ట్రాన్స్ఫార్మర్ల స్ట్రక్చర్లను యుద్ధప్రాతిపదికన సరిచేయడం జరిగిందన్నారు. వినియోగదారుల నుంచి టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కంట్రోల్ రూమ్ నెంబర్లకు వచ్చిన ఫిర్యాదులను కాల్ సెంటర్ సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసుకుని వాటిని క్షేత్రస్థాయి సిబ్బందికి త్వరితగతిన తెలియజేయటం ద్వారా తక్కువ సమయంలో విద్యుత్తును పురరుద్ధరించగలి గామన్నారు. సంస్థ పరిధిలోని 5సర్కిళ్లలో నష్టం సంభవించగా అందులో ప్రధానంగా రాజమండ్రి ఏలూరు, సర్కిళ్లలోనే ఎక్కువనష్టం వాటిల్లిందని తెలిపారు. కుక్కునూరు, వేలేరుపాడు, రాజీవ్ నగరం, మారేడుమిల్లి లోని 33/11కేవి విద్యుత్ సబ్‌స్టేషన్స్ 4దెబ్బతినగా వాటిని పునరుద్ధరించామన్నారు. సంస్థ పరిధిలోని 5సర్కిళ్లలో ఇప్పటివరకు గుర్తించిన సమాచారం మేరకు 24మండలాలకు 24, 140గ్రామాలకు 140, 47,,999 సర్వీసు కనెక్షన్లకు 47,99, 33కెవి ఫీడర్లు 17కి, 17శ్రీకాకుళంలో 1, విజయనగరంలో 5, విశాఖలోని 9, రాజమండ్రిలో 1, ఏలూరులో 1, 11కేవీ ఫీడర్లు 68కి 68, 33కెవి స్తంభాలు 26కి 26, 11కెవి స్తంభాలు 355కి 314, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు 137కి 129, వ్యవసాయ కనెక్షన్లు 1837కి 1351 సర్వీసులను అతి తక్కువ సమయంలో పునరుద్ధరించినట్లు వెల్లడించారు. వర్షం తగ్గిన ప్రాంతాల్లో మిగిలిన వాటిని సోమవార నాటికి ప్రత్యేక బృందాలతో పూర్తి స్థాయిలో పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని ఎస్ఈలకు ఆదేశాలిచ్చిమని సీఎండీ వివరించాలని విద్యుత్ అంతరాయాలకు సంబందించిన సమాచారాన్ని టోల్‌ఫ్రీ నెం 1912కు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు కార్పోరేట ఆఫీసు 9440816373, శ్రీకాకుళం 9490612633, విజయనగరం 94906 10102 విశాఖపట్నం, 7382299975, రాజమండ్రి 7382299960, ఏలూరు 9440902926 సంబం దిత సెక్షన్ కార్యాలయాలకు తెలియజేసి పరిష్కారం పొందవచ్చని సీఎండీ పృధ్వీతేజ్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

# మానవత్వం చాటుకున్న..

గాజువాక, జూలై 21, ప్రభాతవార్త

విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గం నాతయ్యపాలెం జాతీయ రహదారి వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. షీలా నగర్ నుంచి గాజువాక వైపు వెళ్తున్న అతివేగంగా వెళ్తూ అడ్డువచ్చిన ద్విచక్రవాహనం అడ్డుగా రావడంతో ఒక్కసారిగా లారీ ఆపడంతో వెనుక వస్తున్న లారీ ఢీ కొట్టింది వెనుక లారీ క్యాబిన్ మొత్తం ధ్వంసం అయింది. ఈ ప్రమాదంలో క్యాబిన్ లో ఇరుక్కున్న డ్రైవర్ ను గాజువాక నుంచి విశాఖ వైపుగా వెళ్తున్న రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దగ్గరుండి ప్రమాదంలో ఇరుక్కున్న డ్రైవర్ ను బయటకు తీసేందుకు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక అసుపత్రికి అంబులెన్స్‌లో తరలించేందుకు ప్రయత్నాలు చేపట్టారు. రాష్ట్ర అధ్యక్షులు దగ్గరుండి మానవత్వాన్ని చాటుకున్న నేపధ్యంలో స్థానికులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# మేనకోడలి ఫంక్షన్‌కు మృతి చెందిన మేనమామ హాజరు ...



## గవరపాలెంలో సంచలనం రేపిన ఓణి ఫంక్షన్ -మనిషిని పోలిన సిలికాన్ విగ్రహం

అనకాపల్లి, జూలై 21,ప్రభాతవార్త

మేనకోడలు ఓణి ఫంక్షన్ తానే దగ్గరుండి జరిపిస్తానని తరచుగా చెబుతుండే మేనమామ దురదృష్టవ శాత్తు మృదిచెందారు.అయితే తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయిన తమ్ముడి కోరికను అక్క నెరవేర్చింది. ఢిల్లీలో అచ్చు తనతమ్ముడిని పోలిన సిలికాన్ విగ్రహంను చేయించి ఆదివారం జరిగిన ఫంక్షన్‌లో అందరినీ అబ్బురపరిచింది. గవరపాలెంకు చెందిన లాస్యఓణి ఫంక్షన్ ఆదివారం జరిగింది. తను అత్యంత ఇష్టమైన మేనమామ పెంటకోట కిరన్ (బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్) 2020 సంవత్సరం లో కరెంట్ సాక్‌తో మృదిచెందాదు. సాంప్రదాయంప్రకారం ఆడపిల్ల రజస్వల అయితే మేనమామ వేడుక చేసి కానుకలు అందించడం ఆచారం. అమ్మమ్మ ఇంటివారు చేసే వేడుకలో లాస్యకు మేనమామ లేని లోటు కనబడకుండా లాస్య తల్లిమాధవి సిలికాన్ ఆర్ట్‌తో తన తమ్ముడి రూపంతో విగ్రహాన్ని ముంబైలో తయారుచేయించి రప్పించారు. అచ్చం తన మేనమామలాగే ఉన్న సిలికాన్ ఆర్ట్ విగ్రహం పక్కన ఉంటుండగా వేడుక జరగడంతో లాస్య ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా లాస్య తల్లి మాధవి మాట్లాడుతూ తన కూతురు లాస్య అంటే తమ్ముడు కిరణ్‌కు ప్రాణమని చిన్ననాటి నుండి అల్లారుముద్దుగా చూసాడని వారిద్దరూ మంచి స్నేహితుల లాగా ఉండేవారని విధివశాత్తు 2020 సంవత్సరంలో తన తమ్ముడు ప్రమాదవశాత్తు మృతిచెందడం కుటుంబాన్ని మొత్తం కలచివేసిందన్నారు. ఇటువంటి సమయంలో లాస్య రజస్వల అవడం మొదటి నుండి కూడా లాస్య రజస్వల వేడుక మేనమామగా దగ్గర ఉండి జరిపిస్తామని తన తమ్ముడు ఇచ్చిన హామీని నిలబెట్టేందుకుఅక్క మాధవి తన కుటుంబ సభ్యులు ఎవరికీ తెలియకుండా ముంబైలో సిలికాన్ ఆర్ట్‌తో తమ్ముడి ప్రతిమ చేయించి రప్పించారు. ఆదివారం జరిగిన వేడుకలో విగ్రహం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. విగ్రహం అచ్చం మనిషి ఉన్నట్టే ఉండడం చూసి కిరన్ తల్లిదండ్రులుకూడా ఆశ్చర్యపోయారు.కిరణ్‌లేని లోటు ఈ వేడుకలో ఉండకూడదని ఉద్దేశ్యంతో అతని విగ్రహం వేడుకలో ఏర్పాటు చేయడం చూసి పలువురు వారి మధ్య ఉన్న అనుబంధం గురించి మాట్లాడుకున్నారు.



# సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి పూజలు

రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త

ఆదివారం గురుపౌర్ణమి పూజలు ఘనంగా జరిగాయి. రాజవొమ్మంగి, జెడ్డంగి సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి సందర్భంగా ఉదయం నుండే పూజలు మొదలైనాయి. పాలా భిషేకాలు, పుష్పాభిషేకాలతో సాయి బాబాకు పూజలు చేసి భజనల ను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

# సీపీ సూచనలు..

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అటకెక్కింది. పోలీస్‌కమిషనర్ సూచనలను సైతం సిబ్బంది బేఖాతరు చేస్తూ ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్నారు.. ట్రాఫిక్ సమస్యలను పక్కనపెట్టిచలానాలపైనే దృష్టిపెడుతున్నారు.. రోడ్లపై కెమెరాలు పట్టుకుని కూర్చుని, టపాటపా ఫోటోలు తీస్తున్నారు కానీ ట్రాఫిక్ గురించి పట్టించుకోవట్లేదు.. కొందరు పోలీసులైతే వాహనదారులకు కనిపించకుండా ఎక్కడో నిలబడి క్లిక్‌మనిపిస్తున్నారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించాల్సింది వదిలేసి రోడ్ల మధ్యలో సెల్‌ఫోన్స్ పట్టుకుని ఫోన్లు తీస్తూ ట్రాఫిక్ సమస్యను పెంచుతున్నారు. ఫోటోలుదేనికి తీస్తున్నారని వాహనదారులు అడిగితే చెప్పనవసరం లేదంటూ దురుసుగా ప్రవర్తించే వాళ్ళతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనల పేరుతో వాహనానికి మిర్ర్ లేకపోయినా, పలియన్ రైడర్ k హెల్మెట్ లేకపోయినా, నంబర్‌ప్లేట్ సరిగ్గా లేకపోయినా పోలీసులు చలానాలు విధిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది.కానీ వాహనదారులతో పోలీసులు ప్రవర్తించే తీరుమాత్రం బాగోవడంలేదని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి బీచ్‌రోడ్డులో ఆదివారం సాయంత్రం ట్రాఫిక్ విధులు నిర్వహించిన ఓ ట్రాఫిక్ పోలీస్ తన ఫ్రస్ట్రేషన్‌ను వాహనదారులపై చూపించాడు. ట్రాఫిక్ క్లియరెన్స్‌ను గాలికి వదిలేసి వాహనదారులకు సెల్‌ఫోన్‌తో ఫోటోలు తీయడం విస్మయం కలిగించిందని కొందరు వాహనదారులు అభిప్రాయం వ్యక్తం చేసారు. ఫోటోలు ఎందుకు తీస్తున్నావో కారణం చెప్పమని వాహనదారులు అడిగితే చెప్పనవరంలేదని సదరు ట్రాఫిక్ పోలీస్‌దురుసుగా వ్యవహరించడంతో వాహనదారులు బిత్తరపోయి అయోమయం లో పడ్డారు. ప్రజలతో మర్యాదగా మెలగాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్జి చెప్పినా అతని సూచనలు పోలీస్ సిబ్బంది పాటించడం లేదని ఈ సంఘటనతో తేటతెల్లం అయ్యిందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నారు. గతంలో ఇదే మాదిరిగా పోలీసులు రోడ్లపై ఇష్టానుసారంగా సెల్‌ఫోన్లతో వాహనదారులకు ఫోటోలు తీయడంతో అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అప్పటి సిపి శ్రీకాంత్ ఆ సాంప్రదాయానికి స్వస్తి చెప్పారు. మళ్ళీ అదే సాంప్రదాయం కొనసాగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏది ఏమైనా ట్రాఫిక్ నియంత్రణతోపాటుగా నిబంధనలు పాటించని వాహనదారులకు చలానాలు విధించడం పోలీసుల పనే అయితే ప్రజలతో మర్యాదగా వ్యవహరించడం కూడా పోలీసులకు తెలిసుండాలి.. తెలియకపోతే అధికారులు శిక్షణ తరగతుల ద్వారా తెలియచేయాలి. అంతేగానీ ప్రజలపై ఫ్రస్టేషన్ చూపిస్తే ఎలా అంటూ ప్రజలు వాపోతున్నారు.

# రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో జిఓ నెం-3

## ప్రత్యేక డిఎస్సీపై ప్రస్తావిస్తా : అరకు సభలో సిఎం చంద్రబాబు -ఇచ్చిన హామీ అమలు చేయాలి: పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు

పాడేరు, జూలై21, ప్రభాతవార్త



రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈనెల22వ తేదీ (సోమవారం) నుంచి ప్రారంభం కానున్నాయని ఈ అసెంబ్లీ సమావేశంలో గిరిజన ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలాగే జిఓ నెం-3 పునరుద్ధరణపై అలాగే గిరిజనయువత కోసం ప్రత్యేక డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని తదితర గిరిజన సమస్యలపై అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించనున్నట్టు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు వెల్లడించారు. ఆదివారం పాడేరులో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మాట్లాడారు. ఆదివాసీలకు జిఓ నెం.3 ప్రధానమైన అంశం అని ఈ జిఓ నెంబర్ 3ను గతంలో సుప్రీంకోర్టు రద్దు చేయడం జరిగిందని దీంతో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం రివ్యూపిటీషన్ వేయడం కూడా జరిగిందని అయితే ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్నా కేంద్రంలో ఎటువంటి సహకారం లేకపోవడంతో జిఓ నెంబర్3ను వైసిపి ప్రభుత్వం పునరుద్ధరించలేకపోయామని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎన్నికల సందర్భంగా ప్రస్తుతం ఉన్న రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అరకులోయ వేధికగా సభలో వేలాది మంది గిరిజనుల సాక్షిగా జిఓ నెం.-3 పునరుద్ధరిస్తామని అలాగే గిరిజన నిరుద్యోగులకు ప్రత్యేక డిఎస్సీ ద్వారా అవకాశం కల్పిస్తామని సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేసారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సీ ప్రకటించినా గిరిజన నిరుద్యోగులకు తుట్లు పొడుస్తూ డిఎస్సీ ప్రకటించారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రత్యేక డిఎస్సీ, జిఓ నెంబర్-3పై సిఎం ఇచ్చిన హామీపై అసెంబ్లీలో ప్రస్తావించనున్నానని ఎమ్మెల్యే స్పష్టం చేసారు. 1/70 చట్టం గిరిజన ప్రాంతంలో ఉన్నా గిరిజనులు నివాస గృహాలు కట్టుకుంటుంటే అధికారులు కూల్చివేస్తున్నారని అయితే గిరిజనేతరులు బహుళ అంతస్తులు భవనాలు నిర్మించుకుంటున్నా అధికారులు చోధ్యం చూస్తున్నారని వాటి కోసం అధికారుల్లో స్పందన కరువయిందని ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ఆరోపించారు. ఆలయ కమిటీ ప్రదానకార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు, తమర్భ ప్రసాదనాయుడు, కూడా సురేష్,బోనంగి రమణ,దన్నేటి పలాసి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన, బీమా సదుపాయం

## 29వ వార్డు జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ పిలుపు

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త




జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు 29వ వార్డు జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ కార్యాల యంలో జోరు వానలో కూడా జోరుగా సాగుతున్న జనసేన పార్టీ క్రియశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలు వీర మహిళలు అందరూ కూడా సభ్యత్వం తీసుకొని భీమా సదుపాయం పొందాలని మీ మీ ప్రాంతాల్లో వారికి సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించాలని ప్రతి జనసైనికులకు పిలుపునిచ్చారు.

# కన్యకాపరమేశ్వరి దేవాలయం 2024-2025 నూతన కార్యవర్గం ఎన్నిక

జగదాంబ, జూలై 21,ప్రభాతవార్త

నగరంలోని వన్‌టౌన్‌లో గల శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో 2024-26 సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. ఆదివారం దేవాలయ సమావేశ మందిరంలో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆరిశెట్టి దినకర్ అధ్యక్షులుగా, పెనుగొండ కామరాజు కార్యదర్శిగా, దోమ వెంకటబాలాజీ కుమార్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈఎన్నికల్లో ఏడుగురు దోమా వెంకటసతీష్‌కుమార్, దుర్గాసోమేశ్వరరావు గ్రంధి రామకృష్ణారావు, కందుల మధుబాబు, పాలూరి వర్ధనబాబు, సుగ్గ అరుణ్‌కుమార్)లు వైస్ ప్రెసిడెంట్‌లుగా ఏడుగురు సహాయ కార్యదర్శులుగా మద్ది జగన్, గుండా వీర్రాజు, కట్టమూరు సూర్యనారాయణ, కెవివిఎస్ఎన్ మూర్తి, కొత్త అరుణ్‌కుమార్, కల్లూరు సత్తిబాబు, నున్న కృష్ణారావు, సహాయ కార్యదర్శులుగా గ్రంధి దుర్గాప్రసాద్, జాయింట్ ట్రెజరర్‌గాను, మహిళా విభాగపు వైస్ ప్రెసిడెంట్‌గా కమలశ్రీ,జాయింట్ సెక్రటరీగా కట్టమూరి ప్రసన్న, 28 మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన విశాఖపట్నం క్లాగ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు, ఫ్యాప్సీ అధ్యక్షులు కంటాల మల్లికార్జున రావు (మల్లిక్) మాట్లాడుతూ విశాఖపట్నం వన్‌టౌన్ ప్రాంతంలో రోడ్డు విస్తరణలో భాగంగా దేవా లయ పునర్నిర్మాణం గావించాల్సి ఉందని, నూతన కమిటీ శ్రమించి దేవాలయానికి కొత్తరూపు తీసుకురాగలరని అన్నారు.

# మండలస్థాయి అధికారులతో ఎమ్మెల్యే మంతనాలు

కూనవరం, జూలై 21, (ప్రభాతవార్త)



ఏజన్సీలో గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యల్లో భాగంగా రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సందర్శించారు. కూనవరం మండలం కొండ్రాజుపేట పంచాయతీ పరిధిలో గల శబరి కొత్తగూడెం, పుసుగుడెం, కొండ్రాజుపేట గ్రామాల్లో పర్యటించారు. అదేవిధంగా తాత్కాలిక పునరావాస కేంద్రాల ఏర్పాటుకు టార్పలిన్లు, నిత్యావసర సరుకుల పంపిణీ ఏర్పాటుకు మండల స్థాయి అధికారులతో మాట్లాడారు. పునరావాస ప్రాంతానికి తరలింపు చెయ్యడానికి వాహనాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపి సోడే రామయ్య, మండల అధ్యక్షులు బరపాటి ప్రకాష్‌రావు, యువజన అధ్యక్షులు గడేసుల రంజిత్‌కుమార్, జనసేన మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర, బిజెపి నాయకులు పాయం వెంకయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లా, భరత్‌లతో శ్యామల వరలక్ష్మి భేటీ

కొయ్యూరు, జూలై21, ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ రాష్ట్రఅధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లాశ్రీనివాసరావు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు భరత్‌లను ఆదివారం విశాఖపట్నం కూర్మన్నపాలెం గ్రీన్‌సిటీ ఫంక్షన్‌హాల్‌లో మండల టిడిపినేత అల్లూరి గిరిజనసేవాసంఘం అధ్యక్షురాలు శ్యామలవరలక్ష్మి ప్రత్యేకంగా కలిసారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వివిధ ప్రధాన సమస్యలపై వినతిపత్రం ఇచ్చినట్టు శ్యామలవరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల టిడిపినేత ఎస్.చిట్టిబాబు పాల్గొన్నట్టు ఆమె వివరించారు.

# వాగుల ఉధృతి దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మారుమూల యు.చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్ సూచన

కొయ్యూరు, జూలై21, ప్రభాతవార్త

ప్రస్తుతం తుఫాన్‌ప్రభావంతో కురుస్తున్న భారీవర్షాలకారణంగా వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నం దున పంచాయితీప్రజలు అప్రమత్తంగా ఉండాలని యు.చీడిపాలెం సర్పంచ్ దడాలరమేష్ ఒకప్రకటనలో కోరారు. పంచాయితీ పరిధిలోని గ్రామాలచుట్టూ పెద్దపెద్దవాగులు ఉన్నందున ప్రమాదాలు పొంచిఉంటాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. పంచాయితీలోని గొట్టుపాడు కాలువపై వంతెన నిర్మాణానికి, అలాగే మరికొన్ని కాలువలపై వంతెనల నిర్మాణాలకు గతప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ టెండర్లు వేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో వంతెనల నిర్మాణాలు జరగలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వపెద్దలైనా చొరవచూపి, టెండర్లు వేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకువచ్చేలా చొరవతీసుకోవాలని సర్పంచ్ దడాలరమేష్ కోరారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, జూలై 21 ప్రభాతవార్త :

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి జరగాలని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. ఆదివారం విశాఖలోని ఈస్ట్‌పాయింట్ వద్ద ఉన్న షిర్డీ సాయి మందిరంలో జరిగిన గురుపౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే కోళ్ళ, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం కోళ్ళ దంపతులు షిర్డీసాయినాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట మాజీ జడ్పీటీసీ కె.ఈశ్వరరావు, విశాఖ పార్లమెంటు వెలమ సాధికారి కన్వీనర్ లాలం అర్జునరావు పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా ఉన్న తరగతి గదుల్లో తప్పని విద్యాభ్యాసం



గుర్ల, జూలై 21 ప్రభాతవార్త :

మండలంలోని కర్నానపేట, శేషపుపేట, ఎల్.ఎన్.ఎన్ పేట పాఠశాలల్లో అద్వాన్నంగా తరగతి గదులలో విద్యాభ్యాసం తప్పడం లేదు. ఇక్కడ చినుకు రాలితే పాఠశాల చిత్తడిగా తయారై పాఠశాల నిర్వహణకు కష్టతరమవుతుంది. విద్యార్థులు కష్టాలు వర్ణణాతీతంగా ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. గత రెండు రోజులు కురిసిన వర్షాలకు పాఠశాలలో వరద నీటితో నిండిపోయి చిన్నపాటి చెరువులా తలపిస్తున్నాయి. చేసిది లేక ఒక పక్క నీరు, మరోపక్క విద్యాభ్యాసం తప్పడం లేదు. కొర్నానపేట పాఠశాలలో 25 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. చినుకు పడితే ధారలుగా కారిపోతుంది. నిన్న వర్షాలకు తప్పని పరిస్థితుల్లో అంగన్వాడీ సెంటర్లల్ల తరగతి నిర్వహణ చేశారు. ఈ పాఠశాలలో సుమారు 11 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఎల్ఎన్‌పేట పాఠశాల పరిస్థితి మరీ దారుణంగా ఉందని చిత్రం చూస్తే అర్థమవుతోంది. జిల్లా విద్యాశాఖాధికారి ఒక్కసారి తమ పాఠశాలను సందర్శించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయా పాఠశాల విద్యార్థులు కోరుతున్నారు.

## మానవ హక్కుల రక్షణకు కృషి చేస్తాం



రామభద్రపురం, జూలై 21 ప్రభాతవార్త :

మానవ హక్కుల రక్షణకు తనవంతు కృషి చేస్తానని ఇన్డో హ్యూమన్ రైట్స్ నూతన మండల అద్యక్షునిగా ఎన్నికైన కనకల దర్మా రావు తెలిపారు. ఇటీవల జాతీయ కమిషన్ ఛైర్మన్ ప్రసాదరావు, జల్లా అధ్యక్షుడు అచ్చిరెడ్డి రామభద్రపురం మండల అధ్యక్షునిగా ఎంపిక చేశారన్నారు. తనకు వచ్చిన ఈ పదవిని బాధ్యతగా నిర్వహించి సామాన్య ప్రజల హక్కుల సంరక్షణకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు నావంతు కృషి చేస్తానన్నారు. అలాగే తనదృష్టికి వచ్చిన మానవ హక్కుల ఉల్లంఘనలను, వేదింపులను పరిశీలించి తగు న్యాయం చేస్తానని, తన స్థాయిలో పరిష్కరించలేని వాటిని జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆరికతోట గ్రామంలో సర్పంచ్ పుష్పమ్మ ఆధ్వర్యంలో పలువురు ప్రజలు దర్మారావుకు, మండల జనరల్ సెక్రటరీగా నియమితులైన కృష్ణకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



మక్కువ, జూలై 21 ప్రభాతవార్త :

మండలంలోని మక్కువ, సీబిల్లి, పెద్ద వలస సాయిబాబా ఆలయాలల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయా వద్ద తెల్లవారి నుంచే భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. అనంతరం ఆలయాల వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు సామూహికంగా నిర్వహించారు. అనంతరం సాయిబాబాని పల్లకిలో ఊరేగింపుగా తీసుకెళ్ళి తిరువీధి తిప్పారు.

## వరద బాధిత మహిళకు నిత్యావసరాలు పంపిణీ



పాచిపెంట, జూలై 21 ప్రభాతవార్త :

పాచిపెంట గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న పద్మాపురం గ్రామంలో ఇటీవల రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జోగమ్మ రేకులు ఇల్లు కూలి పోయింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన, టీడీపీ పార్టీ నాయకులు ఆ గ్రామానికి వెళ్ళి వారికి అవసరమైన నిత్యావసర సరుకులు, బియ్యం, పప్పులు కూరగాయలు వంట నూనె తదితర వాటిని పంపిణీ చేసినట్లు టీడీపీ సీనియర్ నాయకులు పూసర్ల నర్సింగరావు విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట ఎంపిటిసి సభ్యుడు పి.ఉమామహేశ్వరరావు, అదేవిదంగా జనసేన నాయకులు జగదీశ్వరరావు, పలువురు జనసేన కార్యకర్తలు పాల్గొంటూ బాధితురాలకు నిత్యావసర సరుకులు అందజేశారు.

### శాస్త్ర విజ్ఞానాన్ని సామాన్యునికి అందజేసేందుకు

## జనవిజ్ఞాన వేదిక కృషి చేయాలి



గరివిడి, జూలై 21 ప్రభాతవార్త :

సైన్స్, శాస్త్ర విజ్ఞానాన్ని సామాన్య ప్రజానీకానికి అందించేందుకు జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా జెవివి అధక్షుడు ఎం.బి.ఎస్. వెంకటరావు కోరారు. ప్రజలలో ఉన్న మూఢ విశ్వా సాలని రూపుమాపి, శాస్త్రీయ దృక్పథాన్ని, అవగాహనని సామాన్య ప్రజానీకం, విద్యార్థులలో కలిగించేందుకు జె.వి.వి కార్యకర్తలు కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. గరివిడి, చీపురుపలి మండలాల జె.వి.వి ముఖ్య బాధ్యుల సమావేశం గరివిడి యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగింది. సమావేశంలో పాల్గొన్న వెంకటరావు, ప్రధాన కార్యదర్శి రమణ ప్రభాత్, ఉపాధ్యక్షులు వి.రాజగోపాల్, సాహితీ స్రవంతి బాద్యులు చీకటి దివాకర్, కుమిరినెట్లి మురళీ తదితరులు మాట్లాడుతూ జెవివి ఆశయాలు, లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జెవివి బాద్యులు ఎ.సత్యశ్రీనివాసు, వి.మోహనరావు, ఎం.సుశీల, మీసాల అప్పలనాయుడు, ఐక్య సత్యనారాయణ, జి.లక్ష్మణ, మామిడి శ్రీను, నారాయణరావు, బి.అప్పలస్వామి, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

లక్కవరపుకోట, జూలై 21 ప్రభాతవార్త :

మండలంలో గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం శ్రీ షిర్డి సాయిభక్తులు భక్తిశ్రద్దలతో వైభవంగా నిర్వహించారు. తలారీ గోల్ట్‌స్టార్ గొట్టాం ఎల్.కోట గ్రామాలలో గ షిరిడీ సాయి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎల.కోట మండలం కేంద్రంలో ఆలయంలో వేద పండితులు అక్కాజోష్యుల శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సహకారంతో సాయినాధునికి పాలాబిషేకం హోమం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుపౌర్ణమి విశిష్టతను గురువును పూజిస్తే గురువు అనుగ్రహం ఎలా పొందగలమో సద్గురువులు ఎలా ఉంటారు ఎటువంటి గురువును మనం ఆశ్రయిస్తే మంచి జరుగుతుంది అలాగే వ్యాస భగవానుడి చరిత్రను విపులంగా శ్రీహరిశర్మ భక్తులకు విరణాత్మకంగా తెలియజేశారు. సాయంత్రం గోల్టాం, ఎల.కోట మండల కేంద్రంలో సాయి నాదుని ఉత్సవ విగ్రహ ఊరేగింపును మేళ తాళాలతో భజనలతో సాయి భక్తులు న్విహించారు. సుపద ఆధ్వర్యంలో భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలపై నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథు పెదబాబు బాస్కరరావు, యండమూరి బాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యనేర్పిన గురువులను పూజించాలి



చీపురుపల్లి, జూలై 21 ప్రభాతవార్త :

విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఎప్పటికీ మరువకుండా పూజించుకోవాలని చీపురుపల్లికి చెందిన ఆసియా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా చీపురుపల్లి జి.అగ్రహారం ఎంపియుపి స్కూల్ ప్రజా గ్రంథాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆశయయూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించారు ఈ కార్య క్రమంలో వ్యాసమహర్షి పోటోకు పూజించారు. విద్యార్థులకు గురువు ప్రాముఖ్యతపై వివరించారు.

## మహిళలపై దాడులను ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ నిరసన



గజపతినగరం, జూలై 21 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల మహిళలు, బాలికలపై జరుగుతున్న లైంగిక వేదింపులు, దాడులను ఖండిస్తూ గజపతినగరం నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఆదివారం ఎస్ఎఫ్ఐ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎస్.సోమేష్ మాట్లాడుతూ 75 ఏళ్ళ స్వతంత్ర భారతదేశంలో మహిళలకు కనీసం రక్షణ లేకుండా పోయిందని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో రాష్ట్రంలో మహిళలపై దాడులు మరింత పెరిగాయని విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో మహిళల, బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులకు విచ్చలవిడిగా లభ్యమవుతున్న గంజాయి, డ్రగ్స్ పదార్థాలే ప్రదాన కారణమన్నారు. తక్షణమే వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. అత్యాచారానికి గురైన బాదితులను ప్రభుత్వం ఆదుకుని, ఈ అత్యాచారాలకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వంశీ, మండల నాయకులు లక్ష్మి, స్వాతి, చందు, సంతోష్, దుర్గా ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

### సాయిబాబా, గాయత్రిమాత దేవాలయాల్లో

## గురుపౌర్ణమి వేడుకలు



కురుపాం, జూలై 21 ప్రభాతవార్త :

మండలంలో షిరిడీ సాయిబాబా మందిరంలోనూ గాయత్రి మాత దేవాలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఆదివారం సాయిబాబా మందిరంలో ఉదయం నుంచి పాలభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. అలాగే గాయత్రి మాత దేవాలయంలో గాయత్రి మాత ప్రజ్ఞపీఠంలో ఐదు కుండీల గాయత్రి మహాయజ్ఞం జరిగింది. వివిధ ప్రాంతాలకు చెందిన గాయత్రి ఆరాధకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఇంట్లో గాయత్రి స్థాపన చేయాలని భక్తులకు పరివార్ సూచించారు. అన్న ప్రసాదాలు పంచిపెట్టారు.

## శకాంబరి అవతారంలో శ్రీ పైడితల్లి అమ్మవారు



విజయనగరం, జూలై 21 ప్రభాతవార్త ప్రతినిధి :

ఉత్తరాంధ్ర కల్పవల్లి, విజయనగరం ఇల వేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి శాకాంబరి అవతా రంలో దర్శనమిచ్చారు. గురుపౌర్ణమి సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకునే నిమిత్తం భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. వనంగుడి వద్ద, చదురుగుడి వద్ద అధికారులు చండీహోమం నిర్వహించారు.

## నెల్లిమర్లలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



నెల్లిమర్ల, జూలై 21 ప్రభాతవార్త :

నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ సమీపంలోని షిర్డిసాయి ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి సాయి బాబా విగ్రహానికి పూజా కార్యక్రమాలు, అర్చనలు నిర్వహించారు. అలాగే స్వామి వారికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు రాంబాబు, రవికుమార్ తదితరులు నిర్వహించారు. వందలాది మంది భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## గోర్జి ఆక్రమించినా చర్యలు లేవా..!



బొబ్బిలి, జూలై 21 ప్రభాతవార్త :

రియల్ఎస్టేట్ వారికి ఏ ప్రభుత్వ ఆధికారులు ఏమి చేయిలేరన్న ధీమారాకమా నదు. చెరవులు గట్టులు అనే తేడా వీరికి తెలియదు ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు అక్రమణ జరిగినా సదరు వ్యక్తులకు రెవిన్యూశాఖ సాధరంగా స్వాగతిస్తున్నారే తప్ప కనీస బాధ్యత వహించదు. సంబంధిత విఆర్ఒకు రియల్‌దారులు జేబునింపితే అంతా సక్రమంమే అన్న రికార్డు నిమిషాలో తయారు కావస్తుంది .అది. ప్రభుత్వ స్థలమా ప్రవేటు స్థలమా అన్నిదికాదు ప్రశ్న అక్రమణదారునేదేఅన్న రెవిన్యూ రికార్డు తయారు అవుతుంది. బొబ్బిలి పట్టణంలో పాతబొబ్బిలి రెవిన్యూపరిధిలో రాచ్చెరువువలసలో నీరు పారే గోర్జెలు అక్రమణకు గుయ్యాయని వేరే చెప్పనవసరం లేదు. దీనిపక్కన లేవుట్‌వేసిన యజమాని కొంతవరకు చదును చేసి కలిపేసుకున్నారని పోలానికివెళ్ళే రహదారిని కూడా లేవుట్ ప్రధాన దారిగా మార్చుకున్నారని నీటిపారుదల ఆధికారులు గుర్తించారు.పాత బొబ్బిలి రెవిన్యూపరిధిలోని సర్వేనెంబర్ 69-1.70.63, 64,81.82.75-1లో నీరు పరే బట్టీలు, గోర్జెలు ఈ అక్రమణలకు గురయ్యాయిని నీటిపారుదల శాఖ అధికారులు ఆర్‌డిఓ సాయిశ్రీకు ఈనెల 9న ఫిర్యాదు చేసారు. దర్యాప్తు చేయాల్సి ఉన్నా ఇంతవరకు ఆపని జరగలేదని నీటిపారుదల అధికారులు అంటున్నారు. లేఆవుట్‌కు ఇరువైపులా గోర్జెలు ఉన్నా ఇక్కడ ఎలా అనుమతులు అందజేస్తున్నారన్నది ప్రశ్న.లేవుట్ ఇరువైపులా గోర్జెలు, ముందుపోలాకువెళ్ళే రహదారి ఉంది వీటిని రియల్‌దారిగా మార్చుకున్నారు. అక్రమణలో 40 అడుగులు గొర్జెఉన్నా,గోర్జెపై పైపుల కల్వర్టును అనుమతి లేకుండా నిర్మించారని అధికారులే చెప్పడం విశేషం .ఆదేగట్టుపై ఫెన్సింగ్‌తో స్తంబాలు వేశారు. అయినా బుడా అధికారులు అనుమతులు ఇవ్వడంపై పలు అనుమానాలు తావిస్తున్నాయి. ఈ విషయంపై ఉన్నతాదికారులు సమగ్ర సర్వే నిర్వహించారు.అది ప్రభుత్వ స్థలమని తేలింది. అన్ని ఆక్రమణలు తొలగించాలని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్ళారు. సంయుక్త సర్వే నిర్వహించాక ఎంత ఆక్రమమణకు గురైందోనని తేలుతుంది. మా అనుమతిలేకండా కల్వర్టుకూడా తొలగించేయందుకు చర్యలు తీసుకొంటామని డీఈ తిరుపతిరావు తెలియజేసారు.

## 22 నుంచి పాఠశాలల్లో శిక్ష సప్తహ్ కార్యక్రమం



కురుపాం, జూలై 21 ప్రభాతవార్త :

ఈ నెల 22 నుంచి అన్ని పాఠశా లల్లో శిక్షా సప్తహ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యా శాఖాధికారి సత్యనారాయణ తెలి పారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ శిక్ష సప్తహ్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ విద్యావిధానం ఎన్ఇపి 2020 ప్రవేశ పెట్టి 4వ వార్షికోత్సవం సందర్భంగా జూలై 22 నుంచి 28వ తేదీ వరకు వారం రోజుల పాటు కార్యక్రమాన్ని నిర్వహిం చాలని సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలో గల అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## బాధిత కుటుంబానికి రూ. 5 లక్షలు విరాళం



చీపురుపల్లి, జూలై 21 ప్రభాతవార్త :

బాధిత కుటుంబానికి ఐదు లక్షల రూపాయల విరాళాలు అందజేసి జనసేన పార్టీ అదిష్టానం ఆ కుటుంబాన్ని ఆదుకుంది. చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాసరావు ఆదివారం అందజేసిన సమాచారం మేరకు గరివిడి మండలం కాపుశంభాం పంచాయతీకి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు కరణం అక్కులనాయుడు రైలు ప్రమాదవశాత్తూ మరణించడం జరిగింది. ఆ కుటుంబ సభ్యులైన కరణం అమ్మన్నకి ఐదు లక్షల రూపాయల చెక్కును మంగళగిరి జనసేనపార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన క్యాదర్శి కొణిదెల నాగబాబు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, క్రియాశీలక వాలంటీర్ చందక బాలకృష్ణ, జనసేన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవపై యువకులు దృష్టి సారించాలి

### - జనసేన పార్టీ నాయకుడు ఎం.ఎం.నాయుడు



నెల్లిమర్ల,జూలై 21 ప్రభాతవార్త :

యువకులు సామాజిక సేవపై దృష్టి సారించాలని నగర పంచాయితీలోని జరజాపు పేట జనసేన నాయకుడు ఎం.ఎం. నాయుడు అన్నారు. ఆ గ్రామంలోని సాధన యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛంద రక్తదానశిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని గరివిడి ఎంఇఓ పోలుబోతు రామారావు లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు ఎం.ఎం.నాయుడు మాట్లాడుతూ యువకులు ఇతర విషయాలపై దృష్టి సారించకుండా సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు ముందుకు రావాలని అన్నారు. రక్తదానం ప్రాణ దానమని అన్నారు. రక్తదానం వల్ల ఎలాంటి నష్టం ఉండదన్న విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. జిల్లాల్లోని ఆసుపత్రిల్లో రక్త నిల్వల కొరత వల్ల చాలా మంది ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఉందని అన్నారు.ఎంఇఓ రామారావు మాట్లాడుతూ రక్తదాన శిబిరాల నిర్వహణలో సాధన యువజన సంఘానికి జిల్లాలోనే మంచి పేరు ఉందని అన్నారు. ఆ సంఘం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల వల్ల జరజాపుపేట గ్రామానికి కీర్తి ప్రతిష్టలు పెరిగాయని అన్నారు. ఈ శిబిరానికి విజయనగరం మహారాజ బ్లడ్ బ్యాంకు సిబ్బంది రక్తసేకరణ చేశారు. ఈ శిబిరంలో 15మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాధన యువజన సంఘం ప్రతినిధులు పోలుబోతు దుర్గాప్రసాద్, పసుమర్తి వెంకటరమణ,అవనాపు అప్పలరాజు, మద్దిల రాంబాబు,పి.ఆనంద్, డి.పూర్ణ,ఎన్,మనీష్, శేఖర్, ఉపాధ్యాయుడు హరి మోహన్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్యపీఠంలో వ్యాసపాదుకార్చనలు



పార్వతీపురం, జూలై 21 ప్రభాతవార్త :

వ్యాస భగవానుని పాదుకార్చనలు బాస్కరానంద తీర్థ పాదుకార్చునలు అశేషము షినది బ్రహ్మ శ్రీ వేమకోటి నరహరి శాస్త్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్వతీ పురం మన్యం జిల్లా 2వ అడిషనల్ జడ్జి దామోదర రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గురుపాదుకార్చన అనంతరం గురుమంత్ర హోమం భగద్గీతా శ్లోక మంత్ర హవనం, విశ్వశాంతి హోమాలు, శ్రీ గురుదత్తాత్రేయ దక్షిణామూర్తి పాదుకులకు క్షీరాభిషేకం నిర్వహించారు. ముందుగా గురు మండప పూజలు చేశారు. వ్యాసభగవానునిదే విస్తరింపబడిన సంస్కృత భాషా వికాసమే నేటికీ అనుసరించబడుతున్నాదని వ్యాస భగవానునికి ప్రపంచ భాషా శాస్త్రవేత్తలందరూ ఘన కీర్తనలు అందించాల్సిన శుభదినం ఈ పౌర్ణమి అని శ్రీ శాస్త్రి అన్నారు. దీక్షాపరులైన భక్తులకు పూర్ణాహుతి అనంతరం యజ్ఞప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో వివివేకానంద్, డి.ఉమాశర్మ, హర్షశర్మ, ఆర్.కె.శర్మ వైదిక సహకారం అందించారు.

## నేడు సాలూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

పార్వతీపురం, జూలై 21 ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం సాలూరులో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాలూరు పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం పది గంటల నుంచి నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ సమస్యలు సమర్పించుకోవచ్చని ఆయన చెప్పారు. జిల్లా అధికారులు అందరూ సాలూరులో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్‌కు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## జిల్లా జనసేన కోఆర్డినేటర్‌తో గేదెల భేటీ



మక్కువ, జూలై 21 ప్రభాతవార్త :

జనసేన పార్టీ సాలూరు నియోజకవర్గం సమన్వయకర్త గేదెల రిషివర్థన్ ఆదివారం నెలిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, ఉమ్మడి విజయనగరం జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ లోకం నాగ మాధవితో బేటీ అయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలు, సాలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ ఏవిధంగా విస్తరణ పొందాలి అనే అంశంపై చర్చించామన్నారు. ఈ అంశంపై లోకం మాధవి మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన శ్రేణులు అంతా ఈ నెల 18వ ప్రారంభమైన నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం అయ్యి సభ్యత్వం తీసుకున్న వారికి ఏ విధమైన ఉపకరాం చేకూరుతుందన్న విషయం ప్రజల్లోకి నేరుగా తీసుకుని వెళ్ళాలని ఆమె సూచించారు. పార్టీ కోసం పని చేయాలని కష్టపడిన ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ నుంచి గౌరవం దక్కుతుందని తెలియజేశారు.

## గిరిజన గ్రామాల్లో లెప్రసీ సర్వే



గజపతినగరం, జూలై 21 ప్రభాతవార్త :

మండలంలోని గిరిజన గ్రామాలైన సిగడం వలస, రాయివలస, ఏనుగువలస, ఎర్రాడ వలస గ్రామాల్లో మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షకులు ఎం.పైడన్న ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటి లెప్రసీ సర్వే కార్యక్రమం చేపట్టారు. లెప్రసీ వ్యాధిగ్రస్తులు గుర్తించడానికి ఈ సర్వే నిర్వహిస్తూ, లెప్రసీ వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తున్నామని ఈ సందర్భంగా పైడన్న తెలిపారు. ఈ నాలుగు గ్రామ ప్రజల అందరికీ మలేరియా నిర్ధారణ పరీక్షలు చేసి, దోమ తెరలు వాడకం, నీటి నిల్వ లేకుండా చూసుకోవడం వంటి ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షక ప్రేక్షకులు ఎం.పైడన్న, వైద్య సిబ్బంది జోత్స్న, మనోరమ, ఆరోగ్య కార్యకర్త ఈశ్వరరావు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల ఉపాధి కల్పనకై కృషి చేస్తా

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్ - జాబ్ మేళాకు విశేష స్పందన






రణస్థలం, జూలై 21ప్రభాతవార్త :
నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పనకై కృషి చేస్తానని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలంలోని నడుకుదిటిపాలేంలో ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఆదివారం డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ వారు నిర్వహించిన జాబ్‌మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతీనెలా జాబ్‌మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని, ఇందులో భాగంగానే డాక్టర్ రెడ్డీస్ వారితో రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ జనరల్ మేనేజర్ కెవిఎస్ఎన్ రాజు, ప్రతినిధులు లక్ష్మీదుర్గ, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

**జాబ్‌మేళాకు విశేష స్పందన .. 60మంది ఉద్యోగాలకు ఎంపిక..**

ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సౌజన్యంతో ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ వారు నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాకు ఎచ్చెర్ల నియోజవర్గం నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి సుమారు 300 మంది యువతీ యువకులు హాజరయ్యారు. వీరిలో 60మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. జాబ్ మేళాకు హాజరైన నిరుద్యోగ యువతీ యువకులకు తగిన సదుపాయాలను ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ యాజమాన్యం కల్పించడంతో స్కూల్ డైరెక్టర్ ఎన్.తేజకు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# 5 లక్షల బీమా చెక్కును అందజేసిన నాగబాబు



వీరఘట్టం, జూలై 21 ప్రభాతవార్త
పాలకొండ నగర పంచాయతీలోని పెద్దకాపు వీధికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు దుప్పాడ కుమారి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈమె కుటుంబానికి ఆదివారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పీఏసి చైర్మన్ కొణెదల నాగబాబు ఆమె కుటుంబానికి 5లక్షల రూపాయల బీమా చెక్కును అందజేశారు. జనసేన పార్టీకి అండగా ఉన్న క్రియాశీలక సభ్యులు పార్టీ ఎప్పుడు, ఎల్లప్పుడు అండగా ఉంటుందని నాగబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు, స్థానిక నాయకులు గులివెందుల లక్ష్మణ్, జనసేన శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జానీ మరియు మాదాసి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి మహోత్సవాలు



ఆముదాలవలస, జూలై 21 ప్రభాతవార్త :
మండలంలోని కట్టాచార్యులపేట గ్రామంలో వెలసియున్న శ్రీ షిరిడీసాయిబాబా ధ్యాన మందిరంలో సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు దంపతులు ప్రత్యేక పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకం, దీపారాధన నిర్వహించారు. ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజు పౌర్ణమి ప్రతి ఏడాది ఆనవాయితీగా శ్రీఈస్ట్ షిరిడి చిన్న వాల్తేరు వారి సౌజన్యంతో భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో మోనింగివారి వీధిలో ఉన్న అయ్యప్ప దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా భక్తులకు అన్నదానాన్ని ఆలయ ధర్మకర్త తమ్మినేని విద్యాసాగర్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు జరిగాయి. అనంతరం అన్న సమారాధన జరిగింది. అలాగే వంశధార కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీ షిరిడీసాయిబాబా మందిరంలో ఘనంగా పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి భక్తులు వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు అందజేశారు.

# షిరిడిసాయి ఆలయంలో వైభవంగా గురుపూజోత్సవం

- కాగడ హారతి, పాలాభిషేకం, మహాన్న ప్రసాదానికి పోటెత్తిన భక్తజనం



కొత్తూరు, జూలై 21 ప్రభాతవార్త :
మండలంలోని పారాపురం గ్రామంలోని శ్రీ షిరిడిసాయి మరియు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయాల్లో ఆదివారం గురు పూజోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గురుపౌర్ణమి సందర్భంగా ఆది వారం వేకువ జాము నుంచే సుప్రభాతసేవ, కాగడ హారతి, మూలవిరాట్‌కు పాలాభిషేకం కార్యక్రమాలకు భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా స్వామివారికి విశిష్ట పూజలు జరిపి భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి వేలాది మంది భక్తులకు మహాన్న ప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ మహాన్న ప్రసాద కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాల నుంచి సుమారు ఆరువేల మంది భక్తులు పాల్గొనడం విశేషం. అనంతరం పారాపురం పురవీధుల్లో పల్లకోత్సవం జరిగింది. గురుపూజోత్సవ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన గ్రామపెద్దలకు, గ్రామస్తులకు, దాతలకు సాయిభక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీషిరిడీసాయి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పేదింటి ఆకలి తీర్చిన స్పందన ఫౌండేషన్



సంతబొమ్మాళి, జూలై 21 ప్రభాతవార్త :
సంతబొమ్మాళి మండలం బడే కుప్పన్న పేట కేంద్రంగా పని చేస్తున్న కేపీ స్పందన ఫౌండేషన్ ఆదివారం టెక్కలి గొల్లవీధికి చెందిన నిరుపేద బర్ల కృష్ణకు ఒక నెలకు సరిపడా 25 కేజీల బియ్యంతో పాటు 25 రకాల వంట వస్తువులు అందించారు. కృష్ణ బతుకు తెరువు కోసం హైదరాబాద్‌లో కొంత కాలం పనులేు చేసి అక్కడ అనారోగ్య బారిన పడి స్వగ్రామం చేరుకున్నాడు. పూర్తిగా ఇల్లు కదల్లేని అతను తన ఇల్లు గడవడం కష్టంగా అనిపించింది. తన ఆకలి తీర్చమని స్పందన ఫౌండేషన్‌ను వేడుకోగా సభ్యులు వెళ్లి నెలకు సరిపడా ఆహార పదార్థాలు మరియు మందుల ఖర్చు కోసం 15వందల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో షన్ముఖ మాస్టర్, సిమ్మన్న, శివారెడ్డి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# వీరఘట్టంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



వీరఘట్టం, జూలై 21 ప్రభాతవార్త :
మండల కేంద్రం వీరఘట్టంలోని తెలగ వీధిలో షిరిడీ సాయిబాబా ఆలయంలో ఆది వారం గురుపౌర్ణమి సందర్భంగా వేడుకలను ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాగడ హారతి, సుప్రభాత సేవతో ప్రారంభమైన అనంతరం ఆలయ ధర్మకర్త భోగి గోవిందరావు, లక్ష్మీ దంపతుల కుమారుడు భోగి మాణిక్య చంద్రశేఖరరావు, లత దంపతులచే పంచామృత అభిషేకములు, హోమములు నిర్వహించారు. అనంతరం షిరిడి సాయిబాబా వారి ఉత్సవ విగ్రహానికి భక్తులచే పంచామృత అభిషేదకాన్ని జరిపించారు. సాయంత్రం సాయిబాబా వారి పల్లకి ఉత్సవాన్ని వీరఘట్టం పురవీధుల్లో ఊరేగించారు. షిరిడిసాయిబాబాను దర్శించుకునేందుకు భక్తులు వేకువజాము నుంచే బారులు తీరారు. వీరఘట్టం మండలంతో పాటు జియ్యమ్మవలస, గరుగుబిల్లి, వంగర, తదితర మండలాల నుంచి వందలాది మంది భక్తులు విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అలాగే వండువ జంక్షన్‌లో షిరిడిసాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ వేడుకలను ఆలయ ధర్మకర్త మజ్జి సింహాచలం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరిగాయి.

# రాజాం గణనీయంగా ప్లాస్టిక్ వాడకం!

- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



రాజాం, జూలై 21 ప్రభాతవార్త :
రాజాం పురపాలక సంఘం పరిధిలో పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్స్ వినియోగం గణనీయంగా పెరిగింది. వాటర్ ప్యాకెట్లు సైతం నుంచి కూరగాయలు, కిరాణా సామాన్లు, ఇతరత్రా సామాన్లను క్యారీ చేయడానికి పాలిథిన్ సంచులను వినియోగిస్తున్నారు. ఎక్కువ మైక్రాన్ కలిగిన సంచులను వాడడం ద్వారావాతావరణంలో పెను మార్పులకు కారణం అవుతున్నాయి. ముఖ్యంగా భూమిలోపల ఉన్న పొరల మధ్యన ఉన్న భూసారం తగ్గిపోయి, జలవనరులు శాతం తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఈ విధంగా వినియోగించడం చేత మానవ మనుగడ అనేక రుగ్మతలకు గురి చేసే ప్రమాదం ఉంది. 2023 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ ప్రకారం 120 మైక్రాన్స్ మందం కలిగి ఉండాలి. ప్రస్తుత వినియోగం కోసం వాడుతున్న పాలిథిన్ కవర్లు 120 కంటే ఎక్కువ మందం కలిగిన వాటిని వినియోగిస్తున్నారు. ఇలా వాడడం ద్వారా భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వ్యాపారులు ఇవి ఏమీ ఆలోచించకుండా వారికి నచ్చినట్లుగా పాలిథిన్ కవర్లను విపరీతంగా వాడేస్తున్నారు. వీటిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి ఎక్కువ మందం కలిగిన పాలిథిన్ సంచులు విక్రయించే వ్యాపారస్తులపై తగు చర్యలు చేపట్టి ప్లాస్టిక్ భూతాన్ని అరికట్టవల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# మధు మరణం హృదయాన్ని కదిలించింది



ఖుర్ధ, జూలై 21 ప్రభాతవార్త :
మండలంలోని డొంకలపర్త గ్రామానికి చెందిన తండేల మధు అనే 32ఏళ్ల యువకుడు ఆకాల మరణం చెందడంతో ఆ గ్రామానికి చెందిన యువకుల హృదయం కదిలించింది. ప్రతి నిత్యం గ్రామంలో సరదాగా గడిపే మిత్రుడు అకాలంగా మరణించడంతో జీర్ణించుకోలేకపోతున్నామని, ఆయన మరణంతో తల్లిదండ్రులు అనాధలు కాకుండా మీ బిడ్డలుగా మేమున్నామంటూ యువకులు ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. మృతుని తల్లికి యువకులు అంతా కలిసి 30వేల రూపాయలు ఆర్థికసాయాన్ని అందించారు.

# ఎర్రన్న విద్యా సంకల్పం విజయవంతం



టెక్కలి, జూలై 21 ప్రభాతవార్త :
ప్రతిభావంతులైన నిరుద్యోగ యువత పోటీపరీక్షల్లో విజయం సాధించేందుకు తోడ్పాటు నందించాలనే ఉద్దేశంతో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు శ్రీకారం చుట్టిన ఎర్రన్న విద్యా సంకల్పం కార్యక్రమం వరుసగా రెండోసారి విజయవంతమైంది. ప్రతిభ చూపిన విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు అందజేయాలని నిర్ణయించిన ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 650 మంది హాజరయ్యారు. శ్రీకాకుళంలోని విద్యాధరి డిగ్రీ కళాశాల, పలాసలోని మదర్ థెరిసా పాఠశాల, టెక్కలి విశ్వజ్యోతి డిగ్రీ కళాశాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరిగాయి. పరీక్ష ద్వారా ప్రతిభ కనబర్చిన అభ్యర్థులకు పోటీ పరీక్షలను సంబంధించిన పుస్తకాలు పంపిణీ చేయనున్నారు. జిల్లాను విద్యా పరంగా అభివృద్ధి చేసేందుకు తన తండ్రి ఎర్రన్న కృషి చేశారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యనభ్యసించిన నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేలా తమ వంతు సహాయం అందించాలని ఈ కార్యక్రమానికి సంకల్పించామని, విద్యా వ్యవస్థలో అత్యంత అనుభవం కలిగిన వారితో ఎర్రన్న విద్యా సంకల్పం పరీక్ష ప్రణాళిక రూపొందించామని వివరించారు. గత ఏడాది కోటబొమ్మాళిలో జూన్ 10న దీనిని ప్రారంభించామని, వరుసగా రెండో ఏడాది కూడా దీనిని నిర్వహించడం ద్వారా డిఎస్సీ గ్రూప్ 1, 2 పోలీసు నియామక పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఈ టాలెంట్ పరీక్ష ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు.

# ఘనంగా గురుపౌర్ణమి పూజలు



మెళియాపుట్టి, జూలై 21 ప్రభాతవార్త :
మెళియాపుట్టి మండలంలో గురుపౌర్ణమి సందర్భంగా షిరిడీసాయిబాబా మందిరంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకుని ప్రజలందరికి సాయిబాబా దీవెనలు ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



సంతకవిటి, జూలై 21 ప్రభాతవార్త :
మండలంలో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలను నిర్వ్హహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాయిబాబాకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హారతులు ఇవ్వడం జరిగింది. 22 తేదీ వరకు 189 సాయి శకము అలాగే సోమవారం సాయంత్రం ఊరేగింపు కార్యక్రమం జరుపబడును.

# ఐదు లక్షల బీమా చెక్కు అందజేసిన జనసేన అధిష్టానం



నరసన్నపేట, జూలై 21 ప్రభాతవార్త :
నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలం బెలమర పంచాయతీకి చెంది క్రియాశీలక సభ్యుడు మద్దు పురుషోత్తంరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఆ కుటుంబీ యసభ్యులు మద్దు రాజేశ్వరి, మద్దు ఉపేంద్రలకు 5లక్షల చెక్కును మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జ్ బలగ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# వైకాపా నేతల ఆధ్వర్యంలో రెడ్డి నాగభూషణరావు వర్ధంతి



కొత్తూరు, జూలై 21 ప్రభాతవార్త :
పాతపట్నం వైకాపా మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి భర్త స్వర్గీయ రెడ్డి నాగభూషణరావు 5వ వర్ధంతి వేడుకలను ఆదివారం కొత్తూరు వైకాపా నేతలు కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో ఒకటైన బత్తిలి రోడ్డులోని కలమట రమేష్ కళ్యాణ మండపం కాంప్లెక్స్‌లో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ రెడ్డి నాగభూషణరావు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఆయన లేని లోటు నియోజకవర్గంలో స్పష్టంగా కనిపిస్తూ పార్టీకి తీరని నష్టం కలిగించిందని వైకాపా నేతలు చింతాడ సూర్యనారాయణ, కలమట రమేష్, మొజ్జాడ చక్రపాణి, గండివలస ఆనందరావు, లోతుగెడ్డ తిరపతిరావులు తెలియజేశారు. రెడ్డి నాగభూషణరావు పార్టీ నేతలకు అవసరమైన సలహాలు, సూచనలుచేస్తూ ముందుకు నడిపించేవారని నేతలు ఆయనపై ప్రశంసలు కురిపించారు. స్వర్గీయ రెడ్డి నాగభూషణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కొత్తూరు ఎంపీపీ ఎస్.సావిత్రి, జెడ్పీటీసీ కామక భాగ్యవతి, కుంటిభద్ర సర్పంచ్ ప్రతినిధి అగతముడి రంజిత్‌కుమార్, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, రాజులునాయుడు, సారిపల్లి తిరుపతిరావు, పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కొత్తూరు 1:

శ్రీకాకుళం వార్త



# సంతబొమ్మాళిలో ఘనంగా గురుపౌర్ణమి



సంతబొమ్మాళి, జూలై 21 ప్రభాతవార్త :
గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా మండలంలో పలు సాయిబాబా ఆలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. సంత బొమ్మాళి, నౌపడ, చెరువుగట్టుపేట, ఎం.సున్నాపల్లి, బోరుభద్రలలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే నౌపడ గ్రామంలో గురుపౌర్ణమి సందర్భంగా షిరిడీసాయిబాబా మందిరం పునఃప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా ఉదయం 5 గంటలకు కాగడ హారతి, అభిషేకములు మండల మండప హోమం పూజా కార్యక్రమాలు చేశారు. మధ్యాహ్నం అన్న సమారాధనకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం పల్లకిసేవ, శోభాయాత్ర, ఊరేగింపు నిర్వహించారు. భజన కార్యక్రమంతో పాటు మహారధి పవళింపుసేవ, తదితర కార్యక్రమాలు మక్క లవకుమార్‌రెడ్డి దంపతులచే నిర్వహించారు. అన్నదానంకు నాధవ రాము ఉమ రూ.50వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో వేద పండితులు కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుకు ఘనస్వాగతం



ఆముదాలవలస, జూలై 21 ప్రభాతవార్త :
జిల్లాకు చేరుకున్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకి శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ (ఆముదాలవలస)లో ఆదివారం టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీ నుంచి వివిధ కార్యక్రమాల కోసం జిల్లాకు రైలు ప్రయాణం ద్వారా ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యల గురించి నాయకులు కేంద్రమంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాంబాబు, సంతోష్, రాడ విజయ్‌కుమార్, జీడి ప్రసాద్, సిల్ల గురునాధరావు, తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీలో కేజీబీవీకి బంగారు పతకం




జలుమూరు, జూలై 21 ప్రభాతవార్త :
14వ తైక్వాండో పోటీలు శ్రీకాకుళం కోడి రామ్మూర్తి స్టేడియంలో జిల్లాస్థాయిలో నిర్వహించారు. ఆ పోటీల్లో జలుమూరు కెజిబివి పాఠశాల విద్యార్థినులు 7 బంగారు పతకాలు, 1 వెండి పతకం, 2 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నట్లు కెజిబివి ప్రిన్సిపాల్ అరుగుల యశోద తెలిపారు. బంగారు పతకాలు సాధించిన ఏడుగురు విద్యార్థిలు ఎస్.మనోజ్, ఎన్.హేమలత, జ్యోతి, ఎన్‌హేమలత, జ్ఞానేశ్వరి, శ్రీవల్లి, దీక్షిత, అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ యశోద, పిఈటి వై.నీరజ తెలిపారు. ఎంఈఓ బమ్మిడి మాధవరావు పతకాలు సాధించిన విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.

# ఎరువుల సరఫరాలో విఫలమైన కూటమి ప్రభుత్వం

- తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసిన కొత్తూరు మండల వైసీపీ నేతలు




కొత్తూరు, జూలై 21 ప్రభాతవార్త :
ఖరీఫ్ కాలంలో రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయడంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కొత్తూరు మండల వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో ఆరోపించారు. కొత్తూరులోని కలమట రమేష్ కాంప్లెక్స్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారంతా మాట్లాడుతూఖరీఫ్ కాలంలో వరినాట్లు వేసేటప్పుడు దమ్ములో వేయాల్సిన డీఏపీ ఎరువు ఇంత వరకు సరఫరా చేయకుండా యూరియా మాత్రమే సరఫరా చేయడం జరిగిందని వైసీపీ నేతలు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా చేయడమే కాకుండా రైతాంగానికి పెట్టుబడి కింద రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అటువంటి చర్యలు చేపట్టకుండా కాలం వెళ్లదీస్తుందని ఎద్దేవా చేశారు. గతంలో రైతు భరోసా కేంద్రాలకు ఈ సమయానికి డిఎపి సరఫరా చేసిందని కోపరేటివ్ సొసైటీలు రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి కొనుగోలు చేసుకునే వీలుండేదని కూటమి ప్రభుత్వంలో వీటి ద్వారా సరఫరా చేయకపోవడంతో వేరే గత్యంతరం లేక రైతులు ప్రైవేటు మార్కెట్‌లో అధిక ధరలు చెల్లించి డిఎపి కొనుగోలు చేయాల్సిన దుస్థితి రైతాంగానికి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొత్తూరు ఎంపీపీ సవర సావిత్రి, జెడ్పీటీసీ కామక భాగ్యవతి, కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, కలమట రమేష్, గండివలస ఆనందరావు, యర్లంకి ధర్మారావు, మొజ్జాడ చక్రపాణి, పారిపల్లి తిరుపతిరావు, లోతుగెడ్డ తిరుపతిరావు, రాడ రాజు, గార రాజులనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైకాపాకు కొమ్ము కాసిన

# పడాల భూదేవి వర్గాన్ని సస్పెండ్ చేయండి

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లాకు ఫిర్యాదు



వీరఘట్టం, జూలై 21 ప్రభాతవార్త :
ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పాల కొండ నియోజకవర్గం ఉమ్మడి పార్టీ అభ్యర్థి (ప్రస్తుత ఎమ్మెల్యే) నిమ్మక జయకృష్ణకు వ్యతిరేకంగా పని చేసి వైకాపా పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన పాలకొండ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ పడాల భూదేవి వర్గాన్ని తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పాలకొండ నియోజకవర్గం కూటమి నాయకులు ఆదివారం విశాఖపట్నంలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులును కలిసి ఫిర్యాదు చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి పార్టీలోనే ఉంటూ వైసీపీకి అండగా కొమ్ముకాస్తూ బహిరంగంగా గ్రామాల్లో తిరుగుతూ వైసీపీపార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పాలకొండ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ పడాల భూదేవి మరియు ఆమె వర్గంలో ఉన్నటువంటి సామంతుల దామోదరరావు, వారాడ సుమంత్‌నాయుడుతో మరో పదిమంది సభ్యులపైన చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వారంతా డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌ను కలిసిన వారిలో పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ నిమ్మక పాండురంగ, అరకు పార్లమెంటరీ అధ్యక్షులు పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరరావు, వీరఘట్టం, పాలకొండ టీడీపీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్, గండి రామినాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, నాలుగు మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు, టౌన్ ప్రెసిడెంట్లు, రాష్ట్ర కమిటీ నాయకులు నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

22-7pg10.qxd:22-7pg10.qxd 1/1/02 6:01 AM Page 1





## భారీ ఆధిక్యంలో ఇంగ్లండ్

### టెస్ట్‌లో వెస్టిండీస్‌పై 243 స్కోర్

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 248 పరుగులు చేసింది. హ్యారీ బ్రూక్ 78 బంతుల్లో 71 పరుగులు, 8 ఫోర్లతో నాటౌట్‌గాను, బెక్ డకెట్ 92 బంతుల్లో 76 పరుగులు, 11 ఫోర్లు, ఒలి పోప్ 67 బంతుల్లో 51 పరుగులు, 6 ఫోర్లతో అర్థ సెంచరీలు సాధించగా, జో రూట్ 33 పరుగులతో రాణించాడు. అంతకు ముందు వెస్టిండీస్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 41 పరుగుల ఆధిక్యం లభించింది. ఓవర్ నైట్ స్కోరు 5 వికెట్ల నష్టానికి 351 పరుగులతో ఆట కొనసాగించిన విండీస్ 457 పరుగులకు ఆలౌట్ అయింది. జోషువా డి సిల్వా 122 బంతుల్లో 82 పరుగులు, 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో విధ్వంసం సృష్టిస్తూ నాటౌట్‌గా నిలిచాడు. ఇక షామర్ జోసెఫ్ 27 బంతుల్లో 33 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో దూకుడుగా ఆడాడు. వీరిద్దరూ 10వ వికెట్‌కు 78 బంతుల్లో 71 పరుగులు జోడించడం విశేషం. ప్రస్తుతం ఇంగ్లండ్ 207 పరుగులతో ముందంజలో ఉంది.

## భారత్ ఫుట్‌బాల్ కొత్త కోచ్‌గా మార్వెజ్



ఢిల్లీ: భారత్ ఫుట్‌బాల్ నూతన కోచ్‌గా స్పెయిన్‌కు చెందిన మనాలో మార్వెజ్ ఎంపికయ్యాడు. ఇప్పటి వరకూ కోచ్‌గా ఉన్న ఇగోర్ స్టిమాక్ వివాదాస్పద వ్యవహారంతో ఆ పదవి నుండి ఇటీవల నిష్క్రమణ తర్వాత అతని స్థానాన్ని అఖిల భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) మార్వెజ్‌తో భర్తీ చేసింది. ప్రస్తుతం గోవా ఫుట్‌బాల్ క్లబ్‌కు కోచ్‌గా కొనసాగుతున్న మార్వెజ్‌కు ఫుట్‌బాల్ కోచింగ్‌లో అపార అనుభవం ఉంది. దీంతో ఈ మేరకు అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య సమావేశమై కొత్త కోచ్ నిర్ణయాన్ని తీసుకుంది. ఈ నేపథ్యంలో మార్వెజ్ కొత్త కోచ్‌గా నియమిస్తున్నట్లు ఫుట్‌బాల్ సమాఖ్య ప్రకటించింది.

## అమెరికన్ ఇంటర్నేషనల్స్‌లో సాజిదాకు స్వర్ణం, రజతం



ఢిల్లీ: పాన్ అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ గేమ్స్‌లో తెలంగాణకు చెందిన షేక్ సాజిదా స్వర్ణంతో సమా రజతంతో మెరిసి భారత్‌కే గుర్తింపు తెచ్చింది. క్లీవ్‌ల్యాండ్ యూనివర్సిటీ వేదికగా జరుగుతున్న పాక్ అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ గేమ్స్‌లో సాజిదా తెలంగాణ ప్రతిభను చాటిచెప్పింది. మహిళల 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో బరిలోకి దిగిన సాజిదా 3:31:54 సెకన్ల టైమింగ్‌తో పసిడి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. ఇదే జోరును కొనసాగిస్తూ 100 మీటర్ల ఫ్రీస్టయిల్ రేసులో సైతం సాజిత 01:44:43 సెకన్లతో కాంస్య పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది. పాన్ అమెరికా గేమ్స్‌లో పతకాలు సాధించిన సాజిదా దేశ ఖ్యాతిని, గౌరవాన్ని ఇనుమడింప చేసింది.

# కెప్టెన్సీలు, ప్లేయర్లు ఔట్

## కన్ఫ్యూజన్‌లో టీమిండియా

### లక్నోకు రోహిత్, చెన్నైకి పంత్

### టీమ్‌ల్లో అనూహ్య పరిణామాలు

### మెగా వేలానికి ఫ్రాంచైజీలోనూ భారీ ఛేంజ్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 ప్రపంచ కప్–2024 గెలిచి ఇంకా ఒక నెల కూడా గడవ లేదు. కెప్టెన్సీ, ప్లేయర్ల ఎంపికకు సంబంధించిన సమస్యలు మళ్లీ భారత్ క్రికెట్ జట్టుల్లో తలెత్తుతున్నాయి. ఇదే సమయంలో దాని ప్రభావం ఐపీఎల్–2025కు సంబంధించిన మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీల్లోనూ చోటు చేసుకుంటోంది. టీమిండియాకు కొత్త కోచ్ గౌతం గంభీర్ రాకతో శ్రీలంక టూర్‌కు జట్టు ప్రకటనలో తీసుకున్న నిర్ణయాలతో అనేక ఫ్రాంచైజీల కెప్టెన్సీ లో ఏక కాలంలో భారీ మార్పులు సంభవించనున్నాయి. హార్దిక్ పాండ్యా స్థానంలో సూర్యకుమార్ యాదవ్‌ను టీ 20 జట్టుకు కెప్టెన్‌గా నియమిం చడంతో భారత్ క్రికెట్ రంగంలో అనూహ్య పరిణామాలకు దారితీస్తోంది. అన్నింటికంటే ముఖ్యమైన విషయం దీని ప్రభావం కేవలం టీమిండియాపైనే కాకుండా వచ్చే ఏడాది జరగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజనులో కూడా కెప్టెన్సీలో మార్పులు కనిపించబోతున్నాయి. ఇందులో సూర్యకుమార్ యాదవ్, రోహిత్ శర్మ, రిషబ్ పంత్ గురించి ఎక్కువగా చర్చించుకుంటున్నారు. కెప్టెన్సీకి సంబంధించిన అన్ని రచ్చలకు కారణం గత సీజనులో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా అకస్మాత్తుగా తన పాత జట్టు ముంబై ఇండియన్స్‌కు తిరిగి రావడమే అందరినీ ఆశ్చర్యపరచింది. దీని తర్వాత ఫ్రాంచైజీ యజమానులు జట్టు అంత్యత విజయవంతమైన కెప్టెన్ రోహిత్ శర్మను తొలగించి హార్ధిక్‌కు నాయకత్వాన్ని అప్పగించారు. అప్పటి నుండి రోహిత్, హార్థిక్ మధ్య సంబంధాలు క్షీణించాయి. సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ఆటగాడు కూడా కోపంగా ఉన్నాయి. ఇవి కాకుండా లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్ రాహుల్, దాని యజమాని సంజీవ్ గోయంకా వివాదాస్పద మార్పులను ప్రస్తావించడంతో భారత్ క్రికెట్‌లో గందరగోళం నెలకొంది. ఇక టీమిండియా సారథ్యంలో రోహిత్ శర్మ వరల్డ్ కప్‌ను గెలుచుకున్నాడు. అయితే అతనిని పక్కనపెట్టి సూర్యకుమార్‌ను టీమిండియా కొత్త టీ 20 కెప్టెన్‌గా నియమించారు. దీంతో వచ్చే సీజన్‌కు ముందే భారీ మార్పులకు అవకాశం ఏర్పడుతోంది. తాజా పరిణామాల తర్వాత వారి దృష్టి రోహిత్, సూర్యకుమార్‌పైనే ఉంది. ముంబై కెప్టెన్సీ నుండి తొలగించిన తర్వాత రోహిత్ జట్టులో ఉంటాడా లేక టీమిండియా కెప్టెన్సీ వచ్చిన తర్వాత సూర్య ముంబై జట్లులో హార్దిక్ కెప్టెన్సీలో ఆడతాడా లేదా అనేదానిపై సందిగ్ధత నెలకొంది. రోహిత్, సూర్య ముంబైతో విడిపోవాలనుకుంటే లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ వంటి జట్లు వారిని కొనుగోలు చేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అయితే నైట్ రైడర్స్ విన్నింగ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను తొలగించే నిర్ణయం ఎంత వరకూ సరైనది అనేది పెద్ద ప్రశ్న. ఈ రెండు ఫ్రాంచైజీలే కాకుండా, ఢిల్లీ క్యాపిటల్స్ కూడా ఈ రేసులో చేరే ఆలోచన చేస్తోంది. ఫ్రాంచైజీ ప్రస్తుత కెప్టెన్ రిషబ్ పంత్ పట్ల సంతృప్తి లేదని, అతనిని కొనసాగించడం లేదా విడుదల చేయడం గురించి చర్చించుకుంటున్నట్లు సమాచారం. ఒక వేళ అదే జరిగితే సూర్య లేదా రోహిత్‌కు అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. మరోవైపు పంత్ ఢిల్లీ నుండి నిష్క్రమిస్తే, చెన్నై సూపర్ కింగ్స్ అతనికి తీసుకునేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీ ఎంఎస్ ధోనీ ప్లేస్‌లో గొప్ప వికెట్ కీపర్ కోసం చూస్తోంది. అదే సమయంలో రాహుల్, లక్నో ఫ్రాంచైజీ విడిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో రాహుల్ తన ఇంటికి తిరిగి రావచ్చు. అంటే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, లక్నో ఫ్రాంచైజీలు కెప్టెన్ కోసం అన్వేషణలో ఉన్నాయి.

## ఒలింపిక్స్‌లో హైదరాబాదీ షూటర్ భారీ ఆశలు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో హైదరాబాదీ అమ్మాయి, యువ షూటర్ ఇషా సింగ్, భారత్ సిఫ్ట్‌కౌర్ సమ్రాపై భారీ అంచనాలు, ఆశలు ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ఇషా అంచనాలకు మించి అద్భుత ప్రదర్శనతో రాణిస్తోంది. ప్రపంచ ఛాంపియన్ షిప్, వరల్డ్ కప్, ఆసియా గేమ్స్ లాంటి ప్రతిష్టాత్మక టోర్నీల్లో ఇషా ఇరగదీస్తోంది. 18 ఏళ్ల ఇషా ఇప్పటికే 25 మీటర్ల ఫిస్టల్ టీమ్ విభాగంలో మనూ బాకర్, రిథం సంగ్వాన్‌తో కలిపి గోల్డ్ మెడల్ గెలిచింది. తొలిసారి విశ్వక్రీడల్లో పోటీ పడుతున్న ఇషా సింగ్ పతకంతో హైదరాబాద్‌కు తిరిగి రావాలనే పట్టుదలతో ఉంది. 25 మీటర్ల వ్యక్తిగత పిస్టల్ విభాగంలో ఈ హైదరాబాదీ అమ్మాయి తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. ఇదే సమయంలో సిఫ్ట్‌కౌర్ సమ్రాపై కూడా కచ్చితంగా పతకం గెలుస్తుందన్న అంచనాలు ఉన్నాయి.

ఇప్పటికే 50 మీటర్ల రైఫిల్ విభాగం 3 పొజిషన్స్ వ్యక్తిగత విభాగంలో భారత్ షూటర్ సిఫ్ట్‌కౌర్ గోల్డ్ మెడల్ సాధించి వరల్డ్ రికార్డు సృష్టించింది. 22 ఏళ్ల సమ్రా 469.6 స్కోరుతో ప్రపంచ రికార్డు నమోదు చేసి దేశానికి బంగారు పతకం అందించింది. ఇప్పుడు కూడా వీరిద్దరిపై పారిస్ ఒలింపిక్స్‌లో పతకాలను సాధిస్తారనే భారీ అంచనాలు ఉన్నాయి.



# సేవింగ్ అకౌంట్స్‌పైనా ఫోకస్!

**ముంబై, జులై 21:** ఇటీవల కాలంలో అందరికీ సేవింగ్స్ అకౌంట్ ఉంటోంది. ప్రతి ఒక్కరూ ఏదో ఒక బ్యాంకులో తమ సేవింగ్స్ ఖాతాలను కలిగి ఉంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా జీరో బ్యాలెన్స్ ఖాతాలను పెద్దఎత్తున ప్రారంభింపచేయడంతో దాదాపు ప్రతి పౌరుడికి సేవింగ్ ఖాతాఉంది. అంతేకాకుండా ఆ సేవింగ్స్ ఖాతాలను యూపిఐకి కనెక్ట్ చేసుకొని లావాదేవీలను నిర్వహిస్తున్నారు. కొన్ని సార్లు నగదు విత్‌డ్రా చేస్తారు. మరికొన్ని సార్లు నగదును డిపాజిట్ చేస్తారు. అయితే ఈ లావాదేవీలకు





సంబంధించిన కొన్ని నిబంధనలు ఉన్నాయని మీకు తెలుసా? మీరు చేసే ప్రతి లావాదేవీపై ఆదాయ పన్ను శాఖ ఓ కన్నేసి ఉంచుతుంది. నిర్ణీత పరిమితి దాటి లావాదేవీ జరిపితే అది ఆదాయ పన్ను శాఖ గుర్తిస్తే, మీకు జరిమానా కూడా విధించే అవకాశం ఉంటుంది. అందుకే నగదు డిపాజిట్, విత్‌డ్రాలకు సంబంధించి నిబంధనలు పాటించడం ముఖ్యం. ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం, సేవింగ్స్ ఖాతాలో నగదు డిపాజిట్‌పై పరిమితి ఉంది. అంటే నిర్ణీత వ్యవధిలో బ్యాంకు ఖాతాలో నగదు జమ చేయాల్సి ఉంటుంది. వాస్తవానికి నగదు లావాదేవీలపై నిఘా ఉంచేందుకు ఈ పరిమితి విధించారు. తద్వారా, మనీలాం డరింగ్, పన్ను ఎగవేత, ఇతర అక్రమ ఆర్థిక కార్యకలాపాలను నిరోధించేందుకు వీలుగా దీనిని తీసుకొచ్చారు. ఫోర్బ్స్ ఇచ్చిన నివేదిక ప్రకారం, మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ డిపాజిట్ చేస్తే, అప్పుడు ఐటి శాఖకు సమాచారం ఇవ్వాలి. ఒకవేళ మీకు కరెంట్ ఖాతా ఉంటే, ఈ పరిమితి రూ.50 లక్షలు. అయితే ఈ నగదుపై తక్షణ పన్ను విధించరు. ఈ పరిమితుల కంటే ఎక్కువ లావాదేవీలు చేస్తే ఆదాయపు పన్ను శాఖకు నివేదించాలనేది రూల్. మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో మీ సేవింగ్స్ ఖాతా నుంచి రూ.కోటి కంటే ఎక్కువ విత్‌డ్రా చేస్తే, దానిపై 2శాతం టిడిఎస్ తీసి వేస్తారు. గత మూడేళ్లుగా ఐటిఆర్‌దాఖలు చేయని వారిపై 2శాతంటిడిఎస్ మినహాయింపు ఉంటుంది. అది కూడా రూ.20లక్షల కంటే ఎక్కువ విత్‌డ్రా చేస్తే మాత్రమే ఇది జరుగుతుంది. అటువంటి వ్యక్తులు ఈ నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రూ.కోటి విత్‌డ్రా చేస్తే, అప్పుడు 5శాతం టిడిఎస్ కట్ అవుతుంది. సెక్షన్ 194ఎన్ కింద మినహాయింపు పొందిన టిడిఎస్ ఆదాయంగా వర్గీకరించ లేదు. అయితే ఆదాయపుపన్ను రిటర్న్ దాఖలు చేసేటప్పుడు క్రెడిట్‌గా ఉపయోగించవచ్చు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 269 ఎస్టీ ప్రకారం, ఒక వ్యక్తి నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రూ.2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు డిపాజిట్ చేస్తే, దానిపై జరిమానా విధిస్తారు. అయితే బ్యాంకు నుంచి డబ్బు విత్‌డ్రా చేయడం పై ఈ పెనాల్టీ వర్తించదు. అయితే నిర్దిష్ట పరిమితి కంటే ఎక్కువ విత్‌డ్రాలపై టిడిఎస్ తగ్గింపు వర్తిస్తుంది.

## నకిలీ వెబ్‌సైట్లతో నేరగాళ్ల వల..

**న్యూఢిల్లీ, జులై 21:** మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లపై దేశంలోని ప్రజలకు ఆసక్తి పెరిగింది. వాటిలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. రాబడిని పెంచుకునే మార్గాలలో వీటికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది మంచి విషయమే అయినప్పటికీ, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ పేరుతో మోసాలు కూడా పెరుగుతున్నాయి. వీటిపై అవగాహన తక్కువగా ఉండడంతో చాలామంది మోసపోతున్నారు. ప్రస్తుతం అప్ స్టాక్స్ పేరుతో మోసాలు జరుగుతునానవయి. సైబర్ నేరగాళ్ల పేరుతో అనేక ఆఫర్లు ప్రకటించి పెట్టు బడిదారులకు మోసం చేస్తున్నారు. ఈ విషయాన్ని అప్ స్టాక్స్ సంస్థ గుర్తిం చింది. పెట్టుబడిదారులు మోసాలకు గురికాకుండా మార్గదర్శకాలను జారీచేసింది. ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని, పెట్టుబడి పెట్టేందుకు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించింది. మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీలు, కమోడీలు, ఫ్యూచర్లు తదితర అనేకవిభాగాలలో అప్‌స్టాక్స్ వ్యాపార సేవలను అందచేస్తున్న విష యం విదితమే. ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్లాట్‌ఫారమ్ అయిన అప్‌స్టాక్స్ తన పెట్టుబడిదారులకు పలు సూచనలు జారీచేసింది. పెరుగుతున్న ఏఐ టెక్నాలజీతో కొందరు నేరగాళ్లు ప్రముఖ కంపెనీల బ్రాండ్‌ల మాదిరిగా వ్యవహరిస్తూ సాధారణ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపింది. అప్‌స్టాక్స్ సైబర్ సెక్యూరిటీ బృందం ఈ స్కామ్‌లను గుర్తించింది. నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, యాప్‌లు, వాట్సాప్ గ్రూప్‌లు, వెబ్‌సైట్‌లను సృష్టించి, విద్యా కోర్సులు, స్టాక్ చిట్కాలు, హామీనిచ్చే రాబడిని అందిస్తామని చెబుతున్నారని పేర్కొంది. ముఖ్యంగా అప్ స్టాక్స్ పేరుతోనూ ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని చెప్పింది. కొందరు అప్‌స్టాక్ ఉద్యోగులుగా నటిస్తూ అప్‌స్టాక్స్ ఫెసిలిటీస్ గ్రూప్, అప్‌స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ అకాడమీ వంటి నకిలీ ఛానెళ్లను నిర్వహిస్తున్నారు. వీటిలో అప్‌స్టాక్స్ పేరుతో స్టాక్ మార్కెట్లో విద్యాకోర్సులు, సెషన్లు నిర్వ హిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధానంగా టైర్2, టైర్3కి చెందిన ఖాతాదారులు సరైన అవగాహన లేకపోవడంతో ఈ మోసాలకు గురవుతున్నారు.



## వాణిజ్యం

## పెరిగిన కాఫీ మార్కెట్ విలువ!

**న్యూఢిల్లీ, జులై 21:** మన దేశంలో కాఫీ మార్కెట్‌కు భారీగా డిమాండ్ పెరుగుతుంది. 2022లో ఇండియా కాఫీ మార్కెట్ విలువ 478 మిలియన్ డాలర్లు. 2023లో మన కాఫీ మార్కెట్ విలువ 552.9 మిలియన్ డాలర్లు. 2024–2033అంచనా చూస్తే 9.87శాతం కార్గ్ వద్ద, 2032నాటికి 1,227.47 మిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. మనదేశంలో కాఫీ అనేది ఓ ముఖ్యమైన పంట. దేశంలోని పశ్చిమ కనుమలు ప్రధాన కేంద్రంగా సాగయ్యే దీనికి ఎగుమతి సామర్థ్యం కూడా అధికంగానే ఉంది. 2028 నాటికి కాఫీ మార్కెట్ 600 మిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. మన దేశంలో ఎక్కువ మంది తాగే కాఫీ రకాలను చూస్తే ఇన్ స్టంట్ కాఫీతో పాటు రోస్ట్ కాఫీ ఈ లిస్టులో ఉంటాయి. ఇక 2023, 2024లో దేశంలో కాఫీ వినియోగాన్ని చూస్తే 60 కిలోల బరువున్న పదిలక్షలకుపైగా బ్యాగుల కాఫీని తాగేశారు. గత యేడాదితో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అదే ప్రపంచవ్యాపనతంగా చూస్తే 60 కేజీలున్న 170 మిలియన్లకుపైగా బ్యాగుల కాఫీని తాగేశారు. ఇందులో అమెరికాతో పాటు యూరప్ దేశాల వాటాయే ఎక్కువ. మన దేశంలో కాఫీని ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఫస్ట్ ప్లేస్ మాత్రం కర్ణాటకదే. ఆ తర్వాత స్థానాల్లో కేరళ, తమిళనాడు ఉన్నాయి.

దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం కాఫీలో 70శాతం కంటే ఎక్కువ కర్ణాటక నుంచే వస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ రాష్ట్రం 2.33 లక్షల మెట్రిక్ టన్నుల కాఫీని ఉత్పత్తి చేసింది. మన దేశంలో కాఫీని ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రాలు మూడు. అవి కర్ణాటక, కేరళ, తమిళనాడు. దేశ కాఫీఉత్పత్తిలో ఈమూడింటి వాటా 97శాతం. దేశంలో అరబికా, రోబోస్తా వెరైటీలు ఎక్కువగా తయారవుతాయి. రోబస్టాతో పోలిస్తే, అరబికాకు ఉన్న అరోమేటిక్ ఫ్లేవర్ వల్ల మార్కెట్ వాల్యూ చాలా ఎక్కువగా ఉంటుంది. ఇక రోబస్టా స్ట్రాంగ్ ఫ్లేవర్ వల్ల దానిని అనేక రకాల మిశ్రమాల్లో ఉపయోగిస్తారు. అంతర్జాతీయంగా కాఫీ ఎగుమతులను ప్రోత్సహించడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనివల్ల అంతర్జాతీయంగా ఎక్కువ షేర్‌ను సొంతం చేసుకోవడానికి వీలవుతుంది. ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ స్కీమ్ ద్వారా దీనిని అమలు చేస్తోంది. అమెరికా, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణకొరియా, ఫిన్‌లాండ్ వంటి అత్యధిక విలువ ఉన్న మార్కెట్లలో బిజినెస్ చేయడానికి వీలుగా కేజీకి రూ.2వేల చొప్పున ఎక్స్‌పోర్ట్ ఇన్సెంటివ్‌ను ఇస్తోంది. దీని వల్ల హైవాల్యూ మార్కెట్లలో హైవాల్యూ గ్రీన్ కాఫీస్‌ని ఎగుమతి చేయడానికి వీలవుతుంది. కాఫీ సాగును, వినియోగాన్ని పెంచే ఇలాంటి పాలసీల వల్ల దేశంలోనూ కాఫీ మార్కెట్ పెరగడానికి వీలవుతుంది. ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కాఫీ అమ్మకాల కోసం ప్రముఖ సంస్థలు ఉన్నాయి. కేవలం కాఫీ తాగడం కోసమే ప్రత్యేకంగా కెఫేలను డిజైన్ చేశారు. ఈ మార్కెట్ కూడా క్రమంగా పెరుగుతోంది.



## బడ్జెట్ తర్వాత పెరగనున్న డిఫెన్స్ స్టాక్స్ ఇవే..

**ముంబై, జులై 21:** గడచిన కొన్నినెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లో డిఫెన్స్ రంగానికి చెందిన అనేక కంపెనీల షేర్లు భారీ ర్యాలీని నమోదు చేసిన విషయం విదితమే. వాస్తవానికి కేంద్రం దేశీయంగా కొనుగోళ్లతో పాటు ఎగుమతుల ప్రోత్సాహం వంటి చర్యలతో ఈ రంగంలోని కంపెనీలు లాభపడ్డాయి. అలాగే బడ్జెట్ల డిఫెన్స్ స్పెండింగ్ కూడా ఈ రంగాన్ని ప్రభావితం చేస్తాయి. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి కూడా అధికారంలోకి రావడం డిఫెన్స్ స్టాక్ ఇన్వెస్టర్లకు లాభాలను తెచ్చిపెట్టవచ్చని అంచనాలున్నాయి. జులై 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ తొలి పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో ఆమె ప్రసంగం నుంచి అత్యధిక అంచనాలను కలిగి ఉన్న రంగాల జాబితాలో డిఫెన్స్ కూడా ఒకటి. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. దీనికి ముందు ఫిబ్రవరిలో కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ప్రసంగం కేంద్ర ఆర్థిక మంత్రి రక్షణ శాఖకు రూ.6.21 లక్షల కోట్లను కేటాయించిన విషయం విదితమే. వాస్తవానికి ఇది గత యేడాది పూర్తి స్థాయిబడ్జెట్ కంటే 4.3శాతం అధికం. అయితే ప్రస్తుతం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్‌లో మధ్యంతర బడ్జెట్ విస్తరణ ఉంటుందని నిపుణులుచెబుతున్నారు. బడ్జెట్ ప్రసంగం తర్వాతి నుంచి ఇప్పటి వరకు ఈ యేడాది డిఫెన్స్ స్టాక్స్ తమ బుల్ ర్యాలీని నిరంతరాయంగా కొనసాగించాయి.





## 4.5 బిలియన్ డాలర్ల విలువతో ఓలా ఐపిఓ!

**ముంబై, జులై 21:** ఓలా ఎలక్ట్రిక్ దాని రాబోయే ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) కోసం కంపెనీని సుమారు 4.5 బిలియన్ డాలర్ల విలువ చేసే అవకాశం ఉందని పలు నివేది కలు అంచనా వేస్తున్నాయి. తెలిసిన వ్యక్తులను ఉటంకిస్తూ, మనీకంట్రోల్ తన చివరి ప్రైవేట్ ఈక్విటీ రౌండ్ కంటే వాల్యుయేషన్ 16–17 శాతం తక్కువగా ఉందని నివేదించింది. దీనిలో సాఫ్ట్‌బ్యాంకు మద్దతు ఉన్న భారతీయ ఇ-స్కూటర్ తయారీదారు విలువ సుమారు 5.4బిలియన్ డాలర్లుగా ఉంది. గో డిజిట్ వంటి స్టార్టప్‌లలో చేరి, వారు తమ చివరి ప్రైవేట్ ఈక్విటీ ఫండింగ్ తన ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం మార్కెట్ రెగ్యులేటరీ సెక్యూరిటీస్ ఎక్సేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) నుంచి అధికారిక ఆమోదాన్ని పొందింది. దీని ద్వారా కంపెనీ రూ.7,250 కోట్లను సమీకరించాలని చూస్తోందని గతంలో నివేదికలు వచ్చాయి. సెబి ప్రకారం రూ.5,500 కోట్ల తాజా ఇష్యూ కోసం ఐపిఓ, రూ1,750 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్) ఆమోదం పొందింది. ఓలా ఎలక్ట్రిక్ ఐపిఓ కోసం కోటక్ మహీంద్రా కేపిటల్, గోల్డ్‌మన్ శాచ్‌లను సంప్రదించినట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఐపిఓలో కంపెనీ వ్యవస్థాపకుడు భవిష్ అగర్వాల్ 47.3 మిలియన్ షేర్లను విక్రయించనున్నారు. ఇతర పెట్టుబడిదారులు అల్ఫావేవ్, అల్పీన్, డిఐజి ఇన్వెస్ట్‌మెంట్, మ్యాట్రిక్స్ కూడా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 47.89 మిలియన్ షేర్లను విక్రయించనున్నారు. ఐపిఓ వచ్చే నికర ఆదాయాన్ని కంపెనీ మూలధన వ్యయాలను పూరించడానికి, అప్పులను తిరిగి చెల్లించడానికి, పరిశోధన, అభివృద్ధి కోసం ఉపయోగించనున్నారు. ఓలాఎలక్ట్రిక్ సుమారు రూ.1,226 కోట్లను క్యాపెక్స్ కోసం 800 కోట్ల రూపాయల రుణాన్ని తిరిగి చెల్లించడానికి ఉపయోగిస్తుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.